శ్రీ

శ్రీపునర్వివాహదుర్వాద
నిర్వాపణము.

శ్రీమచ్ఛారదా పీఠాధిష్ఠాతృ శ్రీమజ్జగద్గురు

భారతీ కృష్ణ తీర్థ

శంకరాచార్యస్వామి ప్రసాదిత మహామహోపాధ్యాయాద్యనేక

బిరుదాంకితుఁడైన

వేదము-వేంకటరాయశాస్త్రిచే

విరచితము.

ద్వితీయ ముద్రణము.

MADRAS,
K. V. KRISHNA PRESS.

1924

 [దీనివెల రు. 1-0-0.

విజ్ఞప్తి

ఈ గ్రంథమును 1884 సంవత్సరమున రచించి హిందూసభవారి ప్రాపున ముద్రింపించితిని. పెక్కువేల ప్రతులు వెల లేకయే పండితులకుం బంచిపెట్టంబడినవి.

చిరకాలమునుండియు నిది దొరకమిం బరికించి శ్రీమత్పరమహంస పరివ్రాజకేత్యాది పావన బిరుదాంకితులు శ్రీమత్పుష్పగిరి శంకరపీఠాధిష్ఠాతలు జగద్గురువులు శ్రీమదభినవోద్దండ నృసింహభారతీ స్వాములవారు వర్ణాశ్రమధర్మసంరక్షణపరాయణులు ఏతత్పునర్ముద్రణమునకై నన్నుం బ్రోత్సహించి వలయుధనమును నాకు దయచేసినారు. వారి యాశీఃప్రభావమునను ఆ యీవివలనను దీనిని ఈ ద్వితీయముద్రణముం బొరిదించినాఁడను.

ధర్మదేవతకు ఉత్కృష్టమయిన యీయుడిగమును నాచేత నిట్లు చేయించి నన్నుఁ గృతకృత్యుంగాఁ గావించిన శ్రీజగద్గురువువారియెడల నాకుం గల కృతజ్ఞతను ఇందువలన లోకమునకెల్ల విశదపఱుచుకొనుచున్నాను.

[ముద్రణము త్వరగా ముగియుటకై ఇందు సంస్కృతవాక్యములందు సయితము ఆంధ్రవర్ణక్రమమర్యాద నవలంబించినాఁడను.]

నెల్లూరు—
1924, ఆగష్టు } వేదము వేంకటరాయశాస్త్రి.

విషయసూచిక

		పుటసంఖ్య.
1	స్త్రీకి వివాహమే ఉపనయనము	1
2	విధవావివాహనిషేధములు	2
3	వేదవశబ్దార్థము	6
4	విధవావివాహమును మనువుకూడదనుట	9
5	ప్రక్షిప్తవాదము	9
6	నియోగానుజ్ఞ	11
7	"నష్టేమృతే" శ్లోకార్థము	16
8	పౌనర్భవుడు అదాయాదుడు	25
9	ఒక కొన్ని పూర్వపక్షములు	31
10	శ్రుతివచనములకు అర్థనిర్ణయము	45
11	మఱికొన్ని కల్పనలకు సమాధానము	49
12	పరపూర్వాగర్హణము	58
13	మనుస్మృతినవమాధ్యాయమునవిశేషము	61
14	కన్యాశబ్దార్థము	64
15	అస్థాతి శబ్దార్థము	72
16	జాతరజస్కా వివాహనిషేధము	84
17	వివాహమంత్రములు ఆవృత్తిసహములుకావు ...	85
18	పౌనర్భవుని యధమత	88
19	పునర్వివాహప్రాయశ్చిత్తము	92
20	పునర్భూపత్యాదుల నరకాదులు	93
21	మార్కండేయపురాణము దుస్సహుడు	97
22	కొన్ని కలివర్జ్యములు	99
23	ఉలూపికథ	102
24	ఇరావంతునికథ - ఔరసశబ్దార్థము	103
25	కృత్స్న పాండవవంశజననము	105
26	జుహూవృకథ	111
27	ద్రౌపదివృత్తాంతము	112
28	దివ్యాదేవీకథ	113
29	స్త్రీలకై ధర్మోపదేశము	115
30	ధర్మప్రమాణనిర్ణయము	118

శ్రీ

స్త్రీపునర్వివాహ దుర్వాద నిర్వాపణము.

సత్యం బ్రూయా న్మయా ద్వారా శంకరః శంకరః సతామ్ ।
సతీ రక్ష్యా త్సతీనాం చ శీలం స్వఃఫలకల్పకమ్ ॥

స్త్రీకి వివాహమే ఉపనయనము, కావున ఆవృత్తిసహము గాదు.

"స్త్రీణా ముపనయస్థానే వివాహం మను రబ్రవీత్" వ్యాఘ్రపాదః.

"స్త్రీలకు ఉపనయనమునుగా మనువు వివాహమును చెప్పెను." కనుక స్త్రీకి వివాహము ఉపనయనమగుటచే మరల సంభవింపదు. స్త్రీకి సంస్కారమును భర్తచేయును. వటువునకు తండ్రి చేయును. సంస్కర్త నశించినను సంస్కారము నశింపదు. తండ్రి పోయినను ఉపనయనఫలము పోదు. భర్త పోయినను వివాహసంస్కార ఫలముపోదు. కనుక నది మరల సంభవింపదు. ఉపనయనత్వాతిదేశము విశేషవిధులచే నబాధితమయినచోట నెల్ల ప్రవర్తించును. సంస్కారము లేకయు నుంచుకొనన గూడదు.

పూ॥ సంస్కారము నశింపదు గాన అది మరల సంభవింపదు. భర్త నశించెను గాన నింకొకని నుంచుకొనగూడదా యనిన.

ఉ॥ కూడ దని మనువు చెప్పుచున్నాడు. మనుస్మృతి పంచమాధ్యాయమందు

"సర్వవర్ణానాం స్త్రీణాం ధర్మా న్నిబోధత॥" ౧౪౬

అని సకలవర్ణములయొక్కయు స్త్రీధర్మముల నారంభించి, అందు "పత్యౌ ప్రేతే" ౧౫౭ అని విధవల నుద్దేశించి,

"ఆసీ తామరణా త్క్షాంతా నియతా బ్రహ్మచారిణీ ।
యో ధర్మ ఏకపత్నీనాం కాంక్షంతీ త మనుత్తమమ్ ॥" ౧౫౮.

"మరణమువఱకును ఓర్పుగలదై నియమముకలదై బ్రహ్మచర్యము చరించుచు అనగా "మైథునస్య పరిత్యాగో బ్రహ్మచర్యం విధీయతే" అను నగ్నిపురాణప్రమాణము ప్రకారము మైథునమును మాని, ఏకపత్నులు అనగా రెండవభర్త నెఱుగనివారు, వారియొక్క సర్వోత్కృష్ట మయిన ధర్మమును కోరుచు, ఉండవలసినది." అని స్పష్టముగా వ్యభిచారమును, విధవావివాహమును, నిషేధించెను. ఈ నిషేధమునకు మనువే హేతువును చెప్పుచున్నాడు.

"నద్వితీయ శ్చ సాధ్వీనాం క్వచిద్భర్తో పదిశ్యతే।" ౧౬౨.

"స్త్రీల కెక్కడను శాస్త్రమందు రెండవ భర్త విధింపబడలేదు" అని. ఈవచనమునకు ప్రతిపక్షులు ఒక్కొక్కరు ఒక్కొక్క యర్థమును కల్పించినారు.

౧. 'సాధ్వులనగా పతిలోకమును గోరెడు ఒక తెగ స్త్రీలు, వారి కే నిషేధముగాని అందఱకును గాదు.' అని యొకరు వివరించినారు. ఇది మిగుల పొరబాటు. శాస్త్రదృష్టిచేతను పతిలోకము కోరని భార్యయే లేదు. ఏ స్త్రీయును చాతుర్వర్ణ్యమందు సంస్కారములేక యొకని భార్య కానేరదు. గాంధర్వాది వివాహములయందును సంస్కారము గలదు.

"గాంధర్వాదివివాహేషు పున ర్వైవాహికో విధిః।
కర్తవ్య శ్చ త్రిభి ర్వర్ణై స్సమయే నాగ్నిసాక్షికః॥"

"గాంధర్వాది వివాహములయందు మరల వివాహవిధిని అగ్నిసాక్షికముగా ద్విజులు ఆచరింపవలయును" అని దేవలస్మృతియందును,

"శూద్రో ప్యేవంవిధః కార్యో వినా మంత్రై శ్చ సంస్కృతః।"

"మంత్రహీనముగా ఈ ప్రకారమే శూద్రుడును సంస్కరింపబడవలయును" అని మనుస్మృతియందును, చెప్పబడియున్నది. కనుక సంస్కారములేక యేస్త్రీయును భార్య గానేరదు. సంస్కార మేల యనిన, పతిలోకముకొఱకు.

"ప్రథమం సంస్థితా భార్యా పతిం ప్రేత్య ప్రతీక్షతే।
పూర్వం మృతం చ భర్తారం పశ్చా త్సాధ్వనుగచ్ఛతి॥
ఏతస్మా త్కారణా ద్రాజన్ పాణిగ్రహణ మిష్యతే।
యదాప్నోతి పతి ర్భార్యా మిహలోకే పరత్ర చ॥" భారతము.

"భార్య ముందు తాను గతించినయెడల, పతి మృతిబొందివచ్చువఱకు ఎదురు చూచుచుండును. పతి ముందుగతించిన తాను వెంటనే యేగును. ఈకారణముచేత పాణిగ్రహణము కోరబడుచున్నది. ఎందుచేతననగా ఆపాణిగ్రహణముచేత భార్యను భర్త ఇహలోకమునందును పరలోకమునందును పొందును." కనుక సకల భార్యలను పతిలోకమును కోరువారినిగానే శాస్త్రము తెలుపుచున్నది. కనుక సాధ్వీశబ్దము సంస్కారముగల స్త్రీల నెల్ల సూచించుచున్నది. దానికి సాధువయిన స్త్రీయని యర్థము. అందఱు స్త్రీలును సాధువులుగా నుండవలయునని భావముగాన ఆశబ్దము ప్రయోగింపబడినది. కనుక ఆవాక్యమునకు ద్వితీయభర్తను వరించునది యోగ్యురాలు గాదని భావము.

"నదత్త్వా కస్యచి త్కన్యాం పున ర్దద్యా ద్విచక్షణః।
దత్త్వా పునః ప్రయచ్ఛన్హి ప్రాప్నోతి పురుషానృతమ్ ॥" మనుః.

విచక్షణునికే పురుషానృతముగాని యన్యునికి లేదనియు, విచక్షణుడు మాత్రమే కన్యను రెండుమా ఱీయగూడదు గాని యన్యుడీయవచ్చు ననియు, తాత్పర్యమా? ఇది బలవత్తరములయిన నిషేధ వచనములయొక్క శైలి.

"ఏత త్తు న పరే చక్రు ర్నాపరే జాతు సాధవః।
య దన్యస్మై ప్రతిజ్ఞాయ పున రన్యస్య దీయతే॥" మనుః.

సాధువులు రెండుమా ఱీయరనుటచే నన్యు లియ్యవచ్చు నని యభిప్రాయమా?

"దేవదత్తాం పతి ర్భార్యాం విందంతే నేచ్ఛయాత్మనః।
తాం సాధ్వీం బి భృయా న్నిత్యం దేవానాంప్రియ మాచరన్ ॥" మనుః.

"దేవత లిచ్చిన భార్యను అనగా సంస్కార పూర్వకముగా భార్యను వివాహము చేసికొనవలయును. ఆసాధ్విని అనగా ఆ స్త్రీని దేవతలకు ప్రియము చేయుచు భరింపవలయును." ఇచ్చట తెగ లేమియును చెప్పబడలేదు.

"పురంధ్రీ సుచరిత్రా తు సతీ సాధ్వీ పతివ్రతా ॥" అమరః.

"యోగ్యురా లయినభార్యకు సతి, సాధ్వీ, పతివ్రత, అని సంజ్ఞలు. కనుక స్త్రీ విశేషమునకు మాత్ర మీ నిషేధ మను వివరణము కుత్సితము."

౨. ద్వితీయశబ్దమునకు అన్యుడు అనగా భర్తకంటె నన్యుడు అర్థమనియు, నోపదిశ్యతే అనగా పిలువబడడు అని యర్థమనియు, ఈవచనమునకు భర్తకే భర్తయని పేరుగాని భర్త గానివానికి భర్తయని పేరులేదని యర్థమనియు, మఱియొకరు వివరించినారు.

ఈ యర్థముయొక్క స్వరూపమే యిది యపార్థ మని, స్పష్ట పఱుచు చున్నది. ద్వితీయ శబ్దమునకు రెండవవా డర్థ మనియు, రెండవవాడు అను సాకాంక్షయందు, రెండవభర్త యని భర్తృశబ్దము తెలుపుచున్నదనియును, స్పష్టము. ఉపదేశమనగా పేరుపెట్టుట గా దనియు నోపదిశ్యతే అనగా విధింపబడలేదు అని యర్థమనియు, సంస్కృతభాష నెఱిగిన వారికి స్పష్టము.

"న బ్రాహ్మణక్షత్త్రియయో రాప ద్యపి హి తిష్ఠతోః।
కస్మింశ్చిదపి వృత్తాంతే శూద్రా భా ర్యోపదిశ్యతే ॥" మనుః

“ బ్రాహ్మణ క్షత్రియులకు ఆపదయందైనను శూద్ర స్త్రీ భార్యగా విధింపబడలేదు” శూద్ర స్త్రీకి భార్య యని పేరు లేదు అని యర్థము కాదు.

“ శూద్రస్య తు సవర్ణైవ నాన్యాభార్యోపదిశ్యతే ॥” మనుః.

“ శూద్రునికి శూద్ర స్త్రీయే గాని అన్యభార్య విధింపబడలేదు. ”

“పాణిగ్రహణసంస్కారః సవర్ణా సూపదిశ్యతే ॥” మనువు.

“పాణిగ్రహణ సంస్కారము స జాతిస్త్రీలకు విధింపబడుచున్నది.”

“ త త్రేష్టప్రాపకో ధర్మః ఆచార్యై రుపదిశ్యతే ।

అధర్మ శ్చానిష్టఫలః ఆచార్యై ర్నోపదిశ్యతే ॥” మత్స్యపురాణము.

“ ఇష్టఫలమయిన ధర్మము ఆచార్యులచేత విధింపబడునుగాని అనిష్టఫలమయిన యధర్మము ఆచార్యులచేత విధింపబడదు. ”

ఇందువలన “నోపదిశ్యతే” అనగా విధింపబడలేదు అనియర్థమనియు, నద్వితీయశ్చయను వచనమునకు స్త్రీలకు శాస్త్రమందెచ్చటను ద్వితీయభర్త విధింపబడలేదని యర్థమనియు, స్పష్టము. మనుస్మృతికి పైది వేదమే గావున వేదమున ఎక్కడను సాధ్వులకు ద్వితీయభర్త విధింపబడలేదనియు, కనుక ఏకపత్నీత్వమే కూడునుగాని అనేకపత్నీత్వము స్త్రీలకు కూడ దనియు, స్పష్టము.

పునర్వివాహ నిషేధములు సామాన్యములు, అవి విధవలకు చెల్లవు అనుట పొరబాటు. ఏలన ఈ నిషేధములు విధవల నుద్దేశించియే పుట్టినవి గదా.

ఆపద్ధర్మముగా సయితము ఈవివాహము నిషిద్ధము. ఎట్లన, మనుస్మృతి నవమాధ్యాయములో “ యోషితాంధర్మమాపది” ౫౬ మొదలుకొని “ఆపద్యపత్యప్రాప్తిశ్చ” ౬౩ వఱకును చెప్పబడిన స్త్రీలయొక్క యాపద్ధర్మములలో నియోగము విధింపబడి వివాహము నిషేధింపబడినది. మనువు ఆపద్ధర్మములను, “అతఃపరం ప్రవక్ష్యామి యోషితాం ధర్మమాపది” “ఇకను ఆపదయందు స్త్రీలయొక్క ధర్మములను చెప్పుచున్నాను” అని యారంభించి,

“ జ్యేష్ఠో యవీయసో భార్యాం యవీయా న్వాగ్రజ స్త్రియం ।

పతితౌ భవతో గత్వా నియుక్తా వ ప్యనాపది ॥” ౫౮

“తమ్ముని భార్యను అన్నయు అన్న భార్యను తమ్ముడును ఆపదలేని యప్పుడు నియుక్తులయినను, సంగమించిన, పతితులగుదురు” అని యనాపదయందు నియోగమును నిషేధించెను. ఆపత్స్వరూప మెట్టిదోయనను నా కాంక్షయందు,

"దేవరాద్వా సపిండాద్వా స్త్రియా సమ్యఙ్నియుక్తయా।
ప్రజేప్సితాధిగంతవ్యా సంతానస్య పరిక్షయే॥" ౫౯.

"దేవరునివలనగాని, సపిండునివలనగాని, యథావిధిగా నియోగింపబడినస్త్రీ, సంతాన పరిక్షయకాలమందు, ఇష్టమయిన సంతానమును పొందవచ్చును." అని ఆపద సంతానపరిక్షయమనియు, ఆపద్ధర్మము నియోగమనియు తెలియజేసెను. అటుపయిన,

"విధవాయాం నియుక్తస్తు ఘృతాక్తో వాగ్యతో నిశి।
ఏకముత్పాదయేత్పుత్రం నద్వితీయం కథంచన॥" ౬౦.
"నియుక్తౌ యౌ విధిం హిత్వా వర్తేయాతాం తు కామతః।
తావుభౌ పతితౌ స్యాతాం స్నుషాగగురుతల్పగౌ॥" ౬౩.

"విధవయందు నియోగింపబడినవాడు, నేయి (దేహమంతటను) పూసికొని, రాత్రియందు ఒక పుత్త్రుని పుట్టింపవలయును; రెండవవానిని కూడదు. నియుక్తులైన యన్నదమ్ములు విధి నతిక్రమించి, కామముతో ప్రవర్తించిన, పతితు లగుదురు. వారికి స్నుషాగమన గురుభార్యాగమనపాతకములు కలుగును" అని నియోగవిధానమును చెప్పెను. అటుపైని,

"నాన్యస్మిన్ విధవా నారీ నియోక్తవ్యా ద్విజాతిభిః।
అన్యస్మిన్ హి నియుంజానా ధర్మం హన్యుః సనాతనం॥" ౬౪.

"విధవను అన్యునియందు నియోగించుట ద్విజులకు ధర్మముగాదు" అని నియోగమును నిషేధించి, "అన్యునియందు నియోగించువారు శాశ్వతమయిన ధర్మమును నాశముచేయుదురు," అని నియోగమువలన నశించునదియు, తదభావమున నుండునదియు అగు, ఏకపత్నీత్వమును నాశము చేయగూడదని చెప్పెను. ఆ యేకపత్నీత్వము నియోగవివాహములు రెండిటిచేతను నశించును గావున—

"నోద్వాహికేషు మంత్రేషు నియోగః కీర్త్యతే క్వచిత్।
న వివాహవిధావుక్తం విధవావేదనం పునః॥" ౬౫.

"వివాహమంత్రములయందెచ్చటను నియోగము చెప్పబడలేదు." అని నియోగమును, "వివాహవిధియందు విధవకు పునర్వివాహము చెప్పబడలేదు" అని వివాహమును నిషేధించెను.

ఈ వచనమునకు ప్రతిపక్షులు అపార్థములు కల్పించినారు.

౧. నియోగమున వివాహము ప్రకరణవిరుద్ధ మట.

విధవలనుగూర్చి రెండును చెప్పదగినదిగాన, నియోగప్రస్తావమందు వివాహమును, వివాహప్రస్తావమందు నియోగమును, మిగుల ప్రసక్తములని యెఱుగవలయును. వివాహోత్క్రాంతి చూపబడియే యున్నది. మనువే, వివాహమంత్రములలో నియోగము చెప్పబడలేదనుటచే, నియోగవివాహములు అన్యోన్యమప్రసక్తము లని స్పష్టపఱచియున్నాడు.

వేదనశబ్దమున కర్థము.

2. వేదన శబ్దమునకు నియోగ మర్థమట.

ఇది తప్పు; ఈ శబ్దమునకుగాని దీని ధాతువునకుగాని నియోగపరమయిన ప్రయోగ మెచ్చటను లేదు.

మఱియు, పూర్వార్థమున నియోగము లేదని చెప్పి ఉత్తరార్థమున మరల చెప్పవలయునా ?

మఱియు పునశ్శబ్ద మున్నది. ఒక నియోగముమాత్రము మంత్రములయందు చెప్పబడియున్నదా?

3. వేదనశబ్దమునకు 'విద్ లాభే' ధాతు వనియు, లాభ మర్థమనియు, నియోగమును వివాహమునుగాని గ్రహణమ్ము భావమనియు, మఱికొందఱు, వచించుచున్నారు. నియోగమును వివాహమునుగాని గ్రహణము విధవముండ నుంచుకొనుటగాక మఱియే మున్నది? పూర్వపక్షులకు నియోగమున, వివాహ మప్రసక్తమును, ఉంచుకొనుట సుప్రసక్తమును అయియున్నది. విద్ ధాతువునకు లాభమర్థము. లభధాతువు స్వామ్యమునకు అర్హమగు దానియందు స్వామ్యమును తెలియజేయును. ఎట్లనిన, రామయ్యకు నిన్న వస్త్రలాభము, ఈదినమున గోలాభము - అను వాక్యమునకు రామయ్యయింట ఎవడో నిన్న రవంతసేపు దోవతి యెరవైచ్చికొని పోయెననియు, ఈ దినమున ఎవ్వడో ఆవును రవంతసేపు కట్టివైచికొనెననియు, అర్థముగాదు. మఱి యేమనిన వస్త్రస్వామ్యమును గోస్వామ్యమును రామయ్యకు కలిగెనని యర్థము. స్త్రీయందు పురుషునికి వివాహముచే స్వామ్యము కలుగును. కనుక విద్ ధాతువు వివాహమును తెలియజేయును. నియోగమున స్వామ్యములేదు. కనుక విద్ ధాతువు నియోగమును తెలియజేయదు. కనుక వేదనశబ్దమునకు వివాహమర్థముగాక తప్పదు. ఈశబ్దమునకు వివాహమనియే వైద్యనాథ దీక్షితులవారును, కుల్లూకభట్టాచార్యులవారును అర్థము వ్రాసియున్నారు.

మఱియు ఈధాతువు వివాహమందు రూఢము,

“విన్నా స్వేష్వవిధిః స్మృతిః” “ఊఢ్వలకిదివీధి” అని యాజ్ఞవల్క్యులవారును,

"వ్యభిచారా త్తు వర్ణానా మవేద్యావేదనేన చ ।
స్వకర్మణాంచ త్యాగేన జాయంతే వర్ణసంకరాః ॥"

"వర్ణములయొక్క వ్యభిచారముచేతను, అవివాహ్యలను వివాహము చేసికొనుటచేతను, తమతమ కర్మలను త్యజించుటచేతను, వర్ణసంకరులు పుట్టుచున్నారు." అని మనువును, ప్రయోగించియుండుటచే, ఈ ధాతువు వివాహవాచకమని స్పష్టము. దీనిని ఉపసర్గల మహిమచే నానావిధ వివాహములకు మహర్షులు ప్రయోగించియున్నారు.

మను నవమాధ్యాయమునందే,

"వ్యాధితా వాధివేత్తవ్యా హింస్రార్థఘ్నీ చ సర్వదా" ॥ ౮౦.

"భార్య సర్వదా, వ్యాధిగలదియు, హింసించునదియు, అర్థనాశినియు, అయిన, (భర్త) పైగా నింకొకదానిని పెండ్లిచేసికొనవలయును."

"వంధ్యాష్టమేధి వేద్యాబ్దే ॥" ౮౧.

"(భార్య) గొడ్రాలైన, (భర్త) ఎనిమిదవయేట పైగా నింకొక, దానిని పెండ్లిచేసికొనవలయును."

"సానుజ్ఞా ప్యాధివేత్తవ్యా ॥" ౮౨.

"ఆమెయొక్క సెలవును పొంది పైగా నింకొకదానిని వివాహము చేసికొనవలయును."

"అధివిన్నా తు యా నారీ ॥" ౮3.

"ఎవతెకంటె పైగా నింకొకదానిని (భర్త) వివాహము చేసికొనునో" అనియు, మనువుయొక్క ప్రయోగములు.

"కృతసాపత్నికాధ్యూఢాధివిన్నా" అమరము. "కృతసాపత్నికా" అనగా గ్రహింపబడిన సవతిగలది. అనగా ఎవతెయుండగా దానిభర్త ఇంకొకదానిని వివాహమాడునో అది, "అన్యూఢా," అధ్యూఢ యనియు, "అధివిన్నా," అధివిన్న యనియు చెప్పబడును.

అధ్యూఢ, అధివిన్న అనునవి పర్యాయపదములు, అధి అనునుపసర్గ రెండింటియందును కలదు. కనుక మిగిలిన ఊఢ మిగిలిన విన్నకు సమానమని చెప్పవలయును. ఊఢయనగా వివాహితయని ఎల్లవారికిని విదితము. కనుక విన్న యనగా వివాహితయనియు, విద్ ధాతువు వివాహవాచకమనియు ఇంతకన్న నెట్లు విశదపఱుపవచ్చును.

"పరివేత్తానుజోఽనూఢే జ్యేష్ఠే దారపరిగ్రహీ ।
పరివిత్తిస్తు తజ్జ్యాయాన్ ॥" అమరః.

"అన్నకంటె ముందువివాహమయినతమ్ముఁడు పరివేత్త, ఆయన్న పరివిత్తి."

"పరివిత్తిః పరివేత్తా చ యయా చ పరివిద్యతే ।
సర్వే తే నరకం యాంతి దాతృయాజకపంచమాః ॥" పరాశరః.

"పరివివిదానః కృచ్ఛ్రాతికృచ్ఛ్రౌ చరిత్వా ।" వసిష్ఠః.

"పరివేత్తకు కృచ్ఛ్రాతికృచ్ఛ్రములు ప్రాయశ్చిత్తము." ఈవివాహము పరివేదనము. ఇట్లే పరివేదిని. ఇట్లు నిరుపపదమయినను ఈధాతువు వివాహమును చెప్పుచుండగా పురుషకర్తృకమును స్త్రీకర్మకమును స్త్రీకర్తృకమును పురుషకర్మకమును అయినప్పుడు వివాహమే యర్థమగుటకు ఏమి యాక్షేపము ?"

"శరః క్షత్త్రియయా గ్రాహ్యః ప్రతోదో వైశ్యకన్యయా ।
వసనస్య దశా గ్రాహ్యా శూద్రయోత్కృష్టవేదనే ॥" మనువు.

"అధికవర్ణుని వివాహమాడునపుడు క్షత్త్రియ స్త్రీ బాణమును; వైశ్య స్త్రీ అంకుశమును; శూద్ర స్త్రీ వస్త్రముయొక్క చేకును, పట్టుకొనవలయును."

"యది స్వాశ్చ పరాశ్చైవ విందేరన్ యోషితో ద్విజాః ।
తాసాం వర్ణక్రమేణ స్యాజ్జ్యైష్ఠ్యం పూజా చ వేశ్మ చ ॥" మనుః.

"స్వజాతి స్త్రీలను అన్యజాతి స్త్రీలను ద్విజులు వివాహము చేసికొనిన, వారి వర్ణక్రమమున్న, వారికి మర్యాదయు సత్కారమును గృహకార్యమును జరుగవలయును." భార్యాపతిశబ్దములతో ఈధాతువుయొక్క ప్రయోగము లనేకములు.

౧. యా వా క్లీబం పతితమున్మత్తం వా పతిముత్సృజ్య ।
అన్యం పతిం విందతే మృతే వా సా పునర్భూర్భవతి ॥ వసిష్ఠః.

౨. రక్షేత్కన్యాం పితా విన్నాం పతిః పుత్రాస్తు వార్ధకే । [ల్క్యః.
అభావే జ్ఞాతయస్తేషాం నస్వాతంత్ర్యం క్వచిత్ స్త్రియాః ॥ యాజ్ఞవ

౩. తత్ర ద్రౌపదీం భార్యామవిన్దన్ ॥ భారతః.

౪. తస్మాదేకో ద్వే జాయే విందతే ।
తస్మాన్నైకా ద్వౌ పతీ విందతే ॥ వేదః.

౫. "యజ్ఞాయాం న విందతే నైతావత్ప్రజాయతే। అథ య దైవ జాయాం విందతేఽథ ప్రజాయతే॥" వాజసనేయబ్రాహ్మణమ్.

ఇట్లు శాస్త్రములెల్ల వివాహపరముగానే, ఈ ధాతువునే, విశేషించి వేదనశబ్దమునే ప్రయోగించుచుండగా దీనికి వివాహ మర్థము కాదనుటకన్న దుర్వాదమేమున్నది! ఇందువలన "న వివాహవిధా వుక్తం విధవావేదనం పునః" అను వచనముచేత మనువు విధవావివాహమును నిషేధించె ననుట స్పష్టము. ఇట్లే కుల్లూక భట్టాచార్యులవారును వివరించి యున్నారు. అటుపైని—

విధవావివాహము పశుధర్మ మని మనువు.

"అయం ద్విజై ర్హి విద్వద్భిః పశుధర్మో విగర్హితః।
మనుష్యాణా మపి ప్రోక్తో వేనే రాజ్యం ప్రశాసతి॥" ౬౬.

"విద్వాంసులైన ద్విజులచేతను, ఈ పశుధర్మము నిందింపబడినది. వేనుని ప్రభుత్వములో మనుష్యులకు కూడ విధింపబడినది."

"సమహీమఖిలాం భుంజ న్రాజర్షిప్రవరః పురా।
వర్ణానాం సంకరం చక్రే కామోపహతచేతనః॥" ౬౭.

"ఆతడు సకలభూమండలమును ఏలుచు, రాజర్షిశ్రేష్ఠుడై, కామ పరతంత్రుడై పూర్వము వర్ణసంకరము చేసెను."

"తతః ప్రభృతి యో మోహా త్ప్రమీతపతికాం స్త్రియం।
నియోజయ త్యపత్యార్థం తం విగర్హంతి సాధవః॥" ౬౮.

"అది మొదలుకొని విధవను సంతానముకొఱకు, అజ్ఞానముచే, నియోగించువానిని పెద్దలు నిందింతురు."

ఇచ్చట 'అది మొదలుకొని నిందింతు' రనుటచేత, అంతవఱకు నియోగముండెనని స్పష్టము. ఈ ధర్మము వేనుని రాజ్యమందు మనుష్యులకుగూడ చెప్ప బడెననుటచే, అంతవఱకు లేనిధర్మము చెప్పబడె నని స్పష్టము. అంతవఱకు నియోగముండెనుగాన, వేనుడు కల్పించినధర్మము విధవావివాహ మని స్పష్టము. దానినే గదా పెద్దలు పశుధర్మ మనిరి. అదియే గదా వర్ణసంకరము.

ప్రక్షిప్తవాదము.

ఈశ్లోకములపై పూర్వపక్షుల కల్పనలు.—

౧. మనువును వేనుడును భిన్నకాలికులు. మనువు వేనుని ప్రస్తావించుట సంభవింపదు. కనుక నివి భృగు వచనములు.

౨. భృగువును మనువును సమకాలికులు. భృగువచనము లగుటయును సంభవింపదు. కనుక నివి ప్రక్షిప్తములు.

3. నియోగ విధినిషేధము లిచ్చట నున్నవి. స్వవచన వ్యాఘాతము కలుగును గాన ఇవి మనువచనములే గావు. కనుక విధులు మనువవి. నిషేధములు భృగువవి.

ప్రతిపత్తి లిట్లు కల్పించినను భృగువే వేనుని రాజ్యాభిషిక్తుని చేసె నని భాగవతము చెప్పుచున్నది.

" భృగ్వాదయస్తు మునయో లోకానాం క్షేమదర్శినః ।
గోప్తర్యసతి వై నౄణాం పశ్యంతః పశుసామ్యతాం ॥
వీరమాతరమాహూయ సునీథాం బ్రహ్మవాదినః ।
ప్రకృత్యసమ్మతం వేన మభ్యషించన్ పతిం భువః ॥"

కనుక ఈ కుకల్పనలు ఇక్కడ పనికిరావు. ఇందువలన వేనుని యితిహాసము ప్రక్షిప్తమే గా దని విశదము. మఱియు,

" ఏతస్మి న్నంతరే విప్రాః భృగ్వాద్యాః కృష్ణ మీశ్వరం ।
ఆజగ్ము ర్ద్వారకాం ద్రష్టుం కృతకార్యం సనాతనమ్ ॥" కౌర్మము.

"ఇంతలో భృగ్వాది మహర్షులు భగవంతుడైన కృష్ణుని దర్శనము చేయుటకు ద్వారకాపురమునకు వచ్చిరి."

కృతయుగాదిని భృగువు. ద్వాపరాంతమున శ్రీకృష్ణులవారు. ఇచ్చట కాలభేదమువలని విరోధము పనికి వచ్చునా? మఱియు,

"శిష్టే ర్ధాతో శ్చ నిష్ఠాంతాత్ శిష్టశబ్దః ప్రచక్ష్యతే ।
మన్వంతరేషు యే శిష్టాః ఇహ తిష్ఠ ని ధార్మికాః ॥
మనుః సప్తర్షయ శ్చైవ లోకసన్తాన కారిణః ।
తిష్ఠన్తీహ చ ధర్మార్థాః తాన్ శిష్టా న్సంప్రచక్షతే ॥" మాత్స్యము.

"'శిషి' యను ధాతువునకు 'క్త' ప్రత్యయమును చేర్పగా శిష్టశబ్దము పుట్టినది. మన్వంతరమునుండి శేషించి యీ మన్వంతరమున ధర్మార్థము ఎవరున్నారో ఆ మనువును సప్తర్షులును 'శిష్టు' లనబడుదురు." కనుక వారికి కాలక్రమము చెప్పగూడదు. మఱియు గురుపరంపరయందు —

"నారాయణం పద్మభువం వసిష్ఠం శక్తిం చ తత్పుత్త్రి పరాశరం చ",

అని యుండుటచే వసిష్ఠులవారు కృతయుగమున బుట్టిరి, వారి మనుమలైన పరాశరులవారు కలియుగమున నుండిరి. అట్టివారికి కాలభేదములు తెల్ప సాహసింపగూడదు. మఱియు,

నియోగానుజ్ఞ.

" ఉక్తో నియోగో మనునా నిషిద్ధ స్స్వయమేవ తు॥"

అని, మనువు స్వయముగానే నియోగమును విధించి స్వయముగానే నిషేధించెనని బృహస్పతి చెప్పుచున్నాడు. కనుక నిచ్చటి శ్లోకములు ప్రక్షిప్తములు కావు. అటుపైని,—

" యస్యా మ్రియేత కన్యాయా వాచా సత్యే కృతే పతిః।
తా మనేన విధానేన నిజో విందేత దేవరః॥" ౬౯.

"వాగ్దానముమాత్ర మయినపిమ్మట పతిమృతిబొందిన, దేవరుడు దానిని వివాహము చేసికొనవలయును." 'విందేత' యనుటచే వివాహసంస్కారము చేయవలయు నని స్పష్టము. అసంస్కృతా పుత్త్రిడు సంకరుడుగాన, కన్యానియోగము కూడదుగాన, వివాహసంస్కారము విధింపబడినది. అటుపైన,

" యథావిధ్య ధిగమ్యైనాం శుక్లవస్త్రాం శుచివ్రతాం।
మిథో భజే తాప్రసవా త్సకృత్సకృ దృతావృతౌ॥" ౭౦.

"ఆదేవరు డామెను యథావిధిగా వివాహము చేసికొని ప్రతిఋతువున నొకమారు, శుక్లవస్త్రయును, శుచివ్రతయు నగుదానిని, సంతానము కలుగువఱకును రహస్యముగా సంగమింపవలయును" అని నియోగము చెప్పబడినది. ఇట్లే ఇది నియోగాంగమగు వివాహ మని కుల్లూక భట్టాచార్యులవారును, విజ్ఞానేశ్వర యతీశ్వరులవారును, వివరించియున్నారు. నియోగమే గాని పునర్వివాహము కూడదా యను నాకాంక్షయందు,—

" న దత్త్వా కస్యచి త్కన్యాం పున ర్దద్యా ద్విచక్షణః।
దత్త్వా పునః ప్రయచ్ఛ న్హి ప్రాప్నోతి పురుషానృతమ్॥" ౭౧.

"విచక్షణుడగువాడు కన్య నొకని కిచ్చి మరల నింకొకని కీయడు. అట్లు మరల నిచ్చినవాడు పురుషానృతమను పాతకమును బొందును." పుచ్చుకొనినవాడు,

" విధివత్ప్రతి గృహ్యాపి త్యజే త్కన్యాం విగర్హితాం।
వ్యాధితాం విప్రదుష్టాం వా ఛద్మనా చోపపాదితామ్॥ ౭౨.
య స్తు దోషవతీం కన్యా మనాఖ్యాయ ప్రయచ్ఛతి।
తస్య త ద్వితథం కుర్యా త్కన్యాదాతు ర్దురాత్మనః॥" ౭౩.

"యథావిధిగా గ్రహించినను దోషవతియైన కన్యను విడిచిపెట్టవచ్చును". ప్రకరణముచే విధవాత్వము దోష మని స్పష్టపడి యున్నది.

"కన్యై వాక్షతయోని ర్యా పాణిగ్రహణదూషితా ।
పునర్భూః ప్రథమా ప్రోక్తా పునస్సంస్కార కర్మణా॥"

అని పాణిగ్రహణ దూషితా యను పదముచేత ప్రథమ వివాహము ద్వితీయవివాహమునకు దోష మని నారదులవారు తెలియజేసియున్నారు.

"అజ్ఞానేన ద్విజో య స్తు విధవా ముద్వహే ద్యది ।
పరిత్యాజ్య చ తాం కన్యాం ప్రాయశ్చిత్తం సమాచరేత్॥"

"ఎఱుగక ద్విజుడు విధవను వివాహము చేసికొనిన, ఆ కన్యను పరిత్యాగముచేసి ప్రాయశ్చిత్తము చేసికొనవలయును." అని యాశ్వలాయనులవారు విధించినారు. ఇంతకన్న నెట్లు విధవావివాహమును నిషేధింపవచ్చును.

ప్రతిపక్షుల కల్పన.

పునర్దాననిషేధము అనాపద్విషయ మట. ఇది "అతఃపరం ప్రవక్ష్యామి యోషితాం ధర్మ మాపది" అను ప్రతిజ్ఞకును, "ఆప ద్యపత్యప్రాప్తిశ్చ" అను నుపసంహారమునకును విరుద్ధము. ఇట్లే,

"కన్యాయాం దత్తశుల్కాయాం మ్రియేత యది శుల్కదః ।
దేవరాయ ప్రదాతవ్యా యది కన్యానుమన్యతే॥" ౯౭.

"శుల్క మిచ్చినవరుడు చచ్చినయెడల కన్య సమ్మతించనేని దేవరునికీయవలయును," అంతియకాని,

"ఏత త్తు న పరే చక్రు ర్నాపరే జాతు సాధవః ।
య దన్యస్మై ప్రతిజ్ఞాయ పున రన్యస్య దీయతే॥" ౯౮.

"ఈ కార్యము నింతకుపూర్వ మెవ్వరును చేయలేదు. ఇకమీద నెవ్వరును చేయగూడదు, ఏదనగా ఒకనికి వాగ్దానముచేసి మరల నింకొకని కిచ్చుట." అని శుల్కవివాహమునందును దేవరునికన్న నన్యుని కీయగూడ దని నిషేధించెను.

"విధాయ వృత్తిం భార్యాయాః ప్రవసే త్కార్యవా న్నరః ।...
ప్రోషితే త్వ విధాయైవ జీవేచ్ఛిల్పై రగర్హితైః॥" ౭౪, ౭౫.

"దేశాంతరమును పోవువాడు భార్యకు జీవన మేర్పరచి పోవలయును. అట్లు ఏర్పాటుపరుపక పోయిన, ఆ భార్య అనింద్యములయిన శిల్పములచేత జీవింపవలయును."

"ప్రోషితో ధర్మకార్యార్థం ప్రతీక్ష్యోష్టౌ నర స్సమాః ।
విద్యార్థం ష డ్యశోర్థం వా కామార్థం త్రీన్తు వత్సరాన్॥"

"దేశాంతరము ధర్మకార్యముకొఱకు పోయినవానిని ఎనిమిదేండ్లును, విద్యకొఱకయినను యశస్సుకొఱకయినను ఆఱేండ్లును, కామముకొఱకు మూడేండ్లును ఎదురుచూడవలయును." తరువాత ఏమి చేయవలయునో మనువు చెప్పలేదు.

పునర్వివాహము చేసికొనవలయునని మనువుయొక్క భావమట. ఇంతవఱకు నిషేధించినదెల్ల పునర్వివాహమేకదా. విధవలకు నిషేధమును, ప్రోషిత భర్తృకలకు పునర్వివాహమును అనుటకు ప్రోషిత భర్తృకల మహిమయేమో తెలియదు. మరణ ముపలక్షణముగా సకలాపదలయందును వివాహము నిషేధింపబడినది. అట్లే మరణ ముపలక్షణముగా సకలాపదలయందును నియోగము విధింపబడినది. కనుకనే క్షేత్రజలక్షణమునందు మనువు,

"య స్తల్పజః ప్రమీతస్య క్లీబస్య వ్యాధితస్య వా ।
స్వధర్మేణ నియుక్తాయాం స పుత్రః క్షేత్రజః స్మృతః ॥".

"మృతుడు, నపుంసకుడు, రోగి మొదలగు వారిభార్యలయందు స్వధర్మము ప్రకారము నియోగమువలన బుట్టినవాడు క్షేత్రజుడు అనబడును." అని యితరాపదలనుకూడ చెప్పెను. మరణము ఉపలక్షణముగావుననే క్లీబత్వాద్యాపదలయందు నియోగమునకు అనుజ్ఞ యీ యాపద్ధర్మ ప్రకరణమందు ప్రత్యేకముగా చెప్పబడలేదు. మరణ ముపలక్షణ మగుటచే, మరణమందలి నియోగ విధియే దేశాంతరగమనమందును విధి గావున, నిరీక్షణకాలమువఱకు మాత్ర మిచ్చుట విధింపబడినది. సకల స్త్రీలకును నిషిద్ధమును, వాగ్దత్తకుగూడ నిషిద్ధమును, శుల్కదత్తకుకూడ నిషిద్ధమును, అగువివాహము ప్రోషితభర్తృకకుమాత్రము ధర్మమని యెట్లు చెప్పవచ్చును. ఇతర మహర్షులును నష్టునిభార్యకు నియోగమును నిరీక్షణకాలమును చెప్పియున్నారు. వసిష్ఠులవారు "ప్రోషితపత్నీ పంచవర్షా ణ్యుపాసీత", "ప్రోషితభర్తృక అయిదు సంవత్సరములు నిరీక్షింపవలయును." అనియు, అటుపిమ్మట ఏమిచేయవలయుననగా "ఊర్ధ్వం పతి సకాశం గచ్ఛేత్", "పిమ్మట భర్తయొద్దకుపోవలయును" అనియు చెప్పియున్నారు. "భర్తయొద్దకు పొమ్మని చెప్పవలయునా?" అని కొందఱు బుద్ధిమంతులు ఆక్షేపించుచున్నారు. "న స్వాతంత్ర్యం క్వచి త్స్త్రియాః", "స్త్రీకి ఎన్నడును స్వాతంత్ర్యము లేదు," అనుటచే చెప్పక తప్పదని యెఱుగవలయును. అటుపైన,

"యద్యకామా యథా ప్రేతస్య చైవం వర్తితవ్యం స్యాత్ ।
ఏవం పంచ బ్రాహ్మణీ ప్రజాతా, చత్వారి రాజన్యా ప్రజాతా,
త్రీణి వైశ్యా ప్రజాతా, ద్వే శూద్రా ప్రజాతా, అతఊర్ధ్వం సమానో
దక పిండజన్మ ఋషిగోత్రాణాం పూర్వః పూర్వోగరీయాన్॥" వసిష్ఠః.

"నిష్కామురాలైన భర్తచచ్చిన నెట్లుండునో అట్లు ఈప్రకార ముండ వలయును. ఈప్రకారము ప్రసూతియగు బ్రాహ్మణస్త్రీ అయిదేండ్లు, ప్రసూతియగు క్షత్రియస్త్రీ నాలుగేండ్లు, ప్రసూతయగు వైశ్యస్త్రీ మూడేండ్లు, ప్రసూతయగు శూద్రస్త్రీ రెండుసంవత్సరములు, నిరీక్షించవలయును. అటు పిమ్మట సమానోదక, సపిండ, సమానజన్మ, సమానర్షి, సమాన గోత్రులలో పూర్వపూర్వులు మేలు" అని చెప్పియున్నారు. "అకామ విధవవలె నుండవలయు"ననుటచే, విధవకు పునర్వివాహము లేదనియు, సకామసధవవలె నుండవలయుననియును స్పష్టము. విధవకు పునర్వివాహ నిషేధమును సధవకు తద్విధానమును అసంగతము. 'పునర్వివాహ మున్నయెడల అకామ సధవవలెను, సకామ విధవవలెను ఉండవలయుననియే వసిష్ఠులవారు చెప్పుదురు. 'అకామ విధవవలె. ఈచెప్పబోవు ప్రకారము ఉండవలయును' అని, 'ఏవం'శబ్దమును ప్రయోగించుటచే తరువాత చెప్పబడిన సమానోదకాదిక్రమ నియోగమునకే యని స్పష్టముగా తెలియుచున్నది. విధవకు నియోగమును వసిష్ఠులవారే విధించియున్నారు. ఎట్లన—

"క్లీబోన్మత్తానాం ప్రేతపత్నీ షణ్మాసం వ్రతచారిణీ అక్షారలవణం భుంజానా శయీత; ఊర్ధ్వం షడ్భ్యో మాసేభ్యః స్నాత్వా శ్రాద్ధం చ పత్యేదత్త్వా, విద్యాకర్మగురుయోని సంబంధాన్ సన్నిపాత్య పితా భ్రాతావా నియోగం కారయేత్; నసోన్మత్తా మవశాం వ్యాధితాం వా నియుంజ్యాత్; జ్యాయసీమపి షోడశవర్షాం నచే దామయావినీ స్యాత్, ప్రాజాపత్యే ముహూర్తే పాణిగ్రహణవ దుపచారః, అన్యత్ర సంస్పర్శాద్ వాక్పారుష్యాత్ దండపారుష్యాత్ చ గ్రాసాచ్ఛాదనస్నానలేపనేషు ప్రాగ్గర్భిణీ స్యాత్, అనియుక్తాయాముత్పన్నః ఉత్పాదయితుః పుత్రో భవతీత్యాహుః, స్యాచ్చేన్నియోగినః; దృష్టో లోభాన్నాస్తి నియోగః; ప్రాయశ్చిత్తం వాప్యుపనియుంజ్యాదిత్యేకే॥" వసిష్ఠః.

"క్లీబుడు, ఉన్మత్తుడు, మృతుడు, వీరలభార్య ఆఱుమాసములు వ్రతము చరించుచు, ఉప్పుక్షారము లేకుండ భుజించుచు ఉండవలయును. ఆఱుమాసములైన స్నానముచేసి, భర్తకు శ్రాద్ధము పెట్టి, విద్యాకర్మ గురుయోనిసంబంధులను పిలిపించి, తండ్రిగాని భ్రాతగాని నియోగము చేయింపవలయును.

తపస్సుచేత నెట్లో అట్లే, ఉన్మత్తను, అపతను, వ్యాధిగలదానిని నియోగింపవచ్చునొండె, దీర్ఘరోగము కలదికానియెడల వయస్సున పదియారేండ్లు పెద్దదైయైనను, ప్రాజాపత్య ముహూర్తమున భర్తయందుంబోలె నుపచారము; అన్యథా, వాక్పారుష్య దండపారుష్యములవలన నిలిపి భోజనవస్త్ర ధారణస్నానచందన చర్చలయందు ముందుపోవునది కావలయును. నియోగము లేని దానియందు పుట్టినవాడు ఉత్పాదకునికి జెందును అని చెప్పుదురు. ఉండిన నియోగికి చెప్పబడినాడు. లోభమువలన నియోగము లేదు. ప్రాయశ్చిత్తమైనను చేయవలయు నని కొందఱు చెప్పుదురు.'' ఇచ్చట ప్రతివాక్యమునను, నియోగము, నియోగము, నియోగ మని శ్రవణతాడన మగుచున్నను ఇది పునర్వివాహవిధియని ప్రతిపక్షులు వ్రాసినారు. ఇట్లు విధవకుంబోలె అకామయగు సప్తపత్నికి నియోగమును విధించినా రని స్పష్టముగా తెలియుచున్నది. కనుక సమానోదకపిండాదికము నియోగమునకొఱకని స్పష్టము. ''యద్యకామా'' యనుటచే అకామకే నియోగముగాన, సకామకు నియోగ వివాహములు లేవు. కనుక భర్తయొద్దకు పోవలయునని విధి; ''ఊర్ధ్వం పతిస కాశం గచ్ఛేత్త'' ను మాట లేకపోయినను, అర్థలబ్ధమగుచున్నది. కనుకనే ''ఊర్ధ్వం భర్త్రంతర గమనే నదోషః'' అను స్వమనీషాకల్పిత శ్రీనందనకు వ్యాఖ్యానమును నిరసించి, అనంతరము భర్తయొద్దకు పోవలయునని కుల్లూకభట్టాచార్యులవారు వివరించినారు. అథవా,

''భర్తుః పుత్త్రం విజానంతి శ్రుతిద్వైధంతు భర్తరి।
ఆహు రుత్పాదకం కేచి దపరే క్షేత్రిణం విదుః॥'' మనుః.

''పుత్త్రుడు భర్తకు జెందు నని చెప్పుదురు, భర్తనుగూర్చి వేదము రెండు విధములుగా నున్నది. కొందఱు ఉత్పాదకుడు భర్త యందురు. ఇతరులు క్షేత్రవంతుడు అనగా వివాహము చేసికొనిన వాడు భర్త యందురు.'' అను మనువచనమును బట్టియు,

''ధర్మ్య ఏకః పతిః స్త్రీణాం కౌమార ఇతి కౌశికః।
ఆపత్సు చ నియోగేన సంతానార్థేఽపరః స్మృతః॥''

''ప్రథమభర్త స్త్రీలకు ధర్మ్యుడు. ఆపదయందు నియోగముచే సంతానముకొఱకు రెండవవాడు ధర్మ్యుడు.'' అను భారత ప్రమాణమును బట్టియు, నియుక్తునియందు, భర్త, పతి యను వ్యవహారము ధర్మశాస్త్రమున కలదు గావున భర్త్రంతరశబ్దముచేత నియోగభర్తనే శ్రీనందనుడును తెలియజేసియుండవచ్చును. లేదా, లేఖకాదిప్రమాదముచేత 'అంతిక' శబ్దము 'అంతర' రూపమునేని దాల్చియుండవచ్చును. మనువును, ఈ ఆపద్ధర్మములయొక్క యుపసంహారమందు,

"ఏషస్త్రీ పుంసయో రుక్తో ధర్మో వో రతిసంహితః ।
అప ద్యపత్య ప్రాప్తిశ్చ దాయభాగం నిబోధత ॥"

"ఇదిగో, ప్రీతిపూర్వకమయిన స్త్రీపురుషధర్మమును మీకు చెప్పినాడను" అని యాపద్ధర్మములకు ముందు చెప్పబడిన ధర్మములను ఉపసంహరించి, "ఆపదయందు సంతానముపొందు విధానమును చెప్పినాడను" అని యాపద్ధర్మములను ముగించెను. ఇందువలన పునర్వివాహ మనుమాటను నష్టపత్ని విషయమై మనువు తలపకయుండగా నియోగమర్థము కాదని చెప్పవచ్చునా? కనుక నాశ, మరణ, క్లీబతాద్యాపదలయందు, మనువును వసిష్ఠులవారును వివాహమును నిషేధించి, నియోగమును విధించినా రని సిద్ధాంతము. ఈ యాపదలయందే నిరీక్షణకాలమును, నియోగమును, నారదులవారును విధించియున్నారు.

'నష్టేమృతే' శ్లోకార్థము.

౧. "అజ్ఞాతదోషే ణోఢా యా నిర్దోషా నాన్య మాశ్రితా ।
బంధుభి స్సా నియోక్తవ్యా నిర్బంధు స్స్వయ మాశ్రయేత్ ॥
౨. నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే చ పతితే పతౌ ।
పరిచ స్వాపత్సు నారీణాం పతి రన్యో విధీయతే ॥
౩. అష్టౌ వర్షా ణ్యుదీక్షేత బ్రాహ్మణీ ప్రోషితం పతిం ।
అప్రసూతా తు చత్వారి పరతోఽ న్యం సమాశ్రయేత్ ॥
౪. క్షత్త్రియా షట్సమా స్తిష్ఠే దప్రసూతా సమాత్రయం ।
వైశ్యా ప్రసూతా చత్వారి ద్వేవర్షే త్వితరా వసేత్ ॥
౫. న శూద్రాయాః స్మృతః కాలః ఏష ప్రోషిత యోషితాం ।
జీవతీ శ్రూయమాణేతు స్యా దేష ద్విగుణో విధిః ॥
౬. అప్రవృత్తౌ తు భూతానాం దృష్టి రేషా ప్రజాపతేః ।
అతోఽన్య గమనే స్త్రీణాం ఏష దోషో న విద్యతే॥"

౧. "ఎఱుకపడని దోషములు గలవానిచే వివాహము చేసికొనబడిన నిర్దోషయగుస్త్రీ, అన్యుని ఆశ్రయింపకయుండిన, బంధువులచే నియోగింపబడతగినది. బంధురహితయయినచో, స్వయముగానే ఆశ్రయింపవచ్చును. ౨. పతి నష్టుడను అనగా దేశాంతరగతుడును, మృతుడును, సన్న్యాసియు, నపుంసకుడును, పతితుడును, అయినచో, ఈ అయిదాపదలయందును, అన్యుడు పతిగా ఏర్పఱచబడుచున్నాడు. ౩. నష్టభర్తృకయగు బ్రాహ్మణస్త్రీ పతిని ఎనిమిదేండ్లు ఎదురుచూడవలయును, అప్రసూత నాలుగేండ్లు; వెనుక నింకొకని

వాశ్రయింపవచ్చును. ౪. క్షత్త్రియస్త్రీ ఆఱేం డ్లుండవలయును. అప్రసూత మూడేండ్లు, ప్రసూత వైశ్య నాలుగేండ్లు, అప్రసూత రెం డేండ్లు, ౫. నష్ట భర్తృకలకు చెప్పబడిన యీ కాలము శూద్రస్త్రీకి చెప్పబడలేదు. బ్రతికి యుండిన సమాచారము తెలియుచుండెనా, ఈ విధి ద్విగుణమగును. ౬. భూతప్రవృత్తి నిలిచిపోయినయెడల ఇది మనువు చెప్పినధర్మము. అటువెనుక నన్యునితో సంగమించిన, స్త్రీలకు దోషము లేదు." ఇచ్చట 'ప్రసూత' అనుటవలన 'పతౌ' గౌణముగాదు. కనుక ఫిత్వపూర్ణము ఇట్లు,

"జారేణ జనయే ద్గర్భం మృతే వ్యక్తే గతే పతౌ।
తాం త్యజేత పరే రాష్ట్రే పతితాం పాపకారిణీమ్॥" పరాశరః.

"న ధర్మబుద్ధ్యా పతిరేవ సేవితో వహ్ని ప్రవేశో న కృతో మృతే పతౌ।
వైధవ్య మాసాద్య తపో న సేవితం దేహీ నక్వచిన్ని స్తరయా త్వయా
[కృతమ్॥" గారుడపురాణము.

నిరీక్షణమున రెండేండ్లును, మూడేండ్లును, అత్యల్పకాలము గావున ఈవిధి పునర్వివాహ విధి కాకపోవుట స్పష్టము. మఱియు నిది పునర్వివాహ విధియయ్యెన, శాస్త్రాంతర విరోధమును స్వవచన విరోధమును గలుగును. ఈవిధి ప్రసూతాప్రసూతలను గూర్చినది. క్షతాక్షతలను గూర్చి చెప్పబడినది కాదు. మఱి పునస్సంస్కారము,

"సా చే దక్షతయోనిః స్యా ద్గతప్రత్యాగతాపివా।
పౌనర్భవేన భర్త్రా సా పున స్సంస్కార మర్హతి॥".

అను మనువచనమువలన అక్షతయోషలకేగాని, క్షతయోషలకు సంభవింపదు. "అక్షతా చక్షతా చైవ పునర్భూః సంస్కృతా పునః॥" "క్షతయయినను, అక్షతయైనను, మరల సంస్కరింపబడినది పునర్భువు" అను యాజ్ఞవల్క్య వచనము వలన క్షతయోషకును సంభవించు నన గూడదు. అగుసెడల—

"వేదార్థోపని బంధృత్వా త్ప్రాధాన్యం తు మనోః స్మృతం।
మన్వర్థ విపరీతా యా సా స్మృతిర్న ప్రశస్యతే॥" అపస్తంబబృహస్పతీ.

అని మనువిరోధముగల్ల స్మృతి పనికిరాదు—అనా స్మృత్యసంప్రదాయము విరోధించును. కనుక యాజ్ఞవల్క్యులవారి క్షత అనాక్షతక్షత: అట్లే నారదుల వారును తెలియజేసినారు.

"౧. పరపూర్వ స్త్రియ స్త్వన్యా స్సప్త ప్రోక్తా యథాక్రమం।
పునర్భూ స్త్రి విధా తాసాం స్వైరిణీ తు చతుర్విధా॥"

"౨. కన్యైవాక్షతయోనిర్యా పాణిగ్రహణదూషితా ।
పునర్భూః ప్రథమా ప్రోక్తా పునస్సంస్కారకర్మణా ॥
౩. దేశధర్మాన వేక్ష్య స్త్రీ గురుభిర్యా ప్రదీయతే ।
ఉత్పన్నసాహసాన్యస్మై సా ద్వితీయా ప్రకీర్తితా ॥
౪. అసత్సు దేవరేషు స్త్రీ బాంధవైర్యా ప్రదీయతే ।
సవర్ణాయ సపిండాయ సా తృతీయా ప్రకీర్తితా ॥" నారద.

౧ పరపూర్వస్త్రీలు వరుసగా ఏడుగురు. అందు పునర్భూవులు ముగ్గురు—స్వైరిణులు నలుగురు. ౨. పునస్సంస్కారము పొందిన యక్షతయోని ప్రథమ పునర్భువు. ౩. వ్యభిచరించి, దేశధర్మము ప్రకారము అన్యుని కీయబడినది ద్వితీయ పునర్భువు. ౪. దేవరులులేనియెడల సవర్ణ సపిండుల కీయబడినది తృతీయపునర్భువు. "వాగ్దత్తా శుల్కదత్తలనే దేవరునికే యిమ్మని మనువు చెప్పెను గాన అన్యుని కిచ్చినది మూడవ పునర్భువు అనియు, అది యక్షతయోని యనియు, విశదము. కనుక ద్వితీయ పునర్భువు మాత్రమే క్షతయోని. అది యనూఢ యని తల్లక్షణముచేతనే స్పష్టము. కనుక ఊఢక్షతను యాజ్ఞవల్క్యులవారు చెప్పలేదు. అనూఢక్షతయందు పునస్సంస్కృతా శబ్ద మన్వయింప దని యాక్షేపింప గూడదు. ఊఢాక్షతలకొఱకై ప్రవర్తించిన పునశ్శబ్దము అనూఢక్షత విషయమై మందోపయోగ మని తెలియవలయును. ఇట్లే కలి,

"సర్వవర్ణేషు తుల్యాసు పత్నీష్వక్షతయోనిషు ।
ఆనులోమ్యేన సంభూతా జాత్యా జ్ఞేయా స్తయైవ తే॥"

ఇత్యాది మనువచనములయందును గనుపట్టుచున్నది. ఇచ్చట ఆనులోమ్యేన యను పదము ఈశ్లోకవాక్యముతో వ్యాకరణ సంబంధము గలిగియున్నను అర్థసంబంధములేక దాని తరువాతి శ్లోకముతో నన్వయించుచున్నది. అక్షతా క్షతా యను విభాగముచేతనే ఇరువురును ఊఢలుగారని స్పష్టపడియున్నది. అయినయెడల ఊఢాశబ్దమే చాలునుగదా. విజ్ఞాన యతీంద్రులును ఇట్లే వివరించినారు.

కనుక క్షతోఢకు పునర్వివాహము లేనందువలన 'నష్టేమృతే' వివాహపరము అను వ్యాఖ్యానమునకు శాస్త్రాంతర విరోధము స్పష్టముగా నేర్పడియున్నది.

మరల నారదస్మృతి.

౧. "స్త్రీ ప్రసూ తాప్రసూతా వా పత్యా వేవతు జీవతి।
కామాత్సమాశ్ర యే దన్యం ప్రథమా స్వైరిణీతు సా॥

౨. కౌమారం పతి ముత్సృజ్య యా త్వన్యం పురుషం శ్రితా।
పునః పత్యు ర్గృహం యాయా త్సా ద్వితీయా ప్రకీర్తితా॥

౩. మృతే భర్తరి తు ప్రాప్తాన్ దేవరాదీ నపాస్య యా।
కామాత్స మాశ్రయే దన్యం సా తృతీయా ప్రకీర్తితా॥

౪. ప్రాప్తాదేశా ద్ధనక్రీతా క్షుత్పిపాసాతురా తు యా।
త వాహ మి త్యుపగతా సా చతుర్థీ ప్రకీర్తితా॥" నారదః.

౧. "ప్రసూతయయినను, అప్రసూతయయినను, భర్త జీవించి యుండగా కామముచే నన్యుని ఆశ్రయించినది ప్రథమస్వైరిణి.

౨. ప్రథమభర్తను వదలి యన్యునాశ్రయించి మరల ప్రథమభర్తగృహమునకు వచ్చినది రెండవస్వైరిణి. ౩. దేవరాదులనుమాని యన్యునాశ్రయించిన విధవ మూడవస్వైరిణి. ౪. క్షుత్పీడిత యయివచ్చి యాశ్రయించినది నాలుగవ స్వైరిణి" స్వైరిణులకు సంస్కారము లేదు.

"అక్షతా చ క్షతా చైవ పునర్భూ స్సంస్కృతా పునః।
స్వైరిణీ యాపతిం హిత్వా సవర్ణం కామతః శ్రితా॥" యాజ్ఞవల్క్యః.

అని యాజ్ఞవల్క్యులవారు పునస్సంస్కృతనుండి స్వైరిణిని వ్యావర్తించినారు. "అజ్ఞాతదోషేణ" యను శ్లోకముచేత వివాహమే విధింపబడినయెడల అట్లు వివాహమాడిన స్త్రీలలో అక్షతలు పునర్భువులును, పరపూర్వలెల ఏడుగురేగావున, క్షతలు స్వైరిణులును అగుదురు. స్వైరిణులకు వివాహము లేదని చూపబడెనుగదా. అప్పటికి క్షతలకు 'నష్టే' యను వచనముచే వివాహమును, తక్కిన వచనములచే తన్నిషేధమును అని ప్రబల విరోధము సంభవించును. ఇదియే వివాహపరమయిన యర్థమునకు స్వవచన విరోధము. మఱియు, "అతోన్యగతు నే స్త్రీణా మేష దోషో న విద్యతే" యనుటచే, ఈ పరపూర్వలందఱును నిర్దోషలు కావలయును. కనుక ఇదియే వివాహ విధియయ్యెను. పునస్సంస్కృత అనగా అక్షతయోని మాత్రము నిర్దోషయను ప్రతిపక్షుల స్వమనీషా క్రాంతమగు సిద్ధాంతము నిర్మూలము.

(1) ఇచట పునర్భూసంజ్ఞయే కలుగ దని ప్రతిపక్షులనవచ్చును.

" మృతే భర్తరి యా నారీ త్యక్త్వ త్యథ తం స్వయం।
సవర్ణా జ్జన యే ద్గర్భం భర్తుః పౌనర్భవం సుతమ్॥" బ్రహ్మపురాణమ్.

యా పత్యా వా పరిత్యక్తా విధవా వా స్వ యేచ్ఛయా।
ఉత్పాదయే త్పునర్భూత్వా స పౌనర్భవ ఉచ్యతే॥" మనుః.

"స్వేచ్ఛచే విధవయు, త్యక్తయు, త్యజించినదియు, సవర్ణుని చేరి కనిన, ఆ సుతుడు పౌనర్భవు డనబడును."

" యా వా క్లీబం పతిత మున్మత్తం వా పతి ముత్సృజ్య।
అన్యంపతిం విందతే మృతే వా సా పునర్భూ ర్భవతి॥" వసిష్ఠః.

క్లీబం విహాయ పతితం యా పున ర్లభతే పతిం।
తస్యాం పౌనర్భవో జాతో వక్త ముత్పాద కస్య సః॥" కాత్యాయనః.

మృతక్లీబ పతితుల భార్యలు, అన్యపతిని గ్రహించిన పునర్భువు లగుదురు.

" అక్షతా భూయ స్సంస్కృతా పునర్భూః।
భూయ స్త్వసంస్కృతాపి పరపూర్వా॥" విష్ణుః.

నారద స్మృతియందే అక్షతకు పునర్భూసంజ్ఞ చెప్పబడెను గదా. "పునస్సంస్కారమును పొందిన యక్షత పునర్భూ వనబడును. పునస్సంస్కారము లేని పరపూర్వయు పునర్భువు" అని విష్ణుస్మృతి చెప్పుచున్నది. కనుక పునర్భూ శబ్దమునకు రెండర్థములు. ఏడుగురు పరపూర్వలు ఒకయర్థము. ముగ్గురుమాత్రము ఒకయర్థము. అట్లే పౌనర్భవశబ్దమునకును రెండర్థములు తెలియవలయు. కనుక నిచ్చట ఆసంజ్ఞలు తప్పవు. ఈపునర్భువు లందఱకును పౌనర్భవు లందఱకును ఆశౌచము సమానము.

" అనారసేషు పుత్రేషు జాతేషు చ మృతేషుచ।
పరపూర్వాసు భార్యాసు పుత్రేషు కృతకేషుచ।
భర్తృపిత్రో స్త్రిరాత్రం స్యా దేకాహ స్తు సపిండత॥" హారీతః.

" సూతకే మృతకే చైవ త్రిరాత్రం పరపూర్వయోః।
ఏకాహ స్తు సపిండానాం త్రిరాత్రం యత్ర వై పునః॥" మరీచిః.

"పరపూర్వలు ఇరువురును కనినను చచ్చినను తత్పుత్రులు చచ్చినను భర్తకును తండ్రికిని త్రిరాత్రము ఆశౌచము. సపిండులకేకరాత్రము."

సకల మహర్షులును ద్వాదశపుత్రులలో ఒకపౌనర్భవునే చెప్పియున్నారు.

"ఔరసః క్షేత్రజ శ్చైవ పుత్రికాపుత్ర ఏవచ।
కానీన శ్చ సహోఢ శ్చ గూఢోత్పన్న స్తథైవచ।
పౌనర్భవో ఽపవిద్ధశ్చ లబ్ధః క్రీతః కృత స్తథా।
స్వయం చోపగతః పుత్రా ద్వాదశైత ఉదాహృతాః।
ఏషాం ష డ్బంధుదాయాదాః ష డదాయాదబాంధవాః।
పూర్వః పూర్వః స్మృతః శ్రేయాన్ జఘన్యో యో య ఉత్తరః।
జ్యాయసో జ్యాయసో లాభే కనీయాన్ రిక్థ మర్హతి॥" నారదః.

ఇందువలన పౌనర్భవుడు అదాయాదుడు అధముడును నని నారదులవారే చెప్పినారుగదా. అక్షత పునస్సంస్కృతయే పునర్భువని నారదులవారే నిర్వచించినారు. కనుక అదాయాదుడును అధముడును అగునితడు అక్షతపునర్భూపుత్రుడుగాక యెట్లుతప్పును. ఇతడే స్వైరిణీ పుత్రుడైన, పునస్సంస్కృతా సుతుడు బంధువైనను గాడు గదా. కనుక క్షత నింద్య అక్షత యనింద్య అనువ్యవస్థ నిర్మూలము. పునర్భువెల్ల నింద్య యని సిద్ధాంతము.

విధవయయిన నదుష్ట అన్య దుష్ట యని యొక వ్యవస్థ కల్పింతురు. అదియు శాస్త్రవిరుద్ధము.

"ఉత్సృజ్యాపి హిమా మార్య ప్రాప్స్యస్య న్యా మపి స్త్రియం।
తతః ప్రతిష్ఠితో ధర్మో భవిష్యతి పున స్తవ॥
న చా ప్యధర్మః కల్యాణ బహుపత్నీకతా నృణాం।
స్త్రీణా మధర్మః సుమహాన్ భర్తుః పూర్వస్య లంఘనమ్॥" భారతః.

బకాసురుని కాహారముగా పోదలచిన బ్రాహ్మణునిగూర్చి అతనిభార్య చెప్పువచన మిది. "నేను పోయిన నీకు మఱియొకభార్య వచ్చును. అంతట నీకు మరల ధర్మము ఏర్పఱుపబడును. బహుభార్యలను గైకొనుట పురుషులకధర్మముగాదు, స్త్రీలకయిననో ప్రథమభర్తను దాటుట మహాత్తరమయిన పాతకము." శాస్త్రమిట్లు చెప్పుచుండగా విధవపునర్భువు అదుష్టయనుట కన్న అజ్ఞానమేమున్నది. కనుక పునస్సంస్కృత యెల్ల పునర్భువే యనియు, పునర్భువెల్ల దుష్టయనియు, పౌనర్భవుడెల్ల అదాయాదుడును, అధముడును, అనియు నారదస్మృతిచేతనే సిద్ధాంతీకరింపబడినది. కనుక 'నష్టేమృతే' పునర్వివాహ విధాయకమయిన, "అతోఽన్య గమనే స్త్రీణాం, ఏష దోషో న విద్యతే" యనువచనమునకు ప్రబలవిరోధములు స్పష్టములు.

అంగిరసస్మృతి.

పునర్భూపత్యాదుల ప్రాయశ్చిత్తము.

"వివాహితాం చ విధవాం మహామోహేన వంచకైః ।
దత్తాం వివాహ్య తజ్జ్ఞాత్వా సద్యశ్చండాలతాం వ్రజేత్ ॥"

"వివాహమైన విధవను మహామూఢ్యముచేత వంచకులచేత మరల దానము చేయబడిన దానిని, మరల వివాహము చేసికొనినవాడు తత్క్షణమే చండాలుడగును." ఇచ్చట "మహామోహేన" యనుటచే పునర్వివాహము స్త్రీకిచేయుట మహామూఢ్య మనియు, "వంచకైః" అనుటచే పునర్వివాహము శాస్త్రీయ మనుట వంచనయనియు, విధవావివాహము నిషిద్ధతమమని సకలజనవిదితముగావున వంచనచేయనియెడల అనగా వితంతువును కన్యనుగా తెలియచేయనియెడల ఎవడును వివాహమాడడనియు, స్పష్టపడుచున్నది. "తజ్జ్ఞాత్వా" "దానిని తెలిసికొని" అనునది పైకి అన్వయించుచున్నది.

"తద్దోషశమనార్థైవం పూర్వవత్తు సమాచరేత్ ।"

"అది యెఱిగి ఆదోషము శమించుటకు అనగా ఆ చండాలత్వము పోవుటకు విధవను వివాహమాడి నందులకు చెప్పబడినప్రాయశ్చిత్తమును చేసికొనవలయును.

"ద్విగుణం నిఖిలం కృత్యం సముస్నేయం విచక్షణైః ॥"

"ఆప్రాయశ్చిత్తమును సమస్తమును విధవను వివాహముచేసికొనినవాడు ద్విగుణముగా చేసికొనవలయును" ఇట్లు అంగిరసస్మృతి చెప్పుచున్నది. ఆప్రాయశ్చిత్తము లెట్టివో మఱియొక్కచోట ఈగ్రంథమందు ఉదాహరింపబడినవి. ఇచ్చట "దత్తామ్" అనుటచే, స్వేచ్ఛచే మరల వివాహమాడిన విధవ దుష్టయనియు, పెద్దలచే ఈయబడి వివాహమాడినవిధవ యదుష్టయనియు, పూర్వపక్షులు చేసినకల్పన కేవలము కుయుక్తి యని స్పష్టపడుచున్నది. ఇందువలన సధవను వివాహమాడుటకన్న విధవను వివాహమాడుట రెండింతలు పాతకమనియు అందువలన చండాలత్వము గలుగుననియు స్పష్టపడినది. కనుక 'నష్టే మృతే' యను శ్లోకము విధవావివాహవిధాయకము గాదు. కనుక సధవా పునర్వివాహ విధాయకమునుం గాదు. కనుక సధవా పునర్వివాహ నిషేధములకును అపవాదము లేదు. సధవా పునర్వివాహమును అంగిరసస్మృతి నిషేధించుచున్నది. ఎట్లనిన,

"పునర్వివాహితా మూఢైః పితృభ్రాతృముఖైః ఖలైః ।
యది సా తే ఖలాః సర్వే స్యుర్వై నిరయగామినః ॥"

"పునర్వివాహితా సాతు మహారౌరవభాగినీ।
తత్పతిః పితృభిస్సార్థం కాలసూత్రగతో భవేత్॥
దాతాచాంగారశయన నామకం ప్రతిపద్యతే।
తద్దోషశమనాయాథ ప్రాయశ్చిత్తమిదం పరమ్॥"

స్త్రీకి పునర్వివాహము చేసిన తండ్రి, అన్న, మొదలగు వారలు నరకమున గూలుదురు. ఆస్త్రీ మహారౌరవ మను నరకమున బడును. దానిభర్త వాని పితృదేవతలతోగూడ నరకమున గూలును. దాత అంగారశయనము అనగా నిప్పుశయ్య అనునరకమున గూలును. అటుపైన,

"సాచేద్భర్తృద్వయం త్యక్త్వా సేతుస్నానసహస్రకం।
కృత్వాచ యావకాహారా వర్షమాత్రేణ శుధ్యతి॥
యద్యపుత్రా, పుత్రిణీ చేత్పతేదేవాసు తైస్సహ।
సా వై పుత్రైస్తు తద్భూతైశ్చండాలత్వం భజేత వై॥"

"ఆమె యిద్దఱుభర్తలను విడిచి ప్రాయశ్చిత్తము చేసికొనిన, అపుత్రయైన, శుద్ధురాలగును. దానివలన పుత్రులుగలిగిన, వారితోగూడ చండాలియై యుండవలసినది." ఇందువలన, పునర్వివాహము చేసికొనిన విధవయు, విధవాపతియు, తత్పుత్రులును, అట్టిసధవయు, ద్వితీయపతియు, తత్పుత్రులును అందఱును చండాలు రని నిశ్చయముగదా. ఇచ్చట విధింపబడిన ప్రాయశ్చిత్తములయందు గాయత్ర్యాది మంత్రజపము విధింపబడి యుండుటచే, ఈనిషేధము ఉత్తమజాతుల వారికి చెప్పబడినది. అందువలన, 'నష్టేమృతే' అనువిధి బ్రాహ్మణక్షత్రియాది జాతులకు విధింపబడియుండుటచే అది పునర్వివాహ విధి కాదని సిద్ధాంతము. ఇందువలన,

"మాతుర్వైకా ద్విపితృకా భ్రాతరా వన్యగోత్రజా।
ఏకాహం సూతకే తత్ర త్రిరాత్రం మృతకే తయోః॥" మరీచిః.

ఇట్లు, ఒక్కతల్లికే యిద్దఱు తండ్రులవలన పుట్టిన అన్నదమ్ముల యాశౌచము మొదలగునవి ఏజాతులకు ఈనిషేధములు పట్టవో వారికే చెప్పబడిన వని తెలియగవలయును. పౌనర్భవునికి అదాయాదతను అధమతను విధించుటచే నారదస్మృతియే పునర్భవమును నిషేధించుచుండగా అస్మృతిలోనుండి యని—

"ఉద్వాహితాపి యా కన్యా న చేత్సంప్రాప్తమైథునా।
పునస్సంస్కారమర్హేత యథా కన్యా తథైవ సా॥"

"వివాహితరైయునను పురుష సంగమము పొందని స్త్రీ కన్య యెట్లో అట్లే పునస్సంస్కారము పొందవచ్చును" అనుశ్లోకము నుదాహరించి దానివలన పునర్వివాహమును ప్రతిపక్షులు సాధింప జూచుచున్నారు. ఈశ్లోకము నారదస్మృతియొక్క ప్రతులలోలేదు. కనుక దీనిప్రకరణము తెలియరాదు. ప్రతిపక్షులును ఈవిషయమందు మౌన మవలంబించియున్నారు. కనుక ఏసమయములయందు ఈపునస్సంస్కారమో తెలియదు. కనుక వివాహమైనది మొదలుకొని భర్తమీద భర్తగా, దొల్లదోపుడుగా, నిత్యకల్యాణము పచ్చతోరణముగా, అక్షతయోనిరైయిన భాగ్యశాలినికి ఇంటినిండ కోళ్లు కోకళ్లుంబోలె భర్తలుపడి దొరలుచుండవలయునా ? లేక నష్టాది పంచాపదలయందా యీపునర్వివాహము ? ఆపంచాపదలయందు కాదు. ఎందుచేతననగా ఆయాపదలు ప్రమాతలకును అప్రమాతలకును చెప్పబడినవి. 'నష్టేమృతే'యను శ్లోకము నుదాహరించి నారదస్మృతి ప్రమాతలకు అప్రమాతలకు పునర్వివాహమును విధించిన దని వాదించుచున్నవారే ఉద్వాహితాపియను శ్లోకము నుదాహరించి నారదస్మృతి యక్షతయోనులకు మాత్రమే పునర్వివాహమును విధించుచున్న దని వాదించుట మిక్కిలి యాశ్చర్యకర మయియున్నది. అక్షతయోనులకే మరణాద్యాపదలయందు ఈవివాహము చెప్పబడిన దనుటకు ఏయాపద యందైనను పునర్భవము పాపిష్ఠ మని నారదస్మృతిచేతనే గదా సిద్ధాంతింపబడినది. ఈశ్లోకమందు యథాకన్యా తథైవ యనుటచే నిర్దుష్టమయిన వివాహము చెప్పబడినది. కనుక ఈశ్లోకమందలి పునస్సంస్కారము యథావిధిగా జరిగిన ప్రథమ వివాహము కలదానిది గాదు.

ఈశ్లోకము శాతాతపస్మృతియందు.—

"వర శ్చేత్కులశీలాభ్యాం న యుజ్యేత కథంచన ।
న మంత్రాః కారణం తత్ర న చ కన్యానృతం భవేత్ ॥
సమాచ్ఛిద్య తు తాం కన్యాం బలా దక్షతయోనికాం ।
పునర్గుణవతే దద్యా దితి శాతాతపో బ్రవీత్ ॥"

"తక్కువ జాతివాడు ఎక్కువజాతికన్యను వివాహము చేసికొనినయెడల నప్పుడు మంత్రప్రవృత్తిలేదుగాన సంగమము జరుగకముందు ఆకన్య నన్యునికీయవలయును" అను నీశ్లోకములకు వెంబడిదిగానున్నది. కనుక నీశ్లోకము హీనోఢా విషయము. కనుక నిది ప్రతిపక్షులు కోరుచున్న విధవా వివాహమును సాధింప నేరదు.—అగ్ని పురాణమున,

"నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే చ పతితే పతౌ ।
పంచ స్వాపత్సు నారీణాం పతి రన్యో విధీయతే ॥
మృతే తు దేవరే దేయా తదభావే యథేచ్ఛయా ।"

"విధవను దేవరునికీయ వలయును. దేవరుడు లేకపోయిన యథేచ్ఛగాను" అని వివాహ ప్రకరణమున చెప్పబడియున్నది. అగ్నిపురాణమునందే దాయవిభాగమందు,

"ఔరసో ధర్మపత్నీజః, తత్సమః పుత్రికాసుతః ।
క్షేత్రజః క్షేత్రజాతస్తు, సగోత్రే ణేతరేణవా ।
గృహే ప్రచ్ఛన్న ఉత్పన్నో గూఢజ స్తు సుతః స్మృతః ।
కానీనః కన్యకాజాతో మాతామహసుత శ్చ సః ।
క్షతాయా మక్షతాయాం వా జాతః పౌనర్భవః సుతః ।
దద్యా న్మాతా పితా వాయం స పుత్రో దత్తకో భవేత్ ।
క్రీత శ్చ తాభ్యాం విక్రీతః, కృత్రిమః స్యా దతో న్యథా ।
దత్తాత్మాతు స్వయందత్తో, గర్భేవిన్న స్సహోఢజః ।
ఉత్సృష్టో గృహ్యతే యస్తు సోపవిద్ధో భవే త్సుతః ।
పిండదోంశహర శ్చైషాం పూర్వాభావే పరః పరః ।
సజాతీయే ష్వయం ప్రోక్త స్తనయేషు మయా విధిః ॥" అగ్నిపు.

అని పునర్భూసుతుడు అదాయాదుడు అపిండదుడు అని చెప్పబడియున్నది.

ఆశౌచమున,

"అనౌరసేషు పుత్రేషు భార్యా స్వన్యగతాసు చ ।
పరపూర్వాసు భార్యాసు త్రిరాత్రా చ్ఛుద్ధి రిష్యతే ।
వృథాసంకర జాతానాం ప్రవ్రజ్యాసు చ తిష్ఠతామ్ ।
ఆత్మన స్త్యాగినాం చైవ నివర్తే తోదకక్రియాః ॥" అగ్నిపు.

"అనౌరసపుత్రులకొఱకయిన యాశౌచమును చెప్పుచున్నాను. అనౌరస పుత్రులకొఱకును, అన్యుల నాశ్రయించిన భార్యలకొఱకును పరపూర్వ భార్యలకొఱకును, త్రిరాత్ర మాశౌచము. వృథా సంకరమువలన బుట్టినవారికిని, సన్న్యాసులకును, ఆత్మహంతలకును, ఉదకక్రియలు మానవలయును." పౌనర్భవాదులు సంకరు లని "అవేద్యా వేదనేన చ" యను వచనముచే స్పష్టము. విధవలు అవేద్య లని "అజ్ఞానేనద్విజో యస్తు" అనుటచే స్పష్టము. వీరలకు ఉదకక్రియలు లేవని యగ్నిపురాణము చెప్పుచున్నది. కనుక 'నష్టేమృతే' యను వచనము వివాహ విధాయకము గాదు. "దేవరే దేయా తదభావే యథేచ్ఛయా" అనుటచే దేవరుని కిచ్చినను దేవరుడు లేనియెడల నన్యుని కిచ్చినను ధర్మభేదము లేదు. ఇది వివాహమయిన "యస్యా మ్రియేత" యనుటచే దేవరుని కిచ్చిన నియోగమును, "అసత్సు దేవరేషు" అనుటచే అన్యుని

కిచ్చిన పునర్భువము నగును. నియోగ పునర్భువములు వేఱువేఱు ధర్మములు. కనుక 'నష్టే' వివాహవిధిగాదు. ఇది నియోగమయిన దేవరునికిచ్చినను దేవరుడు లేనియెడల అన్యుని కిచ్చినను "దేవరాద్వా సపిండాద్వా" "సమానోదకజన్మ" అను ప్రమాణములచే ధర్మభేదము లేదు. ఇచ్చట నభేదము చెప్పబడినది. కనుక నిది నియోగవిధి యని యెఱుంగవలయును.

"క్షేత్రజః క్షేత్రజాతస్తు సగోత్రేణేతరేణవా ।
పతితస్తత్సుతః క్లీబః పంగురున్మత్తకో జడః ।
అంధోఽచికిత్స్యరోగార్తా భర్తవ్యాస్తు నిరంశకాః ।
ఔరసాః క్షేత్రజాస్త్వేషాం నిర్దోషా భాగహారిణః॥" అగ్నిపురాణము.

సగోత్రుని వలననైనను ఇతరుని వలననైనను పుట్టినవాడు అను నర్థము 'దేవరే' 'తదభావే యథేచ్ఛయా' అను పదములచేత చెప్పబడినది. పతితాదులు క్లీబాది శబ్దములచేత చెప్పబడిరి. పతితక్లీబాదుల భార్యలకు నియోగ మని 'ఏషాం క్షేత్రజాః' అనుపదములు చెప్పుచున్నవి. కనుక 'నష్టే మృతే' 'దేవరే దేయా' అనువచనములు నియోగ విధాయకములని సులభముగా తెలియుచున్నది. దేయా శబ్దము నియోగమును బాధింపదు. నియోగమున నీ ధాతువు కలదు. బలిరాజుభార్య దీర్ఘతమునినియోద్ధకు నియోగము ప్రకారము తాను పోక దాసిని పంపెను. ఆవిషయమును దీర్ఘతముడు బలితో,

"అంధం వృద్ధం చ మాం జ్ఞాత్వా సుదేష్ణా మహిషీ తవ ।
అవమేనే దదౌ మూఢా శూద్రాం ధాత్రేయికాం మమ॥"

నాకు దాసిని 'దదౌ' అని భారతమునను,

"అంధం వృద్ధం చ మాం దృష్ట్వా సుదేష్ణా మహిషీ తవ ।
ప్రాహిణో దేవమానస్మే శూద్రాం ధాత్రేయికాం నృప॥"

నాకు దాసిని 'ప్రాహిణోత్' 'పంపెను' అని మత్స్యపురాణమునను చెప్పెను.

ఇటు 'దా' ధాతువునకు నియోగమందు వ్యవహారము కలదు. మఱియు,

"స్వకీయా పరకీయా చ పునర్భూ రితి కౌశికాః ।" అగ్ని పు.

"కౌశికుల మతమున స్వస్త్రీ పరస్త్రీ పునర్భువు అని నాయికలు ముగ్గురు" అని అగ్నిపురాణమునందే యుండుటచేత పునర్భువు స్వస్త్రీ కాదనియు, ఉంచుకొనబడిన పరస్త్రీయనియు నిశ్చయము. కనుక విధవావివాహస్వరూపము విధవనుంచుకొనుటకన్న నన్యముగాదు. విధవావివాహము

పరభార్యాపహారణముకన్న వేఱుగాదు. వివాహము స్త్రీకి ఉపనయన మగుటచే దానికి ఆవృత్తి నిష్ఫలము గాన, చేసినను అకృతము గాన, పునర్భవము పరభార్యాపహారణమునకన్న అన్యము గాదు. కనుకనే వేనుడు కల్పించిన యీధర్మమును పరభార్యాపహారణ మని మహర్షులు చెప్పియున్నారు.

"సునీథా నామ త స్యాసీత్ వేనో నామ సుతః పురా।
అధర్మనిరతః కామీ బలవాన్ వసుధాధిపః।
లోకేఽప్యధర్మకృ జ్జాతః పరభార్యాపహారకః।
మమంథు ర్బ్రాహ్మణా స్తస్య బలా ద్దేహ మకల్మషాః॥" కూర్మపురాణము.

"వేనుడను రాజు సునీథకుమారుడు అధార్మికుడు కాముకుడు బలవంతుడు లోకమున నధర్మమును కల్పించినాడు పరభార్యాపహారకుడు. పాపనులైన బ్రాహ్మణులు అతనిశరీరమును బలత్కారమున మథించినారు." వ్యభిచార మపహారణము గాదు గావున పునర్వివాహము అపహారణమునకన్న నన్యము గాదని యిందువలన స్పష్టము.

పూ॥ పూర్వభర్తకు స్వామ్యము లేదు గనుక పునర్వివాహము అపహారణము గాదు.

ఉ॥ "మంగళార్థం స్వస్త్యయనం యజ్ఞ శ్చా సాం ప్రజాపతేః।
ప్రయుజ్యతే వివాహేషు ప్రదానం స్వామ్య కారణమ్॥" మనుః.

ప్రదానమువలన భర్తకు స్వామ్యము కలుగును.

పూ॥ ఆస్వామ్యము పరిత్యాగముచే నశించును.

ఉ॥ "న నిష్క్రయవిసర్గాభ్యాం భర్తు ర్భార్యా విముచ్యతే।
ఏవం ధర్మం విజానీమః ప్రాక్ప్రజాపతినిర్మితమ్॥" మనుః.

"విక్రయముచేతను పరిత్యాగముచేతను భార్యాభర్తృసంబంధము వదలదు. ఇది పూర్వము ప్రజాపతి నిర్మించిన ధర్మము." వదలినదానిని మరల యేలుకూడ దని దీనితరువాతి శ్లోకము.

"సకృదంశో నిపతతి సకృ త్కన్యా ప్రదీయతే।
సకృ దాహ దదా నీతి త్రీణ్యేతాని సతాం సకృత్॥"

పూ॥ భర్తయే యిచ్చిన స్వామ్యము నశించును.

ఉ॥ తన్న షేధమే "సకృత్కన్యా ప్రదీయతే." విక్రయత్యాగదానములచే స్వామ్యము నశింపదని మనువ్యాఖ్యానము. మఱియు,

"స్వకుటుంబావిరోధేన దేయం దారసుతాదృతే।" యాజ్ఞవల్క్యః.

"అన్వాహితం యాచితకం ఆధి స్సాధారణం చ యత్ ।
నిక్షేపః పుత్రదారాశ్చ సర్వస్వం చాన్వయే సతి ।
ఆప త్స్వపిహి కష్టాసు వర్తమానేన దేహినా ।
అదేయా న్యాహు రాచార్యాః యచ్చాన్యస్మై ప్రతిశ్రుతమ్॥" నారదః.

"పుత్రులను భార్యను కష్టములైన యాపదల యందున్నవాడైనను ఇయ్యగూడదు."

పూ॥ స్వామ్యము మరణముచే నశించును.

ఉ॥ "శ్రుతి ర్హి శ్రూయతే పుణ్యా బ్రాహ్మణానాం యశస్వినామ్ ।
ఇహలోకే చ పితృభి ర్యా స్త్రీ యస్య మహామతే ॥
అద్భి ర్దత్తా స్వధర్మేణ ప్రేత్యభావేపి తస్య సా ।
ప్రేత్యభావేపి కల్యాణః సంగమో మే సహ త్వయా॥" రామాయణము.

"యశస్వులైన బ్రాహ్మణులవలన ఇట్లని వేదము వినబడుచున్నది. ఈలోకమున తల్లిదండ్రులచే ఏస్త్రీ ఎవనికి స్వధర్మముప్రకారము ఉదకపూర్వకముగా దానము చేయబడుచున్నదో, ఆస్త్రీ మరణము పొందినను అతనిదే కనుక ఓమహానుభావుడా, మరణము పొందినను నీతోడ నాకు శుభమయిన సంగమము కలుగును" అని శ్రీరాములవారితో సీత చెప్పుచున్నది.

పూ॥ అన్యులకు దానాధికారము కలదు.

"పితా దద్యా త్స్వయం కన్యాం భ్రాతా వానుమతే పితుః ।
మాతామహో మాతుల శ్చ సకుల్యో బాంధవ స్తథా ॥
మాతా త్వభావే సర్వేషాం ప్రకృతౌ యది వర్తతే ।
తస్యా మప్రకృతిస్థాయాం కన్యాం దద్యు స్స్వజాతయః ॥" నారదః.

ఉ॥ ఇది ప్రథమవివాహపర మని కన్యాశబ్దము ప్రమాణము.

పూ॥ అక్షతయోనియొక్క దానమునకు విశేషవిధులు గలవు.

"స తు య ద్యన్యజాతీయః పతితః క్లీబ ఏవ వా ।
వికర్మస్థ స్సగోత్రో వా దాసో దీర్ఘామయోఽపి వా ॥
ఊఢాపి దేయా సాన్యస్మై సప్రావరణ భూషణా॥" కాత్యాయనః.

"వరుడు అన్యజాతీయుడు, క్లీబుడు, సగోత్రుడు, అయినయెడల ఊఢ యయినను దానిని అన్యుని కీయవలయును."

ఊ॥ అట్టివాని కీయఁగూడ దనియు, మంత్రసంస్కార రహిత యయిన అన్యుని కీయవలయు ననియు దీని యభిప్రాయము. మంత్రసంస్కార రహిత యందును ఊఢాశబ్దవ్యవహారము కలదు.

"కులశీలవిహీనస్య షండాదిపతితస్య చ।
అపస్మారివికర్మస్థ రోగిణాం వేషధారిణాం।
దత్తా మపి హరేత్కన్యాం సగోత్రోఢాం తథైవ చ।
మంత్రసంస్కారరహితా దేయాఽన్యస్మై వరాయతు॥" కాశ్యపః.

ఇంతయే కాక ఆకాశ్యపవచనమును ఆకాత్యాయనవచనమును సమార్థకములు. ఇందువలన మంత్రసంస్కారరహితకే గాని పునర్దానము లేదు. మఱియు,

"క్లీబం విహాయ పతితం యా పునర్లభతే పతిం।
తస్యాం పౌనర్భవో జాతో వ్యక్త ముత్పాదకస్య సః॥" కాత్యాయనః.

"క్లీబుని పతితుని వదలి యన్యుని గ్రహించినదానిసుతుడు పౌనర్భవుడు, వాడు పుట్టించినవానికి చెందును" అని పునర్భూత్వమును కాత్యాయనుల వారే చెప్పినారు. చెప్పి,

"ఉత్పన్నే త్వౌరసే పుత్రే చతుర్థాంశహరాః సుతాః।
సవర్ణా అసవర్ణాస్తు గ్రాసాచ్ఛాదనభాజనాః॥" కాత్యాయనః.

అని దాయచుందలి హైన్యమునుకూడ చెప్పినారు. కనుక "ఊఢాపి దేయా" యనువిధి మంత్రసంస్కార రహితకే యని స్పష్టము. హీనోఢకు శాతాతప వచనము కలదు. మంత్రసంస్కార రహితయైన బలాత్కృతయయినను దానమున కర్హ యగును.

"బలాచ్చేత్ప్రహృతా కన్యా మంత్రైర్యది న సంస్కృతా।
అన్యస్మై విధివద్దేయా యథాకన్యా తథైవ సా॥" వసిష్ఠః.

బలాత్కారమున దోషము లేదని యగ్నిపురాణము చెప్పుచున్నది.

"న స్త్రీ దుష్యతి జారేణ న విప్రో వేదకర్మణా।
బలాత్కారోపభుక్తా చేద్వైరిహస్తగతాపివా॥" అగ్ని పు.

కనుక ఎవరికిని పునర్దానాధికారము లేదు. కనుక వదలినను, అమ్మినను, ఇచ్చినను, చచ్చినను, స్వామ్యము నశింపదు. కనుకనే పూర్వభర్తకుం గూడ త్రిరాత్ర మాశౌచము. కనుకనే స్త్రీనాశ గాదని యగ్నిపురాణము. కనుకనే యప

హారణ మని కార్యము. వివాహముకొఱకు తపస్సు చేయుచున్న యీప్రతి పత్నులకు వివాహస్వరూపమే తెలియలేదు. స్వామ్యము లేదట, సంస్కారము ఇహలోకముకొఱకట. 'సంస్కారము పతిలోకము కొఱకు' అని వారు ఎఱుగరు. వారికి అన్యభర్త కావలయును గాని పతిలోకము వలదు. కనుక వివాహ సంస్కారముయొక్క ప్రయోజనము నెఱిగినవారు దానిని మరల కోరరు. దాని కావృత్తి చేసినను అకృతముగాన పునర్భవము పరభార్యాపహరణమున కన్న వేఱుగాదు. ఇట్లే నారదులవారు వ్యవహారపటలము తృతీయాధ్యాయములో తెలియఁజేసినారు.

"౧ దారమూలాః క్రియాః సర్వాః వర్ణానా మానుపూర్వశః।
యో యస్య హరతే దారాన్ స తస్య హరతే ధనమ్॥
౨. అధనస్య హ్యపుత్రస్య మృత స్యోపైతి యః స్త్రియమ్।
ఋణం వోఢుః స భజతే సైవ తస్యధనం స్మృతమ్॥
3. ధని స్త్రీ హారి పుత్రాణాం ఋణభాగ్యో ధనం హరేత్।
పుత్రోఽసతోః స్త్రీ ధనినోః స్త్రీహారీ ధనిపుత్రయోః॥
౪. అంతిమా స్వైరిణీనాంయా ఉత్తమా చ పునర్భువామ్।
తయోః ఋణం పతికృతం దద్యా ద్యస్తు తదాశ్రితః॥" నారదః.

"౧. సకలక్రియలకును భార్యమూలము కనుక భార్యను హరించుట ధనము హరించుటయే. ౨. ధనహీనుడు పుత్రహీనుడు అగుమృతునిభార్యను హరించినవాడు వివాహమాడినవానియొక్క ఋణమును తీర్పవలయును. ఏల యనగా భార్యయే యతని ధనమని శాస్త్రము చెప్పుచున్నది. 3. ధనహారి, స్త్రీహారి, పుత్రుడు, వీరలలో ధనహారి ఋణబాధ్యుడు, స్త్రీహారియు ధనహారియు లేనియెడల పుత్రుడు ఋణబాధ్యుడు, ధని పుత్రులు లేనియెడల స్త్రీహారి ఋణబాధ్యుడు. ౪. స్వైరిణులయం దంతిమను పునర్భువులం దుత్తమను గైకొనినవాడు వారి భర్తచేసిన ఋణమును తీర్పవలయును. ఈయర్థమును సంగ్రహముగా,

"రిక్థగ్రాహీ ఋణం దాప్యో యోషిద్గ్రాహ స్తథైవ చ।
పుత్రోఽనన్యాశ్రితద్రవ్యః పుత్రహీనస్య రిక్థినః॥"

అని అగ్నిపురాణము చెప్పుచున్నది. ఇచ్చట—

"౧. అధనస్య హ్యపుత్రస్య మృతస్య" అనుటచే, పతియున్నను ధనహారియున్నను, పుత్రుడున్నను ద్వితీయుడు పతి ఋణమునకు బాధ్యుడు కాడు. కనుక చివర శ్లోకము కొఱకే తక్కినవని చెప్పబడినవని తెలియుచున్నది. ౨. 'సైవ తస్య ధనం స్మృతా' అనుటచే ఎవ్విధమునను ప్రథమపతి స్వామ్యము నశింపమి స్పష్టము.

3. "స్త్రీహారీ హరతే దారాన్" అనుటచే పునర్భవము పరభార్యాపహరణ మనియు, 4. "ఋణం వోఢుః" అనుటచే రెండవది వివాహము కాదనియు, 5. "ఋణం పతికృత"మ్మనుటచే రెండవవాడు పతికాడనియు, 6. కనుక పునర్భువు భార్య కాదనియు, 7. కనుక (పునర్) వివాహాదిసంజ్ఞలు ఔపచారికము లనియు, విశదముకదా. ఈయపహరణమే కదా వేనుడు కల్పించిన ధర్మము, ఇదియేకదా పశుధర్మము, ఇదియే వర్ణసంకరము. ఈసంకరులకే గదా ఉదకక్రియలను అగ్ని పురాణము నిషేధించుచున్నది. కనుక అగ్నిపురాణమే పునర్వివాహమును విధించుచున్నదనుట మిగుల పొరబాటు. కనుక 'నష్టే మృతే' వివాహవిధి యనుట మిగుల నసంగతము. మఱియు ఇది వివాహ విధియగునేని, "పతితే స్తృత్పతిక్లీబః" అను నగ్ని పురాణ వచనమునుబట్టి నియోగమునకు చెప్పబడిన యాపదలును ఇవేగాన నియోగజుడు క్షేత్రికిని, పౌనర్భవుడు బీజికిని చెందునుగాన నియోగమునకు అవి వీడుతన్నులాడను, వివాహమునకు అవి అదిలాగులాడను, ఇందుల కేమి గతి? కనుక వివాహవిధి యని చెప్పగూడదు. నియోగవిధియనియే చెప్పవలయును. "నోద్వాహికేషుమంత్రేషు" అనుటచే నియోగవిధానము వివాహప్రకరణమున నుండవలసినది గావున అగ్నిపురాణమున వివాహ ప్రకరణమందే చెప్పబడినది.

నిస్సారమగు నొక పూర్వపక్షము.

'అజ్ఞాతదోషేణ' యనుదోషములు, 'నష్టేమృతే'యనుదోషములు కావు. అజ్ఞాతదోషేణ యనుటచేత, వివాహమునకుముందు దోషసద్భావమును, తదజ్ఞానమును, చెప్పబడినవి. నష్టత్వమృతత్వములు వివాహమునకు ముందుండు దోషములు కావు. కనుక నియోక్తవ్యా అనునియోగము 'నష్టేమృతే' యను శ్లోకమున కనువర్తించదు. కనుక 'నష్టేమృతే' నియోగపరమని చెప్పగూడదు.

ఉ॥ నారదమహర్షియే.

"ఏకో దోషోఽస్తి నాన్యోస్య సోఽద్య ప్రభృతి సత్యవాన్ ।
సంవత్సరేణ క్షీణాయుః దేహన్యాసం కరిష్యతి॥" భారతము.

"సత్యవంతునియం దొకదోషము కలదు. ఇక సంవత్సరమునకు అతడు మరణము నొందును." అని భావిమరణమును ప్రకృతదోషముగా వ్యవహరించి యున్నారు. కనుక నియోక్తవ్యాయను నియోగము 'నష్టేమృతే'యను దానికి సంబంధింపకపోదు. 'నియోక్తవ్యా' అని నియోగమును, నష్టేమృతే యని తత్కారణములగు నాపదలును; 'అష్టౌ' అని నష్టునికొరకు నిరీక్షించు కాలమును చెప్పబడినవి. 'స్వయమాశ్రయేత్,' 'నాన్యమాశ్రితా', 'సమాశ్రయేత్,' అని ఆశ్ర

యణము చెప్పబడినది. ఆశ్రయణము వివాహవ్యావర్తక మని యింతకుముందే చెప్పబడినది. సంస్కారహీనురాలైన స్వైరిణియొక్క నిర్వచనములలో, 'కామా త్సమాశ్రయేత్,' 'పురుషం శ్రితా' 'సమాశ్రయేత్' అనుపదములు ప్రయోగింపబడి యున్నవి. యాజ్ఞవల్క్యులవారును "స్వైరిణీ యా పతిం హిత్వా సవర్ణం కామతః శ్రితా" అని చెప్పియున్నారు. ఇప్పుడు ఆశ్రయణము సంస్కారవ్యావర్తకము - కానియెడల నాన్యమాశ్రితా యనుట అప్రసక్త ప్రతిషేధ మగును. మఱియు స్వయంశబ్దస్వారస్యము చేత ఆశ్రయణము నియోగాంగమగు గమనమును అనువదించును. అట్లే 'గమనే'యని యుపసంహారము కనుక నిది నియోగము. మఱియు, పునర్భవమున దోషములు ప్రదర్శింపబడినవి, నియోగమున దోషము లేదు.

"ఉత్తమా ద్దేవరాత్పుంసః కాంక్షంతే పుత్ర మాపది ।
అపత్యం ధర్మఫలదం శ్రేష్ఠం విందంతి మానవాః ।
ఆత్మశుక్రాదపి పృథే మనుః స్వాయంభువో౽బ్రవీత్ ॥" భారతము.

"ఉత్తమునివలన దేవరునివలన, ఆపదయందు పుత్రుని గోరుదురు. ఆసంతానము ధర్మఫలము నిచ్చును; శ్రేష్ఠము అని మనుశిష్యు లెంతురు, క్షేత్రయొక్క శుక్రముకన్న శ్రేష్ఠమని స్వాయంభువ మనువు చెప్పెను." కనుక నియోగమున దోషము లేదు. "ఏష దోషో న విద్యతే" యని చెప్పబడియున్నది. కనుక 'నష్టే' నియోగవిధానమే కాని, వివాహవిధానము కాదు. ఇట్లు దోషాభావమును గమనాశ్రయణ శబ్దములును, నియోక్తవ్యా శబ్దమును. 'నష్టే మృతే' నియోగపరమని స్పష్టపఱచుచున్నవి.

ప్ర॥ ప్రసూతలకు ఎక్కువ కాలమును, అప్రసూతలకు తక్కువ కాలమును, ఏల చెప్పబడినవి?

"ఉ॥ జ్యేష్ఠేన జాతమాత్రేణ పుత్రీ భవతి మానవః ।
పితౄణా మనృణ శ్చైవ స తస్మా త్సర్వ మర్హతి ॥
యథైవాత్మా తథా పుత్రః పుత్రేణ దుహితా సమా।" మనుః.

"అపుత్రో మృతపుత్రో వా పుత్రార్థం సముపోష్య చ॥"—

అనువచనములవలన పుత్రుడుగాని పుత్రికగాని పుట్టినమాత్రముననే "పున్నామనరక" పితౄణాదికములు తొలగును. కనుక ప్రసూతా భర్తకన్న పుత్రావసరము అప్రసూతాభర్తకు ఎక్కువగనుక అప్రసూతకు తక్కువకాలము

చెప్పబడినది. ప్రమీతాశబ్దమునకు 'పుత్రిణీ' యనిగాని 'సుపుత్రా' యనిగాని యర్థము కాదు. కనుక పుత్రులు మృతిబొందినను బ్రతికియుండి స్వధాకారులు కాకపోయినను నియోగము చెప్పబడినది.

'నష్టే మృతే' నియోగవిధి గాని వివాహవిధి కాదని పరాశరులవారు స్పష్టపఱిచినారు. ఎట్లనిన 'నష్టే మృతే' యను వచనము నుదాహరించి,

"ఔరసః క్షేత్రజశ్చైవ దత్తః కృత్రిమకస్సుతః।"

అని క్షేత్రజునికి పుత్రత్వమును ఈయుగమున విధించి పౌనర్భవునికి నిషేధించినారు. ఇచ్చట ప్రతిపక్షులు పెక్కు కుకల్పనలు చేసినారు.

౧. 'నష్టేమృతే' వివాహవిధి యనియు;

౨. ప్రత్యేకము చెప్పినందున చెప్పిన నలువురలో సంతర్భావమనియు,

౩. అందు ఔరసునియం దంతర్భావ మనియు, కొందఱును;

౪. 'నష్టే' ధర్మ్యవివాహ మనియు,

౫. కనుక ఔరససంజ్ఞ యనియు, మఱి కొందఱును;

౬. 'నష్టే'చేత ఈయుగమున వివాహవిధి, అన్యవచనములచేత అన్యయుగముల వివాహవిధి, ఈ వచనముచేత ఔరసత్వము, అన్యవచనములచేత పౌనర్భవత్వము, అని మఱికొందఱును వాదించుచున్నారు.

ఉ॥ పరాశరులవారు కలియుగధర్మములను స్మరించిరిగాని కలియుగాతురములను స్మరింపలేదు. అసాధారణ ధర్మములను మాత్రమే చెప్పినను, ఈధర్మమీ యుగమునకు మాత్రమని యభిప్రాయ మగునుగాని ఈయక్షరములు ఈ యుగమునకు మాత్రమని యభిప్రాయము కానేరదు.

ఈధర్మ మీ యుగమునకు మాత్రమే యనుటయును భ్రమయే. కానియెడల సహగమన బ్రహ్మచర్యములును పరాశరులవారు చెప్పుటచే, ఈయుగమునకు మాత్రమే యగును. గతయుగముల విధవలు చావనుంగూడదు బ్రతుకనుంగూడదు అని ధర్మ మగును. కనుక పరాశరులవారు చెప్పినవెల్ల అసాధారణ ధర్మములన్న గూడదు. కనుక ఈయక్షరములవలన గాని, ఈధర్మమువలన గాని, పౌనర్భవునికి అన్యసంజ్ఞ కలుగదు.

౨. ఆకథనముచే అపుత్రత్వము కలుగును. అపుత్రత్వముచే 'నష్టే' వివాహవిధిగాదు. 'నష్టే' వివాహవిధాన మయినను అపుత్రత్వము తప్పదు. అంతియగాని యంతర్భావమెట్లు సంభవించును ? అంతర్భావము కలిగిన, ఎవని

యందు ? ఉ॥ ఔరసునియందు. ప్ర॥ క్షేత్రజునియం దేలగారాదు ? కృత్రిమునియం దేలగారాదు ? ఇం దెవనితోగాని పౌనర్భవుని మిళాయించి క్రొత్త లక్షణములను పరాశరులవారు రచింపలేదు. 'శేషం ముని విభాషిత'మ్మని పౌనర్భవుని కేటాయించుచున్న ప్రాచీన లక్షణములనే చెప్పినారు. అవి 'నష్టే మృతే' యను శ్లోకము కలిగిన స్మృతిపురాణములయందే ఉన్నవి. నారద స్మృతియందు 'నష్టే' కలదు. అచ్చట పుత్రులు ౧౨ గురుచెప్పబడిరి. పౌనర్భవు డం దొకడు, వాడు ఔరసుడుగాడు, అదాయాదుడు, అపిండదుడు.

అగ్నిపురాణమున 'నష్టే'కలదు, అచ్చటను ౧౨ఱు పుత్రులు చెప్పబడినారు, పౌనర్భవు డం దొకడు. ఔరసుడుగాడు-అదాయాదుడు-అపిండదుడు-వర్ణసంకరుడు-ఉదకక్రియాహీనుడు.

మనుస్మృతియందు 'నష్టే' ఉండెనట-దానియందును పుత్రులు ౧౨ఱు-పౌనర్భవుడందొకడు - ఔరసుడుగాడు - అదాయాదుడు-అపిండదుడు - వర్ణసంకరుడు - విధవావివాహము పశుధర్మము. కనుక 'నష్టే' యను శ్లోకముచే పౌనర్భవునికి ఆసంజ్ఞ పోదు. ఔరసాద్యన్యతమసంజ్ఞయు రాదు-కనుక పరాశరస్మృతిలో పౌనర్భవుని కన్యునియందు అంతర్భావమగుట ప్రల్లదము. కనుక పరాశరస్మృతిచేత పౌనర్భవునికి ఈయుగమున అపుత్రత్వము గలుగుచున్నది. కనుక పరాశరస్మృతియందలి 'నష్టేమృతే' వివాహవిధిగాదు.

ఈ'నష్టే' అదాయాదత్వ - అపిండదత్వ - వర్ణసంకరత్వ - పశుత్వములను మాన్పలేదట - ఔరసత్వము నిచ్చునట! పరాశరులవారు ఔరసునికి, క్షేత్రజునికి, కృత్రిమునికి, 'శేషం ముని విభాషిత మ్మ'ని ప్రాచీనలక్షణములను అనగా పౌనర్భవుని వ్యావర్తించిన లక్షణములను చెప్పినారు. ప్రాచీనులు ౧౨ఱు పుత్రులను చెప్పినారు. పౌనర్భవుని ఆ ౧౨ఱులో నొకనినిగా ప్రత్యేకముగా చెప్పినారు. వాడు మఱియెవనియం దైన నంతర్భూతుడైన, ౧౨ అనుసంఖ్య యెట్లు నిలుచును? వాని పృథక్త్వ మెట్లు నిలుచును. కనుక ౧౧ ఱు లక్షణములయందును పౌనర్భవుడు వ్యావర్తింప బడియుండుట నిశ్చయము. కనుక ఔరసలక్షణమునగాని, క్షేత్రజలక్షణమునగాని, కృత్రిమలక్షణమునగాని పౌనర్భవుడు ప్రవేశింపడు. ప్ర॥ అట్లయిన ప్రతిపక్షులు పౌనర్భవుని ఔరసునియందు చేర్చుటకు కారణమేమి ? ఉ॥ వారి ప్రజ్ఞావిశేషమువలన పౌనర్భవుని వ్యావర్తించుచున్న ఔరస లక్షణమునకు వారికి పౌనర్భవ పరముగా అపార్థము స్ఫురించినది. అట్లే పౌనర్భవుని వ్యావర్తించుచున్న క్షేత్రజలక్షణమునకుగాని, కృత్రిమ

లక్షణమునకుగాని పౌనర్భవ పరముగా అపార్థము స్ఫురించిన పౌనర్భవుడు క్షేత్రజుడో కృత్రిముడో అగును. ముగ్గుర లక్షణములకుగాని యిద్దఱ లక్షణములకుగాని యపార్థములు స్ఫురించిన, అప్పుడు ఒకదాని యపార్థమును మాత్రమే వెల్లడిచేయుదురు గాబోలును. ఇందువలన పౌనర్భవు డౌరసుడనుటకు అపార్థ కల్పనకన్న వేఱె ఆధారము లే దని విశదము గదా.

"స్వే క్షేత్రే సంస్కృతాయాం తు స్వయ ముత్పాదయే ద్ధియం।
త మౌరసం విజానీయా త్పుత్రం ప్రథమకల్పితమ్॥" మనుః.

"సంస్కరింపబడిన తనక్షేత్రమందు, తాను గన్న కుమారుడు ఔరసుడు పుత్రులలో నుత్తముడు, అని యెఱుఁగవలయును."

"యాపత్యా వా పరిత్యక్తా విధవా వా స్వ యేచ్ఛయా।
ఉత్పాదయే త్పున ర్భూత్వా స పౌనర్భవ ఉచ్యతే॥" మనుః.

"పతిచే విడువబడిన దైనను, విధవ యయినను, స్వేచ్ఛచే పునర్భువై యెవనిని కనునో వాడు పౌనర్భవు డనబడును." పరిత్యాగాదికము పరక్షేత్రత్వమును తెలుపును. పతిచే విడువబడినదాని సుతుడే పౌనర్భవుడుగానీ, పతిని విడిచినదాని సుతుడు పౌనర్భవుడు కాడు అని యభిప్రాయము కాదు. అగు నెడల,

"మృతే భర్తరి యా నారీ త్యక్త్వ త్యథ తం స్వయం।
సవర్ణా జ్జనయే ద్గర్భం భర్తుః పౌనర్భవం సుతమ్॥" బ్రహ్మపురాణము.

మనుస్మృతిలో పతిచే విడువబడినవనియు బ్రహ్మపురాణమున పతినివిడిచినదనియును విరోధించును. విరోధపరిహారముకొఱకు లక్షణములయం దెల్ల నసమగ్రత నంగీకరించుటకంటె పరిత్యాగాద్యుపన్యాసము పరక్షేత్రత్వమాత్రాభిప్రాయక మనుట శ్రేయము. 'వా పరిత్యక్తా' అనియు 'వా స్వ యేచ్ఛయా' అనియు పరిత్యాగస్వేచ్ఛలకు వికల్పము కల్పించినను విరోధము మానును. అప్పుడును విశేషణములు పరక్షేత్రత్వమాత్రప్రకాశకములే యగును.

ఇచట పతి పుత్రుని గనుట సాధారణము. సంస్కృతయందు గనుట సాధారణము. వీరిచే వ్యావృత్తి గలుగదు. సామాన్యవిశేష భావముచే నీసంజ్ఞలకు వ్యవహార మనుటకు, ఔరసునిగూర్చిన యేవిధియు పౌనర్భవునికిగాని వానిని గూర్చిన యేవిధియైనను ఔరసునికిగాని చెందదు. కనుక అన్యవిశేషణములచే వ్యావృత్తి గలుగవలయును. కనుక ఔరసలక్షణమందలి స్వక్షేత్రత్వమును పౌనర్భవలక్షణమందలి పరక్షేత్రత్వ పునస్సంస్కారములును వ్యావర్తకములు.

స్వక్షేత్రత్వము వ్యావర్తకము గానియెడల ఔరస లక్షణమునకు పౌనర్భవునియం దతివ్యాప్తి. పరక్షేత్రత్వ పునస్సంస్కారములు వ్యావర్తకములు గానియెడల పౌనర్భవలక్షణమునకు ఔరసునియం దతివ్యాప్తి కనుక స్వక్షేత్రత్వమును పరక్షేత్రత్వ పునస్సంస్కారములును వ్యావర్తకములు, "నష్టేమృతే" స్వక్షేత్రత్వమును గలుగజేయును. 'నష్టే'కలయాగ్నేయమందే "స్వకీయాపరకీయా చ పునర్భూరితి కాశికా" అనగా పునర్భువు స్వీయ గాదు అనగా స్వక్షేత్రముగాదు అని చెప్పబడియున్నది. కనుక పరక్షేత్రత్వ పునస్సంస్కారములు ఔరససంజ్ఞ యొక్క యసంభవమునకును పౌనర్భవ సంజ్ఞయొక్క సంభవమునకును హేతువు. ఇట్లుండగా పరక్షేత్రత్వ పునస్సంస్కారములే ఔరససంజ్ఞయొక్క యసంభవమునకును పౌనర్భవసంజ్ఞయొక్క సంభవమునకును హేతువనుటకన్న అనగా పౌనర్భవు డౌరసు డనుటకన్న అజ్ఞానమే మున్నది? కనుక పౌనర్భవుడు ఔరసుడు గాడు. ఇట్లే క్షేత్రజుడును గాడు. ఇట్లే కృత్రిముడును గాడు. కనుక ఈయుగమున పుత్రత్వమును పరాశరులవారు నిషేధించినారు. కనుక 'నష్టే మృతే' వివాహపరము కాదు.

ఇది వివాహ మయిన ధర్మ్యవివాహమే కదా' యగును; పతియొక్క మరణమువలన తత్సంబంధము సర్వమును భార్యకు నశించునని పూర్వపక్షుల యభిప్రాయముగావున వైధర్మ్యసంబంధ మనగూడదు గావున "మృతేతు దేవరే దేయా" అనుటచే, వదినె, మరదలు, సవతుతల్లి, భార్యతల్లి వీరలనెల్ల సంగ్రహింపవచ్చును. ఒకడే అల్లుడును మగడును కావచ్చును. నలుగురుకూతులతల్లిని వివాహము చేసికొనిన, అదిపోయిన, తరువాత, ఆపిల్లలను వరుసగా గాని, వరుసగా ఆపిల్లలను వివాహముచేసికొని తరువాత తల్లినిగాని వివాహమాడి ఏకపత్నీవ్రతమును నిర్వహించు చుండవచ్చును. మేనమామకూతును అతని భార్యను సంగ్రహింపవచ్చును. వయస్సుమాత్రము తక్కువయినం జాలును.

పినతండ్రిభార్యను, పెదతండ్రిభార్యను, పినతాతభార్యను, పెదతాత భార్యను, తాతయొక్క చిన్నభార్యను, "తదాభావే యథేచ్ఛయా" అనుటచే పెండ్లియాడవచ్చును. కాని,

ప్ర॥ ఈవివాహము క్షతలకా? అక్షతలకా?

ఉ॥ పరాశరులవారు ఈవిషయమున నూరకున్నారు. నారదులవారు ప్రసూతా, అప్రసూతా, అనుచున్నారు. కనుక నిది యందఱకును.

ప్ర॥ సంస్కారము కలదా లేదా?

ఉ॥ పరాశరులవారు ఊరకున్నారు. అక్షతయోనులకు కలదని మన్వాదులు. ఆమన్వాదులు చెప్పినసంస్కారము అధర్మ్యమగు పునర్భూసంస్కారము. ఇది ధర్మ్యము. "విధీయతే" "దోషో న విద్యతే" అనువచనములు ప్రమాణము. కనుక మన్వాదులు చెప్పిన యక్షతయోని కా సంస్కార మిచ్చుట కాదు. కనుక సంస్కారము లేదు.

ప్ర॥ సంస్కారము లేక పతియగునా?

ఉ॥ విధానసామర్థ్యముచే తక్కిన కార్యము లెల్ల జరిగించిన నగును.

ప్ర॥ విధానసామర్థ్యముచే సంస్కారమే గలుగరాదా?

ఉ॥ విధానసామర్థ్యముచేత గలిగిన క్షతయోనులకు సంస్కారమేది?

ఉన్నయెడల "చేదక్షతయోనిఃస్యాత్" ని యేల యుండును. మఱియు, "సాచేదక్షతయోనిఃస్యాత్" నునది ధర్మ్యవివాహమును ధర్మ్యసంస్కారమును చెప్పినను, 'నష్టే మృతే' అనుప్రమాణముచేత జరుగుకర్మయందు సంస్కారము లేదు. ఏలయనగా 'నష్టే మృతే" ప్రసూతలకునుంగూడ చెప్పబడినది. "సాచేత్" అక్షతయోనులకుమాత్రమే సంస్కారవిధి. కనుక "నష్టే మృతే" యనునది సంస్కారసంబంధముగల విధికాదు.

" నోదకేన న వా వాచా కన్యాయాః పతి రిష్యతే ।
పాణిగ్రహణ సంస్కారాత్ పతిత్వం సప్తమే పదే ॥"

"ఉదకదానముచేత గాని, వాగ్దానముచేత గాని, కన్యకు పతి గానేరడు. పాణిగ్రహణ సంస్కారముచేత సప్తమపదమునందు పతిత్వము."

అని యమపరాశరస్మృతులు చెప్పుచున్నవనియు, అట్లే నారదస్మృతియు చెప్పుచున్నవనియు, కనుక సప్తపదికి ముందు పతిసంజ్ఞ లేదనియు, "పతి రన్యో విధీయతే" యనగా అన్యపతి విధింపబడుచున్నాడు అనుటచే సంస్కారపూర్వకమగు వివాహమే చెప్పబడిన దనియు, పూర్వపక్షులు వాదించుచున్నారు. ఇందునకు సమాధానము - యమపరాశర స్మృతులయందే కాదు, అనేకస్మృతులయందు కొన్నిటియందు పతివాచక శబ్దముచేతను, కొన్నిటియందు భార్యావాచక శబ్దముచేతను, వివాహ సంపూర్తి సప్తపదిచేతనే గాని, తత్పూర్వము కాదని మహర్షులు చెప్పి యున్నారు. అంతియే గాని ఆవచనములు భార్యాపతుల నిర్వచనములుగావు. మనుస్మృతియందు,

" పాణిగ్రహణికామంత్రా నియతం దారలక్షణం ।
తేషాం నిష్ఠా తు విజ్ఞేయా విద్వద్భిః సప్తమే పదే ॥"

"పాణిగ్రహణ మంత్రములు నియతమయిన భార్యాలక్షణము, వాని యొక్క రూఢి సప్తమపదమున గలుగును" అని చెప్పబడియున్నది - యమాది స్మృతులయందు పతి శబ్దమును, మనుస్మృతియందు దారశబ్దమును చెప్ప బడినవి - రామునికి సీత భార్య యన్నను, రాముడు సీతకు భర్తయన్నను అర్థ భేదములేదు - కనుక సప్తపదికి ముందు పతిత్వములేని యెడల, వాగ్దానము మాత్ర మయిన వెనుక చచ్చినవానిని గూర్చి "యస్యా మ్రియేత కన్యాయా వాచా సత్యే కృతే పతిః" అని పతిశబ్ద ప్రయోగము అసంగత మగును. "యస్మై వాచా దత్తాస వివాహమంతరే ణాస్యాః పతి రిత్యనే నావగమ్యతే" ఎవని కొఱకు కన్య వాగ్దానము చేయబడెనో వాడు వివాహములేకయే దానికి పతియని య్యావచనముచేత తెలియ జేయబడె నని, విజ్ఞానేశ్వర భగ వత్పాదులవారు వివరించి యున్నారు. వాగ్దాన మాత్రముచేతనే పతి గావుననే ఆస్త్రీకి అటుపైని నియోగము చెప్పబడినది - కనుక పైవచనములు భార్యా పతుల నిర్వచనములు గావు. మఱియు,

ఈ 'నష్టే మృతే' యను శ్లోకము మనుస్మృతియందుండెనని శూధవాచా ర్యులవారు చెప్పియున్నారు. పూర్వపక్షులు ఆమాటలు మిగుల ప్రియముగా గ్రహించియున్నారు. అందున్నదన్న మాటను ఇకమీదు వారు ఒప్పుకొనక పోయినను ఆశ్లోకము, మనువు చెప్పిననారదస్మృతియందు గలదు. నారద స్మృతియందు 'ఊఢయయిన యక్షతయోనికే పునస్సంస్కారము చెప్పబడి నది. మనుస్మృతియందును 'సా చే దక్షతయోనిః స్యా' త్తని అక్షతయోనికే పున స్సంస్కారము చెప్పబడినది. అగ్నిపురాణమందును పూర్వోక్త సమన్వయ ముచేత అక్షతయోనికే సంస్కారము చెప్పబడినది. ధర్మశాస్త్ర మిట్లుండగా 'పతి రన్యో విధీయతే', యను పతి శబ్దస్వారస్యముచేత సంస్కారము గలుగు ననుట యజ్ఞాన విలాసముగాక మఱియేమగును. ఉదాహృత వచనములు భార్యాపతుల నిర్వచనము లైనను క్షతయోనుల సంస్కారము, "నష్టే మృతే" యను శ్లోకముగలస్మృతులయందే నిషేధింప బడియుండుటచే, 'పతి రన్యో విధీయతే' యనువచనమునకు పతిగా నన్యుడు విధింపబడుచున్నాడు, అనగా పతిచేయు కార్యము చేయుటకు, అనగా 'అపత్య' అనుటచేత అపత్యసంతాన పరిక్షయము గాన, పుత్రోత్పాదనకొఱకు అన్యుడు విధింపబడుచున్నాడు అని యర్థ మని స్పష్టతరమై యున్నది. మఱియు పతిశబ్దమునకు పైవచనములు అర్థ మును చెప్పిన ఆశబ్దమునకు అన్యార్థము లేదన్ని అది విధియగునా? భూపతిశబ్దము

కలదు గదా? భూమితో పాణిగ్రహణ సంస్కారమును ఎవడు పొందినాడు? స్వైరిణికి సంస్కారము లేదు గదా; స్వైరిణీపతిశబ్దమున కేమిగతి? పతిశబ్దప్రయోగము నియోగపతియందును గల దని చూపబడినదిగదా. కనుక అన్యపతి యనగా, స్త్రీకి కౌమారపతియు, నియోగపతియు, ఇద్దఱు ధర్మ్యులుగాన నియోగపతి యేల యర్థము గారాదు?

ప్ర॥ సంస్కారము పతిలోకము కొఱకుగదా. పతిలోకమున నీపునర్భువు ఏపతితో నుండును? ఉ॥ నాభార్యయని ఒకచేయిపట్టి వాడు లాగను నాభార్యయని ఒకచేయిపట్టి వీడు లాగును.

"కేశాకేశి మహా ద్యుద్ధం బాహోబాహి పదాపది ।
ముష్టాముష్టి హరే ద్రగ్రే పునర్భూర్భవయో ర్భవేత్ ॥" మదీయము.

ప్ర॥ విధవ, తనభర్త్రు కుటుంబము సర్వాత్మకముగా నశించిన, అప్పటికి తండ్రికుటుంబము నాశ్రయింప వలయునుగాని, భర్త పోయిన మాత్రముననే ఆ కుటుంబమును విడలగూడదు-అని నారదస్మృతి చెప్పుచున్నది. కనుకను, ఇహమున క్షేత్రజపుత్రుడు చెప్పబడెను కనుకను, ఈయాపదలే నియోగ కారణములు గనుకను, వివాహముకొఱకు ఇది లాగులాడను, నియోగముకొఱకు వాడు తన్నులాడను, కన్నుల పండువుగా నుండును.

ప్ర॥ భర్త దేశాంతరము పోయిన యెన్ని గడియలకు ఈపునర్వివాహము?

ఉ॥ పరాశరులవారు ఈవిషయమందు మౌనమును ధరించినారు. కనుక నిరీక్షణ కాలమును తెలిసి కొనుటకొఱకై 'శేషం మని విభాషిత మ్మ'ని స్మృత్యంతరమును గ్రహింపవలయును. ఈశ్లోకముతోడనే కాలము నారదస్మృతి యందు చెప్పబడియున్నది, కనుక దానినే గ్రహింపవలయును. దానివలన 'నష్టే మృతే' నియోగ విధి యని స్పష్టపడినదిగదా. కనుక పరాశరులవారు ఈయుగమునకు నియోగమును చెప్పిరి గాని 'కేశాకేశి' మహాయుద్ధమును చెప్పలేదు.

'ప్రతిగృహ్య'యను పదమునకు అర్థము తెలియక ప్రతిపక్షులు,

"ప్రతిగృహ్య తు యః కన్యాం వరో దేశాంతరం వ్రజేత్ ।
త్రీ నృతూ న్సమతిక్రమ్య కన్యాఽన్యం వరయే ద్వరమ్ ॥" నారదః.

అను నారద వచనమును వ్రాసి "వివాహమాడిన వాడు దేశాంతరము పోయిన మూడు ఋతువులు చూచి ఆకన్య యన్యుని వివాహము చేసికొనవలయును" అని యర్థము వ్రాసి, యిందువలన పునర్వివాహమును సాధింప గోరుచున్నారు.

ఈప్రకారము మూడుబుతువులు చూచి తమభార్యలు అన్యులను వివాహము చేసికొనిన ఒప్పుకొందురు గాబోలును. ఆశ్లోకమునకు పదియవది—

"ప్రతిగృహ్య తు యః కన్యా మదోషా ముత్సృజే న్నరః ।
స వినేయ స్త్వకామోఽపి కన్యాం తా మేవ చోద్వహేత్ ॥" నారదః.

ప్రతిగ్రహమనగా వరణముగాని వివాహముగాదు. "కన్యను వరించి నిర్దోష యగుదానిని త్యజించినవాడు అకాముడైనను వానిని రాజు దండింపవలయును. ఆకన్యనే వాడు వివాహము చేసికొనవలయును" ఇందువలన ఎవరును మూడు బుతువులకే తమభార్య లన్యుల వివాహమాడుదు రేమో యని భయపడ నక్కఱలేదు.

సకలస్మృతులయొక్క యభిప్రాయమును ఆపదయందు నియోగముగాని వివాహముగాదని కాశికులవారు తెలియజేసినారు.

"ధర్మ్య ఏకః పతిః స్త్రీణాం కామా ఇతి కాశికః ।
ఆపత్సు చ నియోగేన సంతానార్థేఽపరః స్మృతః ।
గచ్ఛేత యా తృతీయం తు తస్యా నిష్కృతి రుచ్యతే ।
చతుర్థే పతితా ధర్మాత్ పంచమే బంధకీ భవేత్ ।
ఏవం గతే ధర్మపథే న వృణే బహుపుంస్కతామ్ ।
అలోకాచరితా దస్మా త్కథం ముచ్యేహ సంకరాత్ ॥" భారత.

"కౌమారాపూర్వవచనే" పాణినీయము ౪-వ అధ్యాయము. ౨-వ పాదము. ౧౩-వ సూత్రము, ఇందులవృత్తి, సిద్ధాంతకౌముది. "కౌమారేత్యవిభక్తికోనిర్దేశః, అపూర్వత్వేనిపాతనమిదమ్ 'అపూర్వపతిం కుమారీం పతిరుపపన్నః కౌమారః పతిః' అపూర్వపతియయిన అనగా, అదివఱకు పతిలేనికన్య, అట్టికుమారిని పొందిన పతి కౌమారపతి.

"స్త్రీలకు కౌమారపతి యనగా ప్రథమపతి. అతడొక్కడే ధర్మ్యుడు" ఆపదలయందు నియోగముచేత సంతానముకొఱకు అన్యుడు చెప్పబడినాడు, మూడవవానిని పొందినదానికి ప్రాయశ్చిత్తము చెప్పబడినది; నాలుగవవానివలన ధర్మమునుండి పడిపోవును; అయిదవవానివలన బంధకియగును; ధర్మపద్ధతి యిట్లున్నదిగాన బహుభర్తలను కోరను లోకవిరుద్ధమయిన యీసంకరమునుండి యెట్లు తొలగింపబడుదును ?". ఇట్లని బహుభర్తల నీయవలదని మహేశ్వరుని వేడుకొనుచున్న నాళాయని చెప్పెను. కనుక నిది వ్యభిచారగర్హణము గాదు. మఱియు,

" విప్రదుష్టాం స్త్రియం భర్తా నిరుంధ్యా దేకవేశ్మని ।
యత్పుంసః పరదారేషు తచ్చైనాం చారయేద్వ్రతం ।
సాచేత్పునః ప్రదుష్యేత్తు సదృశే నోపమంత్రితా ।
కృచ్ఛ్రం చాంద్రాయణం చైవ తదస్యాః పావనం స్మృతమ్॥" మనుః.

అని రెండు వ్యభిచారములకు ప్రాయశ్చిత్తము కలదు. ఇచ్చట నొకమారే ప్రాయశ్చిత్తము చెప్పబడినది - కనుక నిది వ్యభిచారగర్హణము గాదు.

" యది సా బాలవిధవా బలాత్త్యక్తాథ వాక్వచిత్ ।
తదా భూయస్తు సంస్కార్యా గృహీతా యేనకేనచిత్ ।
త్యక్త్వా భర్తృగృహం గచ్ఛే ద్యది దోషంవినాపునః ।
భర్త్రాసాసంస్కర్తవ్యా ప్రాయశ్చిత్తాదిభిః క్రమాత్॥" బ్రహ్మపురాణము.

అని పునర్భువునకు ప్రాయశ్చిత్తము చెప్పబడియున్నది. ఇందువలన ఆపదలయందు నియోగముగాని పునర్వివాహము గాదని స్పష్టము. ఆపదయందెల్ల నియోగమే చెప్పబడినది. వివాహ మెచ్చటను చెప్పబడలేదు. అల్లే మనుస్మృతి - "అతః పరం... యోషితాం ధర్మమాపది," అని యాపద్ధర్మముల యారంభము - తరువాత నియోగవిధానమును వివాహ నిషేధమును వినతరువాత 'ఆప ద్యపత్యప్రాప్తిశ్చ' అని నియోగము ఆపదయందు విధింపబడినది. భారతమందును, 'కాంక్షంతే పుత్రమాపది' ఆపదయందు సంతానమును గోరుదురు అని నియోగము చెప్పబడెను. 'ధర్మ్యఏకపతిః' అను ప్రమాణము ఆపదలయందు నియోగమును విధించి వివాహమును నిషేధించినది. అచ్చటనే నియుక్తుడు పతియని వ్యవహరింపబడినాడు, కనుక అనియోగమందు ప్రధానుడు దేవరుడు గాన 'ద్వితీయోవరో దేవరః' అను యాస్కకల్పిత వ్యుత్పత్తియు సంగతించియున్నది.

ఋ॥ "కో వాం శయుత్రా విధ వేవ దేవరం మర్యం న యోషా కృణుతే సధస్థఆ."

ఈ ఋక్కు పునర్వివాహమును చెప్పుచున్నదని ప్రతిపక్షులు ఒక కల్పన చేసినారు.

ఇందులకు శాయనభాష్యము.

హే అశ్వినా, వాం = యువాం, కో-యజమానః, సధస్థే = సమానస్థానే వైద్యాఖ్యే, ఆకృణుతే=ఆకురుతే=పరిచరణార్థ మభిముఖీకరోతి.

తత్రదృష్టాంతౌ దర్శయతి, శయుత్రా = శయనే, విధవేవ = యథామృతభర్తృకా నారీ, దేవరం భర్తృభ్రాతర మభిముఖీకరోతి.

మర్యం న=యథాచసర్వం మనుష్యం, యోషా = సర్వానారీ, సంభోగ కాలే అభిముఖీకరోతి, తద్వ దిత్యర్థః ॥

దీనియర్థము.

శయనమందు విధవ దేవరుని అభిముఖుని చేసికొనునట్లు,

ఓయశ్వి దేవతలారా మిమ్ముల నేయజమానుడు అభిముఖులను చేసికొనుచున్నాడు?

ఇచ్చట శయనే అనుపదము సంగమమునే చెప్పును గాని వివాహమును చెప్పదనియు, విధవాశబ్దము నియుక్తయం దన్వయించినట్లు పునర్వివాహిత యందు అనగా సధవయందు అన్వయింపదనియు, పునర్భువు శయనమందు దిధిషువును గూడినట్లు అనక విధవ శయనమందు మగనిభ్రాతను అభిముఖుని చేసికొనునట్లు అనుటచే నియోగ మనువదింపబడె ననియు సులభముగా తెలియుచున్నది. పునర్వివాహమును చెప్పు స్మృతివచనములయందు దేవర శబ్దము పత్యర్థకము ఎక్కడను అగపడదు.

" యా పత్యా వా పరిత్యక్తా విధవా వా స్వ యేచ్ఛయా ।
ఉత్పాదయే త్పున ర్భూత్వా స పౌనర్భవ ఉచ్యతే ॥
సా చేదక్షతయోనిః స్యా ద్గత ప్రత్యాగతాపివా ।
పౌనర్భవేన భర్త్రాసా పునస్సంస్కార మర్హతి ॥
మృతే భ ర్తరి యానారీ త్యక్త వత్యథ తం స్వయం ।
సవర్ణా జ్జనయే ద్గర్భం భ ర్తుః పౌనర్భవం సుతం ॥
యది సా బాలవిధవా బలాత్త్యక్తా థవాక్వచిత్ ।
తదాభూయస్తు సంస్కార్యా గృహీతా యేనకేనచిత్ ॥
యా పూర్వం పతిం విత్త్వా అథాన్యం విందతే పతిం ।
సమానలోకో భవతి పునర్భువా పరః తిః ।
బాలికాక్షతయోన్యశ్చ వరేణాన్యేన సంస్కృతిః ॥"

నియోగమును చెప్పువచనములయందు సాధారణముగా దేవరశబ్దము లేని చోటే లేదు.

" దేవరాచ్చ సుతోత్పత్తి ర్దత్తా కన్యా న దీయతే ।
యస్యా మ్రియేత కన్యాయా వాచా సత్యే కృతే పతిః ।
తా మనేన విధానేన నిజో విందేత దేవరః ॥

ఉత్తమా ద్దేవరా త్పుంసః కాంక్షంతీ పుత్రమాపది ।
దేవరా ద్వా స పిండా ద్వా స్త్రియా సమ్య ఙ్నియుక్తయా ।
ప్రజేప్సితాధిగంతవ్యా సంతానస్య పరిక్షయే ॥"

బ్రహ్మపురాణముకూడ స్త్రీపునర్వివాహమును చెప్పి "యది సా బాలవిధవా" అను శ్లోకమునకు వెంబడి కలియుగమునకు దాని నిషేధించుచు,

"స్త్రీణాం పునర్వివాహ శ్చ దేవరా త్పుత్రసంతతిః ।
స్వాతంత్ర్యం వా కలియుగే న కర్తవ్యం కదాచన ॥"

అని ఒక్క చోటనే పునర్వివాహమందు దేవర ప్రశంస చేయుక, నియోగమందే చేసియున్నది. కొన్ని స్థలములయందు దేవరశబ్దముకూడ లేక అన్న భార్యయను మాట మాత్రముచేతనే నియోగధర్మము చెప్పబడినది.

"ఊఢాయాః పునరుద్వాహం జ్యేష్ఠాంశం గోవధం తథా ।
కలౌ పంచ న కుర్వీత భ్రాతృజాయాం కమండలుమ్ ॥"

స్వైరిణీలక్షణమునగూడ.

"మృతే భర్తరి తు ప్రాప్తా న్దేవరాదీ నపాస్య యా ।
కామా త్స మాశ్రయే దన్యం సా ద్వితీయా ప్రకీర్తితా ॥"

విధవ నిష్కాములై దేవరుని ఆశ్రయింప వలయును అని నియోగమే చెప్పబడినది.

ఇందువలన పునర్వివాహమందు దేవర ప్రసక్తి లే దనియు, నియోగమున దేవర ప్రాధాన్య మనియు స్పష్టపడినదిగదా.

"భ్రాతు ర్మృతస్య భార్యాయాం యోఽనురజ్యేత కామతః ।
ధర్మే ణాపి నియుక్తాయాం స జ్ఞేయో దిధిషూపతిః ॥" మనుః.

అని ఋచ్చటను నియోగమున విధవయు, దేవరుడును, చెప్పబడిరి—శ్రుతియందును విధవయు, దేవరుడును, సంగమమును చెప్పబడినవి—కనుక శ్రుతి నియోగమునే చెప్పుచున్న దనియు దేవరశబ్దస్వారస్యముచేత "మృతే తు దేవరే దేయా" అను వచనముకూడ నియోగమునే చెప్పుచున్న దనియు స్పష్టము. మఱియు,

"మృతే తు దేవరే దేయా" అనునదియే పునర్వివాహవిధాయక మయిన పునర్వివాహమందును దేవరుడే ప్రధానమును. దేవరాభావకమును. పాతకమును

అగును. దేవరుడు భ్రాతృభార్యను వివాహము చేసికొనిన పౌనర్భవుడును, నియోగమాశ్రయించిన క్షేత్రజుడును పుట్టునుగాన,

'పూర్వాభావే పరః పరః'

అను ప్రమాణముచే క్షేత్రజుడు లభించుచుండగా పౌనర్భవుని కోరకూడదని విధించుచున్న శాస్త్రమే, పౌనర్భవుడు లభించుచుండగా క్షేత్రజుని కోరకూడదని విధించుచున్నదని చెప్పవలసి వచ్చును.

క్షేత్రజుడు, పౌనర్భవుడు అను నిరువురలో నొక్కని కోరుకొనవలసినపుడు, ఉత్తముడైన క్షేత్రజుని కోరజలదు. అపిండదుడును, అదాయాదుడును అయిన పౌనర్భవునే కోరుడు అని శాస్త్రమే శాసించుచున్నదని ఎట్లు చెప్పవచ్చును ?

“ధనం యో బిభృయాద్భ్రాతుర్మృతస్య స్త్రియమేవ వా।
సోఽపత్యం భ్రాతురుత్పాద్య దద్యాత్తస్యైవ తద్ధనం॥” మను.

చచ్చినభ్రాతయొక్క ధనమును భార్యను ఎవడు భరించునో వాడు వానికే పుత్రునిపుట్టించి ఆపుత్రునికే ఆధనమును ఇయ్యవలయును. అను వచనముచే దేవరుడు వివాహము చేసికొనుటకు ఎంతమాత్రమును అవకాశము లేదు. నియోగమే విధింపబడుచున్నది. కనుక “మృతే తు దేవరే దేయా” అనునది నియోగమునే చెప్పుచున్నది. కనుక “నష్టేమృతే” అనునది నియోగ విధాయకముగాని వివాహ విధాయకముగాదు. 'తదభావే యథేచ్ఛయా' యనుచోట 'తదభావే' అనగా దేవరుడు లేనియెడల అనుటచేతను నియోగార్థమే నిశ్చయపడుచున్నది. ఎట్లనిన; వివాహమునకైన దేవరు డున్నమాత్రమున నతనికిచ్చుట సంభవింపదు. అదివఱకే అతనికి వివాహమైనయెడలను, ఆమెకన్న చిన్నవాడైనను వివాహము సంభవింపదు. అత డున్నయెడల నతనికే యిమ్మని యీవచనము చెప్పుచున్నది. ఇట్టి విరోధము కలుగుచున్నది. కనుక 'వివాహమే యభిప్రాయమైన, దేవరు డున్నయెడల నతని కియ్యవలెనని చెప్పకూడదు. మఱి యేమనిన దేవరుడు ఆమెకు వివాహయోగ్యుడైనయెడల అతనికియ్యవలెను అని చెప్పవలెను.

'యవీయసే మద్వాహే'దిత్యాది విశేషవచనములు దీనిని బాధించు ననునెడల, వానిని ఇదియే యేల బాధింపగూడదు. కనుక 'తదభావే' అనియే యుండవచ్చునని చెప్పగూడదు. నియోగమునకైనయెడల ఈ యాక్షేపములు లేవు. కనుక అభావశబ్దస్వారస్యముచేతను “మృతే తు” అను వచనమును అందువలన

'నష్టే'యను వచనమును నియోగమునే విధించుచున్నవని ఇందువలన సిద్ధాంత పడినది.

శూద్రకమలాకరమందును 'నష్టేమృతే' నియోగపరమని వ్యాఖ్యానింపబడి యున్నది.

కనుక "పతి రన్యో విధీయతే" అనగా నియోగపతి విధింపబడుచున్నాడని, లేక అన్యుడు పతిగా అనగా పుత్రోత్పాదనకొఱకు విధింపబడుచున్నాడు అని వ్యాఖ్యానము నిరవద్యము. ఇందువలన, మను వసిష్ఠ నారదాగ్ని పరాశరుల వారలు, నాశమరణ క్లిబతలయందు క్షతలకును అక్షతలకును నియోగమును విధించి వివాహమును నిషేధించినా రనియు, వాగ్దత్తకునే శుల్కదత్తకునుంగూడ నియోగాంగ మగు దేవరకర్తృక వివాహమును చెప్పి అన్యునికొఱకు దానమును నిషేధించినా రనియు, పౌనర్భవుడు, అదాయాదుడు, అపిండదుదును అనియు, వాడు చచ్చిన, వాని ఉదకక్రియలు లేవనియు, వానితల్లి వానితండ్రికి స్వకీయ గాదనియు, అనగా నుంచుకొన్నదనియు, పునర్వివాహము వర్ణసంకరమనియు, పశుధర్మమనియు, పశుధర్మము వివేకులచే గర్హింపబడినదనియు, స్పష్టముగదా. విధవల కపవాది మనుటయు, అక్షతయోనుల కపవాద మనుటయు కువాద మనియు, స్పష్టముగదా. "న ద్వితీయ శ్చ సాధ్వీనాం" "న వివాహవిధా వుక్తమ్" అనువచనములకు అపవాదము లే దనియు, వానివలన వేదమున పునర్వివాహవిధి లే దనియు, ఎచ్చటనైనను ఆ ప్రస్తావము కలిగిన, అది యనువాదమో, అర్థవాదమో గాని, విధికాదనియు, స్పష్టముగదా. ధర్మశాస్త్రమిట్లు చెప్పుచుండగా వేదముననే పునర్వివాహవిధానముకలదనుటకన్న కువాదమేమికలదు!

ప్రతిపక్షులు శ్రుతివచనములకుం జేయుచున్న తాత్పర్యములకు నిరాసము.

ప్రతిపక్షులు పునర్వివాహ నిషేధములనుగూడ పునర్వివాహవిధులని యుదాహరించుచున్నారు. భారద్వాజసూత్రము అపరకర్మలు.—

సూ॥ అత్ర పత్నీ ముపనిపాతయంతి, ఇయం నారీతి.

శ్రు॥ ఇయం నారీ పతిలోకం వృణానా నిపద్యత ఉపత్వా మర్త్య ప్రేతం.
విశ్వం పురాణ మనుపాలయంతీ తస్యై ప్రజాం ద్రవిణం చేహ ధేహి॥

సూ॥తాం పతిర్థ ఏకస్సేన అన్యోవా బ్రాహ్మణ ఉత్థాపయ త్యుదీర్ష్వనా రీతి॥

శ్రు॥ ఉదీర్ష్వ నా ర్యభి జీవలోక మితా ను మేత ముపశేష ఏహి.
హస్తగ్రాభస్య దిధిషో స్త్వమేతత్ పత్యు ర్జనిత్వ మభిసంబభూవ॥

ఇందులకు సాయనభాష్యము:

హేమర్త్య, యానారీ మృతస్య తవ భార్యా, సా, పతిలోకం, వృణానా= కామయానా, ప్రేతం = మృతం, త్వాం, ఉపనిపద్యతే = సమీపేనిత్యరాం

ప్రాప్నోతి, కీదృశీ, పురాణం విశ్వం = అనాదికాలప్రవృత్తం స్త్రీధర్మం, అను=క్రమేణ, పాలయంతీ, పతివ్రతానాం స్త్రీణాం పత్యా సహైవ వాసః పరమోధర్మః. తస్యై=ధర్మపత్న్యై, త్వం, ఇహలోకే వాసార్థమనుజ్ఞాం దత్వా, ప్రజాం = పూర్వం విద్యమానాంపుత్రాదికాం, ద్రవిణం=ధనంచ ధేహి = సంపాదయ, అనుజానీహీత్యర్థః ॥

హేనారి, త్వం, ఇతాసుం = గతప్రాణం, ఏతం = పతిం, ఉపశేషే= ఉపేత్యశయనం కరోషి, ఉదీర్ష్వ = అస్మాత్ప్రతిసమీపాదుత్తిష్ఠ, జీవలోకమభి =జీవంతం ప్రాణిసమూహ మభిలక్ష్య, ఏహి=ఆగచ్ఛ, త్వమ్, హస్తగ్రాభస్య =పాణిగ్రాహవతః, దిధిషోః=పునర్వివాహేచ్ఛోః, పత్యుః, ఏతత్, జనిత్వం=జాయాత్వం, అభిసంబభూథ = ఆభిముఖ్యేనసమ్యక్ప్రాప్నుహి.

"ఓమనుష్యుడా, ఏస్త్రీ మృతుడవయిన నీభార్యయో, ఆమె, పతిలోకమును కోరుచున్నదై, మృతుడవయిన నీసమీపమున పడియున్నది. ఎట్టిదై పడియున్న దనగా, అనాది కాలప్రవృత్తమయిన స్త్రీధర్మమును వరుసగా పరిపాలించుచున్నదై. పతివ్రతలైన స్త్రీలకు పతితోడనే నివాసముకదా ఉత్కృష్టధర్మము. ఆధర్మపత్నికి నీవు ఈలోకమందు నివాసముకొఱకు, అనుజ్ఞ నిచ్చి పూర్వమందున్న పుత్రాదులను ధనమును కలుగజేయుము. అనుజ్ఞ యిమ్ము అని యర్థము" ఈమంత్రము చెప్పి పతియొద్ద భార్యను పడవేయవలయును. ఇందు "పూర్వం విద్యమానాం పుత్రాదికాం" అనుటచే బ్రహ్మచర్యమునకు అనుజ్ఞ కోరబడుచున్న దనియు, పునర్వివాహగంధ మయినను దీనియందు లేదనియును స్పష్టము.

ఇట, ప్రజామ్ అనగా 'పూర్వం విద్యమానాం ప్రజామ్'అను భాష్యము మూలవిరుద్ధమనియు, 'ప్రజాం ధేహి' అనగా క్రొత్తగా సంతానమును పడయుటకు అనుజ్ఞ యిమ్ము అని యర్థమనియు, 'తస్యై ప్రజామ్' ఆమెకు సంతానమును అనుటచే, నియోగమువలన బుట్టినసంతానము దచ్చినవానికి చెందునుగాని ఆమెకు చెందదుగాన, పునర్వివాహమువలన సంతానము బొంద ననుజ్ఞ ప్రార్థింపబడెననియు ఈమంత్రము అపుత్రికకేగాని సపుత్రికకు లేదనియు, వేదమునకు విద్యారణ్యాదుల భాష్యములను తిరస్కరించి డిక్షనేరీలచేత నిష్టార్థకల్పన చేయువారియొక్క వాదము. ఇందు, ఈమంత్రము అపుత్రికకే యనుట కేవలము పొల్లు. ఇది సకలస్త్రీలకును సహగమనమంత్రము. సహగమనము అపుత్రికకే యనుట యజ్ఞానము. పితృమేధసారము చతుర్థఖండము. "అనుమరణేచైవమ్, అర్ఘ స్నాత్వా, తత్తిలో దత్వా, బ్రాహ్మణైరభ్యనుజ్ఞాతా, చితిం గత్వా భర్తారం ప్రదక్షిణీకృత్య, ప్రణమ్య, చితిమారుహ్య, భర్తుర్దక్షిణపార్శ్వే శయిత్వా, అగ్నికర్తా పత్నీ ముపనిపాతయ తీయంనారీతి."

"సహగమనమందు ఈ ప్రకారము చేయవలయును, ఇక్కడ స్నానముచేసి, యథాశక్తి దానముచేసి, బ్రాహ్మణులవలన ననుజ్ఞ పొంది, చితిమీదనున్న భర్తను ప్రదక్షిణముచేసి నమస్కరించి, చితిమీదనెక్కి భర్తయొక్క దక్షిణపార్శ్వమున శయనింపవలయును. ఇచ్చట కర్తయయినవాడు 'ఇయంనారి' యనుమంత్రముచెప్పి పత్నిని పరుండబెట్టవలయును." సహగమనము చేయుదానికి పుత్రాది ప్రార్థన ఏలయనగా ఆమెతో వియోగము సహింపలేక సహగమనము నంగీకరింపని కర్తయొక్క వచన మిది. ఈ మంత్రద్వయము అపుత్రకేయని సూత్రమందు లేదు. సహగమనమంత్ర మగుటచేత సకల స్త్రీలకును అయినందున, సపుత్రకలకు అని వేరేమంత్రము చెప్పబడనందున, ఇది అపుత్రకేయనుట కవిత్వముగాని వేఱు గాదు. భాష్యమందును, 'పూర్వం విద్యమానాం పుత్రా)దికామ్' అని యున్నది. 'కనుకను అపుత్రకకే యనుట కవిత్వముగాక మఱియేమి? భాష్యము మూల విరుద్ధ మనుట కువాదము. క్రొత్త సంతానమునే కోరినట్లుండిన, చచ్చినవానిని గూర్చి ప్రార్థించుచు, వాని కుపయోగించు సంతానమును ప్రార్థింపక, ఎవడో మఱియొకని కుపయోగించు సంతానముకొఱకె ఇపుడైనను వానిని ప్రార్థించునా? ఈ విధవకు నియోగసంతానము చెందదనుటయు, పౌనర్భవ సంతానము చెందుననుటయు, ప్రల్లదము; ఏసంతానమయినను, 'భర్తుః పుత్రం విజానంతి' యను ప్రమాణమునుబట్టి, భర్తదియే గాని, యీ విధవది గాదు. ఒకవేళ దీనిది ఆయెనా, పౌనర్భవుడు ఎంతమాత్రము దీనికి చెందునో, అంతమాత్రము నియోగజుడును చెందును. అందులోను క్రొత్తసంతానమునే కోరినయెడల, ఉత్తముడయిన క్షేత్రజునిగోరక, అధముడైన పౌనర్భవుని ఏవిధవ గోరును? అందువలనను, 'ఓ ప్రేతా-మఱియొకనికయిన నుపయోగించునట్టి - నీకు నుపయోగింపని-సంతానమును కనుటకు ఈ విధవకు అనుజ్ఞ యిమ్ము." అనగా నీముందటి యన్నము ఎవనికైన పెట్టి నీవు పొమ్ము, అని మనుష్యుడయినవాడెవడును ప్రార్థనచేయడు గనుకను, డిక్షనరీ కల్పవృక్షములచేత అర్థముచేసినను, ఈ శ్రుతి పూర్వపక్షుల కుపయోగింపదు. కేవలము నియోగమయిపోవును. మఱియు, క్రొత్తసంతానముకొఱకే ప్రార్థనయయిన అనుజ్ఞాతమయిన విధవ అధర్మ్యము కాకయుండగా విధవలనుద్దేశించి మనువు పంచమాశ్వాసమున,

"3. అపత్యలోభాద్యా తు స్త్రీ భర్తార మతివర్తతే।
సేహ నిందా మవాప్నోతి పతిలోకాచ్చ హీయతే॥
అనేకాని సహస్రాణి కౌమార బ్రహ్మచారిణాం।

దివం గతాని విప్రాణా మకృత్వా కులసంతతిమ్ ॥
మృతే భర్తరి యా నారీ బ్రహ్మచర్యే వ్యవస్థితా ।
స్వా మృతా లభతే స్వర్గం యథా తే బ్రహ్మచారిణః ॥
నాన్యోత్పన్నా ప్రజా స్తీహ న చాప్యన్య పరిగ్రహే ॥" మనుః.

అని యింతస్పష్టముగా అపత్యార్థమయి యన్యునిగూడుటను ఎట్లు నిషేధించును? మఱియు శ్రోత్రసంతానముయొక్క గాని శ్రోత్రీ వివాహముయొక్క గాని ఆవసరము ప్రతి విధవకును గలిగియుండునా? ఈ మంత్రము ప్రతివిధవకును చెప్పవలసినదేగదా? మఱియు నీమంత్రము వివాహమునే అనుగ్రహించు నెడల, సహగమనముచేయని విధవకెల్ల పునర్వివాహమే సంభవించును గావున, సకల స్మృతులును అమితముగ పొగడుచున్న బ్రహ్మచర్యమునకు ఏమూల నవకాశము? మొదట సహగమనమునకే ఎక్కడ నవకాశము? మఱియు, ఈ మంత్రములు అపుత్త్రికకు మాత్రమే అగునెడల సపుత్త్రికలకు సహగమనము లేదా? అపుత్త్రికకే యీమంత్రము లని వాదించుచునే పూర్వపక్షులు అపుత్త్రికకు సపుత్త్రికకు సకల విధవలకు పునర్వివాహమును స్థాపించుటయు, వారిలో మఱికొందఱు అక్షతయోనికి మాత్రమే స్థాపించుటయు, సకల విధవలకును ఈ మంత్రములు కల వనుచు కొందఱు పూర్వపక్షులు అక్షతయోనులకు మాత్రమే ఈ వివాహమును సిద్ధాంతపఱచుటయు మిగుల ఆశ్చర్యకరముగా నున్నది. కనుక ఇది నియోగముచేతగాని వివాహముచేతగాని శ్రోత్ర సంతానముకొఱకు ప్రార్థన గాదని వివేకులకు విశదము. కనుకనే విద్యారణ్యులవారు "పూర్వం విద్యమానాం పుత్త్రాదికాం ప్రజామ్" అని భాష్యముచేసినారు. కనుక ఈమంత్రము పునర్వివాహ సాధకమనుటకన్న గారుడము వేఱు లేదు.

"ఓస్త్రీ నీవు మృతుడైన ఈపతియొద్ద పడియున్నావు. పతియొక్క యీ సమీపమునుండి లెమ్ము. జీవించుచున్న ప్రాణిసమూహమును గూర్చిరమ్ము." ఇంతవఱకు పునర్వివాహప్రశంస లేదుగదా. "నీవు పాణిగ్రాహవంతుడును, పునర్వివాహమును కోరుచున్నవాడును, అయిన పతియొక్క యీజాయాత్వమును, తప్పకుండ బాగుగపొందుము." ఈమంత్రము చెప్పి పతిసోదరుడు గాని, మఱియొకబ్రాహ్మణుడుగాని ఒకసువర్ణముతో ఆమెను లేవదీయవలయును. ఇది పునర్వివాహమును విధించుచున్నదట. ఇహలోక నివాసమునకే ప్రేతయొక్క యనుజ్ఞ కావలసి యుండగా, పునర్వివాహమునకతనియనుజ్ఞ యక్కఱలేదా. ఇహలోక నివాసమునకై యతని యనుజ్ఞను పొంది తరువాత యుక్తిచమత్కారముచేత పునర్వివాహము చేసికొనవలసినదా? ఇంతటుక్కు పూర్వులకును దెలియునా? మొదటిమంత్రము ప్రేతనుసంబోధించి చెప్పునది, ఇహలోకమున నుండ ననుజ్ఞ యిమ్మని ప్రార్థన. రెండవమంత్రము స్త్రీని సంబో

ధించి చెప్పునది; ఇహలోకమున నుండ ననుజ్ఞ పతి ఇచ్చినట్టుగా భావించుకొని, కర్త స్త్రీకి, ఇహలోకమున నుండు మని చేయుబోధన. నాపతితోడ గూడ నేను పోక అతని నెట్లు విడచియుండు నను నాశంకయందు, నీవిచట నిలిచిన మాత్రమున, నీభార్యాత్వము పోదు, అతడు నిన్నే కోరుచుండును. నీవు అతని లోకమును తప్పకుండ పొందుదువు అని సమాధానము.

మఱికొన్ని కుకల్పనలకు సమాధానము.

హస్తగ్రాభుడు అనగా ప్రాణిగ్రాహుడు. హకారమునకు భకారము ఛాందసము. పాణిగ్రాహు డనగా ప్రాణిగ్రాహము చేసికొనినవాడు గాని, చేసికొనబోవువాడు గాడు. పాణిగ్రాహమనగా వివాహము.

“బాల్యే పితు ర్వశే తిష్ఠే త్పాణిగ్రాహస్య యౌవనే ।
పుత్రాణాం భర్తరి ప్రేతే న భజేత్ స్త్రీ స్వతంత్రతామ్ ॥” మనుః

“యౌవనమందు పాణిగ్రాహము చేసికొనిన వానివశమున నుండవలయును.” చేసికొన బోవువానివశమున నుండు మని విధిగాదు. చేసికొనక ముందు చేసికొనబోవువా డెవడో ఎట్లు తెలియును ?

“పాణిగ్రాహస్య సాధ్వీ స్త్రీ జీవతో వా మృతస్య వా ।
పతిలోక మభీప్సంతీ నాచరే త్కించి దప్రియమ్ ॥” మనుః.

“పాణిగ్రాహము చేసికొన బోవువాడు చచ్చినను” అనియిచ్చట అర్థమగునా? చచ్చినవా డెక్కడనయిన పాణిగ్రాహము చేసికొనుటకలదా? చేసికొనినవా డర్థముగనుకనే విద్యారణ్యులవారు ‘పాణిగ్రాహవతః’ పాణిగ్రాహవంతునియొక్క, అని వివరించినారు. ఒకడు “ధనవాన్ భవిష్యామి” అని యుదాహరించి మతుప్పు భవిష్యదర్థక మనెను. అతడు ‘భవిష్యామి’యొక్క యర్థమది యని యెఱుగవలయును. ఇందువలన, ‘పాణిగ్రాహవతః’ అనుపదముచేత ప్రేతభర్త చెప్పబడెనుగాని, రాబోవువాడు చెప్పబడలేదని స్పష్టము. ఈయర్థమును ‘పాణిం గృహీతవతః’ ‘ఇదివఱకే పాణినిగ్రహించిన వా డయిన’ అని భూతార్థక మయిన క్తవతు ప్రత్యయమును ప్రయోగించి భట్టభాస్కరులవారు స్పష్టపఱచినారు.

‘దిధిషు’ వనగా రూఢిచేత మాఱుమనువుదానిని వివాహము చేసికొనినవాడు. “పునర్భూ ర్దిధిషూరూఢా ద్విస్తస్యా దిధిషుః పతిః” అమరము. వాడే యిచ్చట అర్థమయిన, అదివఱకు ఒక మాఱుమనువుదానిని వివాహము చేసికొనిన వాడే గాని విధవకు పనికిరా డని ధర్మ మగును. అట్లయిన పునర్వివాహము అసంభవ

కల్ప మగును. అట్లువ్రాయక విద్యారణ్యులవారు "పునర్వివాహేచ్ఛోః" అని వివరించినారు. పునర్వివాహేచ్ఛు వనగా మరల నుద్వహింప గోరువాడు, అదివఱకు వివాహమయి మరల వివాహము కోరుచున్న మఱియొకడు అర్థమైన ఉభయము లకు సరిగానుండునుగాని, 'ఏతజ్జాయాత్వం' బాధించును. స్వర్గమున వివాహములు జరుగవనియు, పునర్వివాహేచ్ఛువనగా ప్రేతయనుటు యసంగత మనియు, పూర్వపక్షులకుశంక.

"అష్టౌవివాహోవర్ణానాం సంస్కారార్థం ప్రకీర్తితాః।" నారదః. "వర్ణములకు సంస్కారముకొఱకు ఎనిమిది వివాహములు చెప్పబడినవి" అను ప్రమాణము వలన సంస్కారముకన్న వివాహము వేఱుగాన, పరలోకమున దేహభేదముగాన, సంగమమే అచట వివాహ మనబడె నని గ్రహింపవలయును. పునర్వివాహేచ్ఛు వనగా ఈ విధవకు పునర్వివాహమగునాయని కోరువాడటు. పునర్వివాహము శాస్త్రీయమయిల, ఈస్త్రీ వివాహయోగ్యతకలదై యుండిన, సహజముగా దీనికి పునర్వివాహమును గోరువారు, తండ్రి, అన్న, తమ్ముడు మొదలగువారును. తల్లి, అక్క, చెల్లెలు, మొదలగు వారును. ఇందెవరికి ఈమె భార్యాత్వమును పొందవలయును? కనుక "పునర్వివాహము కోరుచున్న" అనునర్థమునకు పూర్వ పక్షులు చేర్చిన "ఈమెయొక్క" అనునది చాలలేదు. కనుక, "పునర్వివాహేచ్ఛు" వనగా "ఈవిధవకు మరల వివాహమగునా యనియు, ఆ వివాహము వలన నిది తనభార్యయగునాయనియును కోరువాడు" అని యొక కథయంత యర్థమును కల్పించినారు. ఆ శబ్దమున ఈయర్థము లే దని చెప్పవలసినదిలేదు. ఇంతయర్థము ధ్వనియం దున్నను, ఏతజ్జనిత్వము బాధించును. కనుక ప్రేతయందు పునశ్శబ్ద మన్వయించునుగాని అన్యులయం దన్వయింపదు. పాణిగ్రహణము చేసిలో నినహీడు, (పైలోకమందు) మరల నుద్వహింపగోరువాడును అయిన పతియొక్క యీ భార్యాత్వమును తప్పకుండ బాగుగా పొందు మని యర్థము.

'దిధిషోః'అనగా 'గర్భస్యధాతుః' అని భట్టభాస్కరభాష్యము. పాణిగ్రహణముచే క్షేత్రియు గర్భాధానముచే ఉత్పాదకుడును అగును. 'భర్తుఃపుత్రం విజానంతి' యని యుభయధా భర్తృత్వము చెప్పబడినదిగాన, క్షేత్రియు, గర్భ ధాతయు, ఉభయధా, పత్యుః భర్తయైనవానియొక్క యని యర్థము. వేద మునకు, ఋషులవంటి విద్వాంసులుచేసిన భాష్యములను నిరసించి, నైఘంటు కార్థములను చెప్పుటకన్న జఘన్య మేమున్నది? నిఘంటువులు ఆధునికములు. వేద మనాది. వేదమందలిమాటల యర్థములు లోకమున

మాటీమాటి, బహుకాలము వ్యవహరింపబడిన వెనుక, ఏదో ఒక యర్థమున రూఢములైనవెనుక నిఘంటువులయందు ఆ చిట్టచివరయర్థము వ్రాయబడు చున్నది. ఒకప్పుడు, వేదమందును లోకమందును ఒకటేశబ్దమున్నను, ఆ శబ్దము వేదమందలి సరూపశబ్దముతోను దానియర్థముతోను ఏవిధమయిన సంబంధమును లేక ప్రత్యేకముగా లోకమందే పుట్టి లోకమందలి యర్థముతో వేఱుశబ్దము అయియుండును. ఇట్లుండగా నిఘంటువులను ప్రమాణీకరించి తద్విరుద్ధభాష్యములను నిరసింపవచ్చునా ? దిధిషు శబ్దమునకు 'గర్భస్యధాతా' యను నర్థమందు ప్రాచీన వ్యవహారము చూడ వచ్చును. భాగవతము, ౬౩౩-వ పుట.

"వ్యవాయకాలే దదృశే వనౌకో దంపతీ ద్విజౌ ।
క్షుధార్తో జగృహే విప్రం తత్పత్న్యాహాకృతార్థవత్ ॥
న భవాన్ రాక్షసః సాక్షా దిక్ష్వాకూణాం మహారథః ।
మదయంత్యాః పతి ర్వీర నాధర్మం కర్తు మర్హసి ॥
ఏవం కరుణ భాషిణ్యాః విలపంత్యా అనాథవత్ ।
వ్యాఘ్రః పశు మి వాఖాద త్సౌదాసః శాపమోహితః ॥
బ్రాహ్మణీ వీక్ష్య దిధిషుం పురుషాదేన భక్షితం ।
శోచం త్యాత్మాన ముర్వీశ మశప త్కుపితాసతీ ॥
యస్మాన్మే భక్షితః పాపః కామార్తాయాః పతి స్త్వయా ।
త వాపి మృత్యు రాధానా దకృతప్రజ్ఞ దర్శితః ॥"

"దిధిషుం గర్భస్య ధాతారం" అని శ్రీధరీయవ్యాఖ్య — ఏభాష్యమును చూడబోయినను విధవావివాహ పరముగా వివరించునది ఒకటియైనను లేదు.

ఏతజ్జనిత్వం అనగా ఈ భార్యాత్వము అనగా ఇప్పుడు నీయందు దేవనిసంబంధము గలభార్యాత్వముకలదో వానిసంబంధముగల భార్యాత్వము. ప్రతిపక్షులు ఏతజ్జనిత్వ మనగా ఏతాదృశ భార్యాత్వము, అని యపార్థమును కల్పించినారు. ఏతచ్ఛబ్దమునకు "ఈ" యర్థమనియు, "ఇట్టి" యర్థము కాదనియు సంస్కృతభాష యెఱిగినవారికి చెప్ప నక్కరలేదు. పాణిగ్రహము చేయక ముందు, పాణిగ్రహము చేయబోవువాడు అనునిశ్చయము లేదుగదా, పర లోకమున మరల ఈమెనే భార్యనుగా కైకొనట మ్ముందుమాత్రము, అనిశ్చయ మెట్లు కలుగును ? వివాహసంస్కారము పతిలోకముకొఱకేగదా పుట్టినది. ఉంచుకొనుటకు సంస్కార మేల ?

"ప్రేత్యభావేపి కల్యాణః సంగమో మే సహత్వయా ॥" రామాయణము.

"ఏతస్మాత్కారణాద్రాజన్ పాణిగ్రహణమిష్యతే ।
యదాప్నోతి పతిర్భార్యా మిహలోకే పరత్రచ ॥" భారతము.

అనువచనముల్లను స్మరించుకొనవలయును. ఇందువలన ఈరెండు శ్రుతులును, బ్రహ్మచర్యమును చెప్పుచున్నవని స్పష్టము.

మఱియు సూత్రముచేత వేదార్థమును తెలిసికొనవలయును గాని డిక్షనేరీ వలన గాదు. భారద్వాజ సూత్రములో ఈ రెండు మంత్రములను చెప్పి లేవదీసినపయిన, ఆపుట్లోనే, "యావజ్జీవం ప్రేతపత్నీ క్షారలవణవర్జనం చ॥" అని యావజ్జీవము బ్రహ్మచర్యమును విధించియున్నారు. మొట్టమొదట 'ఇయంనారీ' యని పునర్వివాహమున కనుజ్ఞగోరి పిమ్మట 'ఉదీర్ష్వనారి' యని పునర్వివాహము చేసికొందువు లేచిరా యని తీసికొనివచ్చి, తరువాత యావజ్జీవమును బ్రహ్మచర్యమును విధించుటకు భారద్వాజులవారికికూడ ఇంతటుక్కు తెలియునా? పైసూత్రము యావజ్జీవమును బ్రహ్మచర్యమును విధించుచుండగా పూర్వసూత్రానీతములగు శ్రుతులు పునర్వివాహ విధాయకములనుటకన్న కువాద ముండునా? బ్రహ్మచర్యవిధానముచే ఈశ్రుతులు పునర్వివాహమును మూలముట్టుగా నిషేధించుచున్నవని యెఱుగవలయును.

శ్రు॥ "య దేకస్మి న్యూపే ద్వేరశనే పరివ్యయతి తస్మా దేకో ద్వే జాయే విందతే । యన్నైకాగ్ం రశనాం ద్వయో ర్యూపయోః పరివ్యయతి తస్మాన్నైకా ద్వౌ పతీ విందతే."

"ఎందుచేత ఒకయూపమునకు రెండురశనలను చుట్టుదురో, అందుచేత ఒకడు ఇద్దఱు భార్యలను వివాహము చేసికొనును; ఎందుచేత ఒకరశనను రెండుయూపములకు చుట్టరో, అందుచేత ఒకతె యిద్దఱు భర్తలను వివాహము చేసికొనదు." దీనియందు ఏకకాలమం దనిగాని, భిన్నకాలమునం దని గాని, కాలనియామకశబ్ద మేమియును లేదు. కనుక ఏక కాలమునందును భిన్న కాలమునందును, ఒకతె యిద్దఱు భర్తలను వివాహముచేసికొనదు. అని యీశ్రుతి యొక్క యర్థము.

ఇందు పూర్వపక్షులుచేసిన యర్థములు.

౧. పూ॥ ఏకకాలము చెప్పబడినది అని యొక కల్పనచేసి, ఆకల్పన యాధారముగా, ఈశ్రుతికి, ఏకకాలమున ఇద్దఱు భర్త లుండరని యర్థమనియు, అందువలన భిన్న కాలముల నుందురని భావమనియు కనుక నిది విధవావివాహ విధి యనియు, మొదటిది.

ఉ॥ ఏకకాలమున నిద్ద ఱుండ రనుటచే, భిన్నకాలమున నుందు రని యభిప్రాయము కానేరదు. అగునేని, ఏకకాలమున అనువంశము సర్వత్ర సంబంధించునుగాన, ఏకకాలమున నొకనికిద్దఱు భార్య లుందురను పూర్వభాగార్థమునకును, భిన్నకాలముల నుండ రని యభిప్రాయముకాదా? ఇద్దఱు భార్య లుందు రనుటచే ముగ్గు రుండ రనియు, ఇద్దఱు భర్తలుండరనుటచే ముగ్గు రుందు రనియు ఏల యర్థముకాదు?

౨. పూ॥ లోకములో ఒకని కిద్దఱు భార్యలు అనగానే ఏకకాలమున అని యర్థమనియు, అట్లే ఇక్కడను; ఏకకాలము చెప్పబడినది అనియు, రెండవ చమత్కారము.

ఉ॥ ఒనికిద్దఱుభార్యలు అను వాక్యములో కలరు అనుక్రియ అధ్యాహార్యమనియు, అధ్యాహార్యమయిన యస్త్యర్థక ధాతువుయొక్క మహిమచే ఏకకాలమర్థ మయినదనియు, రామయ్యకు ఇద్దఱుభార్యలు పోయినారు అనుచోట, ఏకకాలము అర్థముకావలసిన నియమము లేదనియు, రంగయ్యకు ఇరువదిసంవత్సరములు అనగా ఇదివఱకు వరుసగా గడచిన సంవత్సరములసంఖ్య ఇరువది గాని, ఏకకాలమున ఇర్వవదిసంవత్సరములు గాననియు, ఆమెకు ఎనమండ్రు కుమారులు పుట్టినారు అనుచోట ఏకకాలమున అని యర్థము కాదనియు, ఏకకాలమున కాదగినదానికి ఏకకాలముననుు, భిన్నకాలముల గాదగినదానికి భిన్నకాలములను, ఉభయథా కాదగినదానికి ఉభయకాలమును, అనునర్థము కాలనియామక శబ్దములేనప్పుడు కలుగుననియు, ఇక్కడ కాలనియామకశబ్దము లేదుగావున, అస్త్యర్థకధాతు వధ్యాహార్యముకాదు గావునను, ఈకార్యము ఉభయథా జరుగదగినది గావునను, ఇచ్చట, ఉభయకాలములయందు అనునర్థము, లభించుచున్న దనియు, వివేకులయినవారికి చెప్పనేక్కఱలేదు.

3. పూ॥ అగ్నిష్ఠమను యూపమునుగూర్చిన మంత్రమిది. దీనిని గూర్చిన శ్రౌతసూత్రము "అగ్నిష్ఠందర్వాగ్భ్యాంగళనాగ్భ్యాం పరివీయ" "అగ్నిష్ఠమునకు రెండురశనలనుచుట్టి" అనునది. ఈకార్యము ఏకకాలముననే జరుగును. కనుకనిచ్చట ఏకకాలయే అభిప్రేతము అని మూడవది.

ఉ॥ అగ్నిష్ఠమునకు ఏకకాలమున రెండురశనలనుచుట్టుట యథార్థమేగాని ఆరశనా పరివ్యయమునకు మంత్ర మిదియనుటమాత్రము అజ్ఞానవిలసితము. ఇది మంత్రముగాదు, అర్థవాదము. పరివ్యయనమంత్రము, వేఱే యున్నది. ఈయర్థవాదము, అగ్నిష్ఠముతో సంబంధముకలదైననూ అగ్నిష్ఠమునకు కుపయోగింపని యంశమం దుండకూడదా? కూడనియెడల అగ్నిష్ఠమునకును వివాహమునకును ఏమి సంబంధము? ఒకరశనను రెండుయూపములకు చుట్ట రనువంశమునకును

అగ్నిష్ఠమునకును ఏమిసంబంధము? కనుక అగ్నిష్టోపయోగిమాత్రమే యిందుం డవలయు నను నియమములేదు. కావున భిన్నకాలముకూడ నర్థముకావచ్చును. పరివ్యయనము అప్రస్తుతముగాను, వివాహము ప్రస్తుతముగాను, ఇందు చెప్ప బడినది. దానిచేతనైనను ఇది అగ్నిష్ఠమంత్రముగాదని బుద్ధిమంతులు గ్రహింప వచ్చును. కనుక శ్రుత్యభిప్రాయమేమనిన, ఏప్రకారము ఒక యూపమునకు ఏకకాలమునను భిన్నకాలములను బహురశనలను చుట్టుదురో, ఆప్రకారమే ఒకనికి ఏకకాలమునను భిన్నకాలములను, బహుభార్యలుందురు. ఏప్రకారము ఒకరశనను ఏకకాలమునను భిన్నకాలములను, బహుయూపములకు చుట్టరో ఆప్రకారమే ఏకకాలమునను భిన్నకాలములను, ఒకతెకు బహుభర్తలుండరు అని ఉభయకాలములును అర్థముకాక తప్పదు. కనుక నిది పునర్వివాహనిషేధ మని నిశ్చయము.

'తస్మాదేకస్య' యనుశ్రుతి స్త్రీపునర్వివాహ విధాయక మని ప్రతిపక్షులు చెప్పుచున్నారు. అది పొరబాటు. ప్రకరణమువలన దానియథార్థము తెలియును.

"ఋక్చవా ఇదమగ్రే సామ చాస్తాం సైవ నామ ఋగాసీత్, అమో నామ సామ, సావా ఋ క్సా మోపావద న్మిథునం సంభవావ ప్రజాత్యా ఇతి. నేత్య బ్రవీ త్సామ, జాయా న్వా అతో మమ మహి మేతి. తేద్వేభూత్వో పావదతామ్. తేన ప్రతిచన సమవదత. తా స్తిస్రో భూ త్వోపావదన్. త త్తిసృభిస్సమభవత్, య త్తిసృభి స్సమభవ త్తస్మా త్తిసృభిః స్తువంతి తిసృభిరుద్గాయంతి తిసృభిర్హి సామసమ్మితమ్. తస్మా దేకస్య బహ్వ్యో జాయా భవంతి నైకస్యా బహవ స్సహ పతయః యద్వై తత్ సా చామ శ్చ సమభవతామ్, తత్సామాభవత్॥"

"మొట్టమొదట, ఋక్కును సామయు ఉండెను. ఋక్కునకు సా అని పేరును, సామకు అముడు అని పేరును ఉండెను. మనమిద్దఱము సంతానముకొఱకు భార్యాభర్తలముగా కలియుదము అని ఋక్కైన సా సామతో అనెను. వలనుపడదు నీకంటె నాకుమహిమ యెక్కువ అని సామ చెప్పెను. వారు(సా) ఇద్దఱై చెప్పినారు. సామ ఒప్పుకొనలేదు. వారు (సా) ముగ్గురై చెప్పినారు. సామ ముగ్గురితోను కలసెను. ఎందుచేత సామ మూడు ఋక్కులతో కలసెనో అందుచేత మూడుఋక్కులతో స్తుతిచేయుదురు. మూడు ఋక్కులతో ఉద్గానము చేయుదురు. ముగ్గురతోగదా సామ కూడుకొనెను. అందు చేత ఒకనికి పలువురు భార్య లుందురు. ఒకతెకు ఏకకాలమున పలువురు పతు లుండరు. సాయును అముడును ఎందుచేత కలసికొనిరో అందుచేత సామయను పేరుకలిగినది." ఇది శాయనభాష్య సమ్మతమైన యర్థము.

ముగ్గురతోఁ కదా సోమ కూడుకొనెను. అందుచేత ఒకనికి పలువురు భార్యలుందురు. అని వేదము చెప్పుచున్నది. ఇచ్చట బహుభార్యాకరణమునకు సోమయొక్క యుదాహరణము హేతురూపముగా చెప్పబడినది. వాఁడుబుక్కులను ఏకకాలమున సోమకు భార్యలయినవి. భిన్నకాలముల గాలేదు. సో ఒకతెయే గదా ముగ్గురయినది. కనుక ఏకకాలమున బహుభార్యలు ఒకనికుందురు అనియే యర్థము. భిన్నకాలముల అనగా, ఒకతె గతించిన వెనుక మఱియొకతె, ఇట్లు వరుసగా భార్యలుందురని వివరించుట మిగుల తప్పు. ఎందుచేతననగా ఏకభార్యను సోమ గ్రహింప ననెను. "జ్యాయాన్వా అతో మమ మహిమేతి" నామహిమ నీ మహిమకంటె ఎక్కువగదా అనిచెప్పి ఒకతెను సోమ గ్రహింపదాయెను. ఒక్కతె సోమకు చాలదాయెను. కనుక సో ఇద్దఱాయెను. ఇద్దఱును ఒకతెయయిన వెనుక మఱియొకతెయై యిచ్చట చెప్పబడిన యెడల ఒకతె చాలకపోయె ననుట యసంగతము. వర్ణసయందు ఒకతెయే గదా అనగా చాలనిదియేగదా లభించును. ఇద్దఱు సోమకు చాలనందున సో ముగ్గురాయెను. సోమకు ముగ్గురు చాలిరి. సోమ ముగ్గురతోఁ కలసికొనెను. అట్లయిన ఒకతెనుగాని, ఇద్దఱునుగాని ఎవఁడును గ్రహింపకూడదా యన్నిన, ఇది విధిగాదు. భిన్నకాలములయందు ఒకతెకు పలువురు భర్తలుందురని యిచ్చట అర్థము చెప్పకూడదు. ఎందుచేతననగా ఇచ్చట ఒకతె ఒకనికే చాలదని చెప్పబడుచున్నది.

ఒకతె ఒకనికి చాలనందున, అనేకభార్యలను ఒకఁడు గ్రహించును, ఒకతె ఒకనికే చాలనందున అనేకభర్తలను ఒకతె గ్రహింపదు, అని ఈశ్రుతికర్థము. స్పష్టార్థమయి యుపసంహారమందు సహశబ్దము ప్రయోగింపబడినది. ఏకకాలమే సోమోదాహరణమందు చెప్పబడియుండుటచే ఆ సహశబ్దము పూర్వార్థమునకుగూడ అనగా పురుషవిషయమందునుగూడ అన్వయించును. ఇట్లని విద్వాంసులు వ్యాఖ్యానము చేసియున్నారు. పురుషవిషయమున ఏకకాలమును భిన్నకాలములునుంగూడ చెప్పబడినయెడల స్త్రీవిషయమున భిన్నకాలమున పతులుందురని యర్థమగును. పురుషవిషయమున ఏకకాలమే చెప్పబడినదిగాని భిన్నకాలము, ఎంతమాత్రమును చెప్పబడలేదని విశదమేగదా. కనుక భిన్నకాలసంబంధమయిన యర్థము స్త్రీవిషయమున గలుగదు. భిన్నకాలమున బహుపతులుందురేని ఒక్కతెను సోమ ఏలగ్రహింపలేదు. (వ)సహ యనుటచే భిన్నకాలముల నుందురని యర్థమగునేని (వ)బహవః అనుటచే ఏకకాలమున ఇద్దఱు భర్తలుందురనియు (వ)ఏకస్యాః అనుటచే అనేక స్త్రీలకు ఏకకాలమున అనగా ఉమ్మడిగా బహుభర్తలుందురనియు (వ)పత్యః అనుటచే ఉపపతులనేకు లుందురనియును అర్థమగునా? కనుక చెప్పినంతయే గ్రహింపవల

యనుగాని విపరీతవ్యాఖ్యలు చేయగూడదు. సామోదాహరణము వరుసకు పనికిరాదు. యోగపద్యమె యిచట పురుషవిషయమునను స్త్రీవిషయమునను, తస్మాత్తని సామోదాహరణమునకు హేతుత్వమును చెప్పుటచే చెప్పబడినది గావున, దీనివలన విధవావివాహము సాధ్యముగాదు. వరుసగా బహుపతులను గ్రహించిన ఆవివాహములెల్ల శాస్త్రీయములైన ఆపతులందఱితోడను స్వర్గలోకమున పాణిగ్రహణ సంస్కారమహిమచేత ఉండవలయును గాన, పరలోకమున అట్టి స్త్రీకి సహపతు లనేకు లుందురు. నైకస్యాబహవః అని యీ శ్రుతియే యేకకాలమునే బహుపతులను నిషేధించుచున్నది. కనుక నిది వరుసపతుల నంగీకరించెనేని, సహపతులను విధించునదియు, నిషేధించునదియు, ఈ శ్రుతియే అగును. ఇట్టి విరోధములు ప్రతిపక్షుల కేల యగపడవు. ఈశ్రుతి విధవావివాహమునకు బొత్తిగా సాధనము కాదని యిందువలన స్పష్టము. కొందఱు సహశబ్దము సాదృశ్యవాచకమనియు, సహపతులనగా సదృశులయిన పతులని యర్థమనియు చెప్పినారు. సదృశులయిన పతులనగా అర్థమేమని యడుగగా వివాహము చేసికొనిన పతులని ఉత్తరము చెప్పినారు. "వివాహము చేసికొనిన" అను నీయర్థము సహశబ్దప్రయోగము లేకయే "బహ్వ్యోజాయాః" అను చోటంబోలె పతిశబ్దమాత్ర ప్రయోగముచేత నే సంభవించును. మఱియు సాదృశ్యమిచ్చుట "వివాహముచేసికొనుట" యని యెట్లు తెలియును, అని యాక్షేపింపగా, సామోదాహరణమున యోగపద్యము చెప్పబడియేయుండగా మరల వివాహవిషయమందు ఏల చెప్పవలయును? ఆయర్థమును చెప్పకయే లభించునుగదా యనీ బదు లాక్షేపించినారు. ఇందునకు సమాధాన మేమనగా విధేయాంశము దృష్టాంతమున గమ్యమయినను, దార్ష్టాంతికమున ముఖ్యముగా వాచ్యమై యుండవలయును. కనుక సాదృశ్యార్థ మసంగతము.

ఆథర్వణవేదమునుండి.

"యా పూర్వం పతిం విత్త్వా అథాన్యం విందతే పతిం। పంచౌదనం చ తావజం దదాతో న వియోషతః। సమానలోకో భవతి పునర్భువా పరః పతిః। సోఽజం పంచౌదనం దక్షిణా జ్యోతి షగ్ం దదాతి॥" అని యుదాహరించి,

అజాపంచౌదన దానమువలన పునర్భూవును దిధిషువును, ఘమ్మానలోకమున నుందు రని యర్థమును వ్రాసి ఇది విధవా వివాహసాధక మని చెప్పుచున్నారు. ఇది వివాహసాధకమయినను,

"పరిప్రియాహి వః కారిః కామ్యాం సంత్రాస రే త్రిస్రియం।
హ తం కామయతే రామ నాత్రికార్యా విచారణా॥" అగ్నిపురాణము.

“పరిప్రియాహీత్యాది యజుస్సును తాను కామించిన స్త్రీకి వినబడునట్లు చదివిన, ఆమె యతనిని కామించును, ఇందులకు సంశయములేదు” అనునది వ్యభిచారవిధాయక మేల గాదు ?

ఈపాపులకు ఏకలోక నివాసముక్తాలకు ఒకదానవిశేషమే చెప్పబడియున్న నుండవచ్చునుగాని, వివాహము ధర్మ్యమని చెప్పబడలేదు. దీన, సంస్కారహీనులై, చాతుర్వర్ణ్యములో చేరక ఈపునర్వివాహనిషేధములకు గురికాని జాతుల స్త్రీలు ద్వితీయభర్తను గ్రహించిన, వారలకు గతి చెప్పబడియుండును కాని, యిది సాధ్వులకెల్ల పునర్వివాహవిధిగాదు. మఱియు ఇది వివాహ సాధకమయిన, “యస్మే మాతా ప్రలులుభే విచరం త్యపతివ్రతా తన్మే రేతః పితా వృఙ్క్తామ్” అనునదియు వ్యభిచారవిధాయక మగును. పూర్వపక్షులు ఇద్దఱు భర్తలతో తృప్తి తీరక పదుగురు పదునొకండ్రు భర్తలనుం గూడ వేదమువలన సాధించుచున్నారు.

అథర్వవేదమునుండి,

“ఉత య త్పతయో దశ స్త్రియాః పూర్వే అబ్రాహ్మణాః ।
బ్రహ్మా చే ద్ధస్త మగ్రహీత్ । స ఏవ పతి రేకధా ।
బ్రాహ్మణా ఏవ పతి ర్న రాజన్యో న వైశ్య త త్సూర్యః ప్రబ్రువా నితి
పంచేభ్యో మానవేభ్యః ॥”

అని యుదాహరించి, “పూర్వము బ్రాహ్మణులు కానివారు పదిమంది భర్తలైనను బ్రాహ్మణుఁడు గనుక హస్తమును గ్రహించెనా, వాఁడొక్కఁడే పతి. బ్రాహ్మణుఁడేగాని రాజుగాఁడు వైశ్యుఁడుగాఁడు; ఇట్లు సూర్యుఁడు ఐదుగురు మానవులకు చెప్పుచున్నాఁడు;” అని యర్థము వ్రాసి ఈవచనము ఏకాదశ వివాహములను స్త్రీకి విధించుచున్నదని వాదించుచున్నారు.

ఈ పతిత్వము ఐహికమా ఆముష్మికమా ? ఐహికమయిన, కడమ పదుగురుగాని, అందు కొందఱుగాని, ఒకఁడుగాని, ఉండఁగానా పోయినవెనుకనా ? ఉండఁగానే అయినయెడల, బ్రాహ్మణుఁడు, క్షత్రియ వైశ్యశూద్రుల యొక్క భార్యలను, బాలకులు అన్య లడుగుదురను భయముచేత చేతనున్న ఫలమును ఎంగిలిచేసినట్లు, వారికి పనికిరాకుండ నొకక్షణములో చేయవచ్చును. ఇదియే ప్రత్యర్థమయిన పలుగురకిని కల్పవృక్షము. పోయిన వెనుకనే అయినయెడల బ్రాహ్మణుఁడు గ్రహించిన బ్రాహ్మణుఁడే పతి యని చెప్పవలయునా ? పోయిన వెనుక ఇహమున ఎవఁడు గ్రహించిన, వాఁడే

పతిగాదా? ఆముష్మికమయిన, ఈపదుగురలో అజాపంచౌదనమిచ్చినవాడా బ్రాహ్మణుడా? బ్రాహ్మణుడే అయిన అజాపంచౌదన ఫలమేమి? ఈబ్రాహ్మణునితరువాత నలుగురు బ్రాహ్మణులు దానిని గ్రహించిన అప్పు డది ఎవరిది? వీ రందఱును, 'వారవధూశిఖామణిని వంతులు పెట్టుక స్వీకరింపుడీ, మీరును మీరుమీరు మఱి మీరును మీరును మీరు మీరునుక్,' అని పూర్వులు చెప్పినట్లు జరిగింతురా? లేక సుందోపసుందోపాఖ్యానమగునా? తరువాత కొందఱు రాజన్యులు కొందఱు వైశ్యులును వచ్చిన, వారు చచ్చిన, అప్పు డెవనిది? ఇట్టిప్రమాణములను వ్రాయుటచేతనే పూర్వపక్షులది కక్ష్యాతీత వాదమని విశద మగుచున్నది. ఇది వైశ్య శూద్రకన్యలను పలువురు అడిగిన బ్రాహ్మణుడును గూడనడిగిన వానికేగాని యితరుల కీయగూడదని చెప్పుచున్న దని తోచుచున్నది. ఈయధర్మమును, ధర్మశాస్త్రములయందు ఒకటి నిషేధించి మఱియొకటి నిషేధింపకపోలేదు. పరమాధర్మమయినను, జరిగినను జరుగకపోయినను, పూర్వయుగములయందు పౌనర్భవునికి బంధుత్వముమాత్ర మంగీకరింపబడినది. ఈయుగమున నదియును పరాశరులవారిచేత నిషేధింపబడినదిగదా. బృహత్పరాశరులవారును,

పరపూర్వాగర్హణము.

"పరపూర్వాస్త్రియాః పుత్రా న పిండం నోదకక్రియాః।
కన్యాయాః పూర్వభర్తా చ ధర్మాధర్మా వవాప్యతే॥"

'పరః పూర్వః పతి ర్యస్యాః సా పరపూర్వా,' పూర్వ మింకొక పతి కలిగియుండినస్త్రీ పరపూర్వ. దానికి పుత్రులు లేరు; పుత్రులుపుట్ట రని యర్థము కానేరదు గావున, పుట్టెడువారికి పుత్రత్వము లేదని భావము. పుత్రత్వము లేదనుటచే జాతిసంస్కారములు లే వనిభావము. పరపూర్వకు పుత్రులు లేరు గాన పిండోదకక్రియలు లేవు. కన్యావస్థయందు వివాహమాడిన పూర్వభర్తయు ధర్మాధర్మములను పొందును; అని స్పష్టపఱిచిరి.

ఇచ్చట పుత్రులు పూర్వభర్తవలన గలిగినవారు చెప్పబడి రనగూడదు. అట్లయిన, ఆదియే ఋషిహృదయమయిన భర్తృశబ్దమునకుంబోలె పుత్రశబ్దమునకును విశేషణమేల్ల ప్రయోగింపబడదు. మఱియు నిచట పునర్భువుమాత్రమే నిషేధింపబడెననిగాని స్వైరిణిమాత్రమే నిషేధింపబడెననిగాని చెప్పకూడదు. అట్లయిన పునర్భూశబ్దమేగాని స్వైరిణీశబ్దమేయేల ప్రయోగింపబడదు?

ఈనిషేధమును తప్పించుకొనుటకయి పూర్వపక్షులు పరపూర్వయనగా నికృష్టవానిని వదలి యుత్కృష్టవానిని సేవించుచున్న స్త్రీయని యర్థమును

కల్పించినారు. వారి కాయపార్థమెట్లు లభించె ననిన, మనుస్మృతిలో "న ద్వితీయశ్చ సాధ్వీనాం క్వచిద్భర్తోపదిశ్యతే" అను పునర్వివాహ నిషేధప్రకరణములో-సరి యే రెండవపతి కూడదు, ఎక్కువజాతివానిని వివాహము చేసికొనుట మిక్కిలి ప్రశస్తమని శాస్త్రము చెప్పుచున్నదిగదా, ఆరెండవపతి ఎక్కువ జాతివాడైనను కూడదా యను నాకాంక్షయందు,

"పతిం హిత్వాపకృష్టం స్వ ముత్కృష్టం యా నిషేవతే ।
నిం ద్యైవ సాభవే ల్లోకే పరపూర్వేతి చోచ్యతే ॥" మను.

"క్రిందిజాతిపతిని విడిచి మీదిజాతిపతిని ఎవతె సేవించునో అది లోకమున నింద్యయే యగును. పరపూర్వయనియును చెప్పబడును." అని మనువు చెప్పియున్నాడు. ఇచ్చట ప్రతిపక్షులకు ఉత్కృష్టాపకృష్ట పరపూర్వాశబ్దములకు అర్థము తెలియలేదు. ధర్మశాస్త్రములోను అందులో మనుస్మృతిలోను ఉత్కృష్టాపకృష్టశబ్దములు జాతిపరములు.

౧. "జాత్యుత్కర్షో యుగేజ్ఞేయః ।" యాజ్ఞవల్క్యులవారు.

౨. "నోత్కృష్టశయ్యాసనయో ర్నాపకృష్టస్య చారుహేత్ ।"
[మార్కండేయపురాణము.

మనువు:—

"అక్షమాలా వసిష్ఠేన సంయుక్తా ధమయోనిజా ।
సారంగీ మందపాలేన జగా మాభ్యర్హణీయతామ్ ॥"

3. "ఏతా శ్చాన్యా శ్చ లోకేస్మి న్నపకృష్టప్రసూతయః ।
ఉత్కర్షం యోషితః ప్రాప్తాః స్వైః స్వై ర్భర్తృగుణైః శుభైః ॥"

౪. "తపోబీజ ప్రభావై స్తు తే గచ్ఛన్తి యుగే యుగే ।
ఉత్కర్షం చాపకర్షం చ మనుష్యే ష్విహ జన్మతః ॥"

౫. "యో లోభా దధమో జాత్యా జీవే దుత్కృష్టకర్మభిః ।
తం రాజా నిర్ధనం కృత్వా క్షిప్రమేవ ప్రవాసయేత్ ॥"

౬. "శరః క్షత్రియయా గ్రాహ్యః ప్రతోదో వైశ్య కన్యయా ।
వసనస్య దశా గ్రాహ్యా శూద్ర యోత్కృష్టవేదనే ॥"

౭. "కన్యాం భజన్తీ ముత్కృష్టం న కించిదపి దాపయేత్ ।
జఘన్యం సేవమానాం తు సంయతాం వాసయేద్గృహే ॥"

౮. "శుచిరుత్కృష్ట శుశ్రూషు ర్మృదువా గనహంకృతః ।
బ్రాహ్మణాద్యాశ్రయో నిత్య ముత్కృష్టాం జాతి మశ్నుతే ॥"

గ. "సహాసన మభి(పేప్సు రుత్కృష్టే నాపకృష్టజః ।
కట్యాం కృతాంకో నిర్వాస్యః స్ఫిచం చా స్యావక ర్తయేత్ ॥"

ఇట్లు ఉత్కృష్టాపకృష్ట శబ్దములు జాతిపరములుగానే ప్రయోగింపబడు చున్నవి. కుల్లూకభట్టాచార్యులవారును ఆ రెండు శబ్దములను జాతిపరములు గానే వివరించియున్నారు. ఇది పరపూర్వా లక్షణము గాదు. లక్షణమ వేఱుగా నున్నది.

" పరపూర్వాస్త్రియ స్త్వన్యాః సప్తప్రోక్తాయథాక్రమం ।
పునర్భూ స్త్రివిధా తాసాం స్వైరిణీ తు చతుర్విధా ॥"

అను నిత్యాది శ్లోకములచే నారదులవారు చెప్పియున్నారు.

మఱియు వృద్ధపరాశరులవారు పితృగృహనివాసమును అక్షతయోని విధవకు విధించినారు:—

" విధవాయా భవే త్కన్యా నిర్దోషా భర్తృవర్జితా ।
తస్యా వాసః పితు ర్వేశ్మ సలజ్జా చైవ సర్వదా ॥

"విధవగాని, నిర్దోషయై పతిచే విడువబడినదిగాని, అగుకన్య తండ్రి యింట నుండవలయును." పునర్భవమును పితృగృహనివాసమును ఒక్కతెకే చెప్పబడినవి. ఎట్లనిన—

" యా పత్యావా పరిత్యక్తా విధవా వా స్వ యేచ్ఛయా ।
ఉత్పాదయే త్పునర్భూత్వా స పౌనర్భవ ఉచ్యతే ॥
సా చే దక్షతయోనిః స్యా ద్గత ప్రత్యాగతాపివా ।
పౌనర్భవేణ భర్త్రా సా పునస్సంస్కార మర్హతి ॥" మనుః.

" యది సా బాలవిధవా బలా త్త్యక్తాథవా క్వచిత్ ।
తదా భూయస్తు సంస్కార్యా గృహీతా యేనకేనచిత్ ॥"

బ్రహ్మపురాణము.

ఇచ్చట వృద్ధపరాశరమందును బ్రహ్మవచనముల మూడింటను విధవాశబ్దము కలదు. కన్యా, బాలా, అక్షతయోని ఇవి సమములు. భర్తృవర్జితా, పత్యాపరిత్యక్తా, బలాత్త్యక్తా, సమములు, వృద్ధపరాశరులవారు 'పరపూర్వస్త్రియాః' అని పునర్భవమును నిషేధించినారు. 'విధవా యా భవే త్త'ని పితృగృహనివాసమును విధించినారు. ఇట్లు సకల ధర్మశాస్త్రములను వీక్షించి కలియుగ ప్రధానమగు పారాశరమును నిషేధించుచున్నది గాన ఎల్ల యధర్మములతోడ

నైనను ఈయుగమున నీవివాహము సంభవింపదు. ఇది వివాహముగా దనియు, పునర్భువు భార్య గా దనియు, రెండవవాడు పతి గా దనియు, వీరియందా సంజ్ఞలు ఔపచారికము లనియు, ఇచటనే స్పష్టమయియున్నది. ఈయ ధర్మము మనువులో వివాహములయందు చెప్పబడలేదనియు, స్త్రీధర్మముల యందు నిషేధింపబడినదనియు ఆపద్ధర్మములయందు వాగ్దత్తకుం గూడ నిషేధింపబడిన దనియును విశదపఱుపబడినది. ఇది దాయభాగప్రకరణ మందు చెప్పబడినది. అందులో అదాయాదపుత్రులలో పౌనర్భవుడు చెప్ప బడినాడు. అందులోను సంకరపుత్రులలో చెప్పబడినాడు. అచ్చట ఈ వివాహము పౌనర్భవలక్షణము నవలంబించి చెప్పబడినదిగాని ప్రత్యేకముగా చెప్పబడలేదు.

ఎట్లనిన మనుస్మృతి నవమాధ్యాయము:—

"పుత్రాన్ ద్వాదశ యా నాహ నృణాం స్వాయంభువో మనుః ।
తేషాం షడ్బంధుదాయాదాః షడదాయాద బాంధవాః ॥" ౧౫౮.

"మనుష్యులకు స్వాయంభువమనువు పన్నిద్దఱు పుత్రులను చెప్పెను గదా. వారిలో ఆఱుగురు దాయాద బాంధవులు, ఆఱుగురు అదాయాదబాంధవులు." వా రెవ రెవ రనగా—

"ఔరసః క్షేత్రజ శ్చైవ దత్తః కృత్రిమ ఏవ చ ।
గూఢోత్పన్నో ఽపవిద్ధశ్చ దాయాదా బాంధవాశ్చషట్ ॥" ౧౫౯.

"ఔరస, క్షేత్రజ, దత్త, కృత్రిమ, గూఢోత్పన్న, అపవిద్ధులు ఆఱు గురు దాయాదబాంధవులు."

"కానీన శ్చ సహోఢ శ్చ క్రీతః పౌనర్భవ స్తథా ।
స్వయందత్త శ్చ శౌద్ర శ్చ షడదాయాదబాంధవాః ॥" ౧౬౦.

"కానీన, సహోఢ, క్రీత, పౌనర్భవ, స్వయందత్త, శౌద్రులు ఆఱుగురు అదాయాదబాంధవులు" వీరిలక్షణము లే వనగా—

"స్వే క్షేత్రే సంస్కృతాయాం తు స్వయముత్పాదయే ద్ధియం ।
త మౌరసం విజానీయా త్పుత్రం ప్రథమ కల్పితం ॥" ౧౬౬.

"తన క్షేత్రమందు, సంస్కరింపబడినదానియందు, తాను గన్నకుమారుడు ఔరసుడు, పుత్రులలో నుత్తముడుగా నెఱుగవలయును."

"యస్తల్పజః ప్రమీతస్య క్లీబస్య వ్యాధితస్య వా ।
స్వధర్మేణ నియుక్తాయాం సపుత్రః క్షేత్రజస్స్మృతః ॥" ౧౬౭.

"మృత, నపుంసక, రోగులభార్యలయందు నియోగమువలన బుట్టినవాడు క్షేత్రజుడు."

"మాతా పితా వా దద్యాతాం యమద్భిః పుత్ర మాపది ।
సదృశం ప్రీతి సంయుక్తం సజ్ఞేయో దత్త్రిమః సుతః ॥" ౧౬౮.

"తల్లిగాని, తండ్రిగాని, పుత్రాభావరూపమగు నాపదయందు, సవర్ణుడును ప్రీతియుక్తుడును అయిన యేపుత్రుని ఉదకపూర్వకముగా నిత్తురో వానికి దత్త్రిముడని పేరు."

"సదృశం తు ప్రకుర్యాద్యం గుణదోషవిచక్షణం ।
పుత్రం పుత్రగుణైర్యుక్తం సవిజ్ఞేయస్తు కృత్రిమః ॥" ౧౬౯.

"గుణదోషము లెఱిగినవాడును, పుత్రగుణములు కలవాడును, అనగా పిండోదకము లిచ్చువాడును, సవర్ణుడును, అయిన ఎవడు పుత్రుడుగా జేసికొనబడునో వాడు కృత్రిమపుత్రుడు."

"ఉత్పద్యతే గృహే యస్తు న చజ్ఞాయేత కస్య సః ।
స గృహే గూఢ ఉత్పన్న స్తస్య స్యాద్యస్య తల్పజః ॥" ౧౭౦.

"ఒకనిభార్యయందు వానియింటనే మఱి యెవనివలననో వీనివలన వానివలన నని తెలియక పుట్టినవాడు గూఢోత్పన్నుడు, వాడు తన తల్లియొక్క మగనికి చెందును."

"మాతాపితృభ్యా ముత్సృష్టం తయో రన్యతరేణ వా ।
యం పుత్రం పరిగృహ్ణీయా దపవిద్ధ స్స ఉచ్యతే ॥" ౧౭౧.

"తల్లిదండ్రులచేతగాని, వారిలో నొకరిచేతగాని, పారఱవైవబడి పుత్రుడుగా స్వీకరింపబడినవాడు, అపవిద్ధు డనబడును."

"పితృవేశ్మని కన్యా తు యం పుత్రం జనయే ద్రహః ।
తం కానీనం వదే న్నామ్నా వోఢుః కన్యాసముద్భవం ॥" ౧౭౨.

"తండ్రియింట వ్యభిచారమువలన కన్య గనిన కుమారుడు కానీనుడు. దాని నెవరు వివాహమాడునో వానికి జెందును."

"యా గర్భిణీ సంస్క్రియతే జ్ఞాతాజ్ఞాతాపి వా సతీ ।
వోఢుః స గర్భో భవతి సహోఢ ఇతి చోచ్యతే ॥" ౧౭౩.

"వివాహకాలమందు గర్భిణిగా నుండిన, ఆగర్భము సహోఢజుడనబడును. సంస్కర్తకు జెందును."

"క్రీణీయాద్యస్త్వపత్యార్థం మాతాపిత్రోర్యమంతికాత్ ।
స క్రీతకః సుతస్తస్య సదృశో సదృశోపి వా ॥" ౧౭౪.

"సదృశ్యుని గాని అసదృశ్యునిగాని ఎవనిని పుత్రార్థమై తల్లిదండ్రులవలన ఎవడు కొనునో వాడువానికి పుత్రుడు, క్రీతుడనబడును."

"యా పత్యా వా పరిత్యక్తా విధవా వా స్వయేచ్ఛయా ।
ఉత్పాదయేత్పునర్భూత్వా స పౌనర్భవ ఉచ్యతే ॥" ౧౭౫.

"ఏస్త్రీ, పతిచే విడువబడినదైనను, పతిని విడిచినదైనను, విధవయైనను, స్వేచ్ఛచే నైనను, కాకపోయినను, మరలనొకని (భార్య)యై ఎవనిని కనునో వాడు పౌనర్భవుడనబడును."

"సా చేదక్షతయోనిః స్యాద్గతప్రత్యాగతాపి వా ।
పౌనర్భవేన భర్త్రా సా పునస్సంస్కారమర్హతి ॥ ౧౭౬.

"ఆస్త్రీ (అనగా త్యక్తయేని విధవయేని అయి స్వేచ్ఛచేగాని అన్యథాగాని మరలనొకనిభార్య యగుస్త్రీ) పౌనర్భవభర్తచేతను, పోయి మరల వచ్చిన యెడల కౌమారభర్తచేతను, అక్షతయోని యై యున్న యెడల, మరల సంస్కారమును పొందవలయును."

ఈ "పునస్సంస్కారమర్హతి" యను వచనమువలన జరుగు వివాహము వలన పుట్టినవానికి పౌనర్భవ సంజ్ఞ లేదనియు, వాడు ఔరసుడేయనియు, కొందఱు వ్రాయంతురు. 'యా' 'సా' యను యచ్ఛబ్దతచ్ఛబ్దములయొక్క నిత్య సంబంధముచే, రెండు శ్లోకములును కలసి,

'ఏస్త్రీ అన్యుని ఆశ్రయించునో, దానికొడుకు పౌనర్భవుడు, అది యక్షతయోనియైన పునసంస్కారమును పొందవలయును.'

అని యర్థమగుచుండగా, పునస్సంస్కృతాసుతుడు పౌనర్భవుడే యని తెల్లమై యుండగా, పునస్సంస్కృతాసుతుడు పౌనర్భవుడు కా డనుట విశృంఖలి యాశ్చర్యకరముగా నున్నది. ప్రథమశ్లోకమున ద్వితీయుని గైకొను

స్త్రీయెల్లను అనగా పరపూర్వ యెల్ల చెప్పబడినది. రెండవశ్లోకమున, అక్షతయోనినిమాత్ర ముద్దేశించిన సంస్కారము చెప్పబడినది. అంతియకాని పౌనర్భవసంజ్ఞ తప్పింపబడలేదు. ద్వాదశ పుత్రులయందు, ప్రతిస్మృతియందు అక్షతయోని పుత్రుడే పౌనర్భవుడుగా చెప్పబడినాడు. రెండవవాడు కూడ చెప్పబడినాడు.

" అక్షతాయాం క్షతాయాం వా జాతః పౌనర్భవః సుతః ।"

అగ్నిః. యాజ్ఞవల్క్యః

" అక్షతా భూయస్సంస్కృతా పునర్భూః ॥" విష్ణుః.

" అక్షతాయాం క్షతాయాం వా జాతో పౌనర్భవో మతో ।" లోహితః.

" కన్యైవాక్షతయోని ర్యా.

పునర్భూః ప్రథమాప్రోక్తా పునస్సంస్కారకర్మణా ॥" నారదః.

" యా వా క్లీబం...పునర్భూ ర్భవతి ।" వసిష్ఠః.

" క్లీబం విహాయ పతితం...పౌనర్భవో జాతః ॥" కాత్యాయనః.

ఇట్లు సకలస్మృతులచేతను విశేషించి మనుస్మృతిలోని యీ శ్లోకములచేతను అక్షతయోని పుత్రుడు పౌనర్భవుడే యని చెప్పబడుచున్నాడు.

" మాతాపితృవిహీనో య స్త్యక్తో వా స్యాదకారణాత్ ।

ఆత్మానం స్పర్శయే దస్మై స్వయందత్త స్సుతః స్మృతః ॥" ౧౭౭.

"తల్లిదండ్రులులేని వాడయినను, నిష్కారణముగా త్యజింపబడిన వాడయినను, తన్ను స్వయముగా నెవ డెవని కర్పించుకొనునో, వాడు వానికి స్వయం దత్తు డను పుత్రుడు."

" యం బ్రాహ్మణ స్తు శూద్రాయాం కామా దుత్పాదయే త్సుతం ।

స పారయన్నేవ శవ స్తస్మా త్పారశవః స్మృతః ॥" ౧౭౮.

" ఎవనిని కామముచే బ్రాహ్మణుడు శూద్రస్త్రీయందు కనునో, వాడు జీవించియే శవము గనుక పారశవు డనబడును."

అధర్మ్యములైన సంస్కారములెల్ల నిందు చెప్పబడినవి. ఏలనిన పుత్రవతీ గర్భిణీ విధవా సంస్కారములు చెప్పబడినవి. ఇవి యధర్మ్యములని యష్టమాధ్యాయమందు మనువే చెప్పి యున్నాడు.

కన్యాశబ్దార్థము.

" పాణిగ్రహణిక మంత్రా స్తు కన్యాస్వేవ ప్రతిష్ఠితాః ।

నాకన్యాసు క్వచి న్నృణాం లుప్తధర్మక్రియా హి తాః ॥" ౨౨౬.

"మనుష్యులకో అయిన పాణిగ్రహణమంత్రములు కన్యలయందే స్థాపింపబడియున్నవి." అనగా మంత్రములలో కన్యాశబ్దమున్నది. కనుక పాణిగ్రహణ మంత్రములు కన్యలకే చెప్పబడినవి. "అకన్యలకో అన్న, ఎప్పుడును ఏర్పడలేదు. ఆయాకన్యలు ధర్మక్రియారహితలుగదా."

కన్య యనగా నక్షతయోని.

"సా తు స్వైచ్ఛ ద్వరారోహా కన్యాహ మితి ప్రార్థివ।
ప్రాదాచ్చ తస్యై కన్యాత్వం పున స్స పరమద్యుతిః॥" భారతము.

"కుంతీదేవి సూర్యునితో తాను కన్య గావున సంగమించుటకు ఒప్పుకోనకపోయెను. అయినను ఆయన సంగమించి కన్యాత్వము నిచ్చిపోయెను." ఇందువలన అక్షతయోని కన్యయనియు, క్షతయోని కన్యనితో ధర్మక్రియలు లేవనియు, స్పష్టము. కన్యయనగా అనూఢ.

"వివాహితాయాః కన్యాయాః కన్యాత్వం నైవ విద్యతే।
కన్యాయాశ్చ వివాహేన సంబంధః పృథివీశ్వర॥" మార్కండేయః.

"వివాహిత యయినదానికి కన్యాత్వము లేదు. కన్యకే గాని యన్యకు వివాహములేదు." ఇందువలన అవివాహిత కన్యయనియు, వివాహిత కన్యనితో ధర్మక్రియలు లేవనియును స్పష్టము. కనుక, గర్భిణీపుత్రవతీ విధవాసంస్కారములు మనువే నిషేధించె నని స్పష్టము. కనుక పుత్రవతీ, గర్భిణీ, పునర్భువులకు ధర్మాధికారము లేదు. కనుక నే యాజ్ఞవల్క్యులవారు, 'ఔరసో ధర్మపత్నీజః' అనుటచే ఈ ముగ్గురును ధర్మపత్నులు గారని చెప్పినారు. ఇచ్చట కన్యాశబ్దముయొక్క యర్థము నెఱుంగక పూర్వపక్షులు "దశవర్షా భవేత్కన్యా" అను ప్రమాణమువలన, మంత్రములయందు దశవర్షయే చెప్పబడినదని వచించినారు. అది యజ్ఞానము. ఎట్లనిన, మనువే.

"త్రింశద్వర్షో వహేత్కన్యాం హృద్యాం ద్వాదశవార్షికీం।
త్ర్యష్టవర్షోఽష్టవర్షాం వా ధర్మే సీదతి సత్వరః॥"

అని పండ్రెండేండ్లదానిని వివాహము చేసికొనవలయు నని చెప్పినాడు.

ఉక్తప్రమాణములచే అవివాహితాక్షతయోనికే వివాహముగాని తదితరులకు లేదని స్పష్టముగదా. ఇట్లుండగా, పూర్వపక్షులు, "లుప్తధర్మక్రియాః" అను విశేషణము వ్యభిచారిణులకే అన్వయించుననియు, విధవలు భర్తలను గూర్చి యేమి, దైవములను గూర్చి యేమి, ధర్మములను చేయుట కాక్షేప

లేదుగాన వారిపుం దీని శేషణము అన్వయింప దనియు, కనుక పాణిగ్రహణ మంత్రాస్తు అను శ్లోకమునందలి అకన్యలు వ్యభిచారిణులుగాని విధవాదులు గారనియు కుయుక్తి చేసినాదు. వ్యభిచారిణులకు గూడ ఎవనితో వ్యభిచారమో వానిని గూర్చి ధర్మక్రియలు కలవు.

"సకామాయాం తు కన్యాయాం సంగమే నాస్త్యతిక్రమః।
కింత్వలంకృత్య సత్కృత్య స ఏ వైనాం సముద్వహేత్॥" నారదః.

అన్యులతో ధర్మక్రియలు ఇరువురకును లేవు. కనుక "నాకన్యాసు" అనునది వివాహితలకు చెంద దనగూడదు.

ఈధర్మరహితలయొక్క సంస్కారములను మనువు అపవాదముగా చెప్ప లేదు. ఇవి యపవాదమైన "నాకన్యాసు" అను నిషేధము నిరవకాశమగును. మఱియు, "వ్యభిచారాత్తు వర్ణానాం" అనుటచే వర్ణసంకరుడైన గూఢోత్పన్నుడు, దాయాదుడనియు, కానీన సహోఢజ పౌనర్భవులదాయాదు లనియును చెప్పినాడు. కనుక పౌనర్భవుడు వర్ణసంకరు డనుటకు ఏమా క్షేపము. 'శ్రేయసః శ్రేయసో లాభే పాపీయా దన్రిక్థ మర్హతి' యోగ్యులు లేకపోయినయెడల పాపిష్ఠుడు దాయమును పొందును' అనుటచే కానీన సహోఢజ, క్రీత, పౌనర్భవు లందఱు వర్ణసంకరులనియు, ఉత్తరోత్తరము పాపిష్ఠులనియు, అందు పౌనర్భవుడు పాపిష్ఠాగ్రగణ్యు డనియు, ఎవరికి తెల్లము గాదు?

"అప్రశస్తాస్తు కానీన గూఢోత్పన్న సహోఢజాః।
పౌనర్భవశ్చ నైవైతే పిండరిక్థాంశ భాగినః॥" విష్ణుః.

'కానీన' గూఢోత్పన్న, సహోఢజ, పౌనర్భవులు అప్రశస్తులు. వీరు పిండము నియ్యరు, రిక్థమును పొందరు.' విష్ణువే గదా ద్వాదశపుత్రులలో 'అక్షతా భూయస్సంస్కృతా పునర్భూః' అని తల్లిద్వారమున పౌనర్భవుని స్వరూపమును తెలియజతిచెను. ఆయనమతమే గదా అప్రశస్తులలో పౌనర్భవుడు అధమాధముడని.

"యాదృశం ఫల మాప్నోతి కుప్లవై స్సంతరన్ జలం।
తాదృశం ఫల మాప్నోతి కుపుత్రై స్సంతరం స్తమః॥" మనుః

"చెడుతెప్పలు నీట ముంచునట్లు కుపుత్రులు నరకమున ముంచివైతురు." కనుక ఈ సంస్కారములు అపవాదములు కావు.

పూ॥ వివాహాయోగ్యలను జెప్పుచు ఋషులు.—

"దీర్ఘ కుత్సిత రోగార్తా వ్యంగా సంస్పృష్ట మైథునా।
దుష్టాన్యగతభావా చ కన్యాదోషాః ప్రకీర్తితాః॥" నారదః.

అని క్షతయోనిని నిషేధించినారు గాని, ఊఢను నిషేధింపలే దనియు, కనుక క్షతయోని పనికిరాదు గాని ఊఢ పనికి వచ్చు ననియు, పూర్వపక్షులు వచించుచున్నారు.

ఉ॥ వివాహితలకు మరల వివాహముతో సంబంధములేదు గాన, గుణదోషములెల్ల నామహర్షులు అవివాహితలకే చెప్పిరి.

"పాణిగ్రహణమంత్రాస్తు" అని మనువున్ను, "వివాహితాయాః కన్యాయాః" అని మార్కండేయులవారును, అవివాహితకే వివాహముతో సంబంధము గాని, వివాహితకు వివాహముతో సంబంధము లే దని విధించినారు. అట్లే వరదోషములయందును,

"ఉన్మత్తః పతితః క్లీబః దుర్భగస్త్యక్తబాంధవః।
కన్యాదోషాశ్చ యే పూర్వా ఏష దోషగణో వరే॥" నారదః.

క్లీబాదుల కీయగూడ దని చెప్పబడియున్నదిగాని, సన్న్యాసి కీయగూడదని నిషేధము లేదు. కనుక సన్న్యాసికిని కన్యనీయవచ్చు నని పూర్వపక్షులు సిద్ధాంతము కల్పింప వచ్చును. సన్న్యాసికి వివాహముతో సంబంధములేదు. కనుక వరదోషములెల్ల అసన్న్యాసికే చెప్పబడినవి. అట్లే వివాహితకు వివాహముతో సంబంధమే లేనందున, కన్యాదోషము లెల్ల అవివాహితలకే చెప్పబడినవి. దుష్టయయినను వివాహసంబంధము కలదానిని వివాహమాడిన అది వివాహము కాకపోదు. వివాహసంబంధము లేనిదానిని వివాహమాడిన నది వివాహము కానేరదు.

సన్న్యాసిని వివాహమాడిన నది వివాహము కానేరదుగాని, దుర్భగుని అనగా కురూపిని వివాహమాడిన నది వివాహముకాదా? అట్లే వ్యంగను అనగా అంగహీనురాలిని వివాహమాడిన నది వివాహ మెట్లు గాకపోవును? వివాహ సంబంధములేని వివాహితను అనగా విధవాదులను వివాహము చేసికొనిన అది వివాహ మెట్లగును? కనుక పునర్భువు మొదలగువారియం దెల్ల ఆయా సంజ్ఞలు ఔపచారికములు అయి యున్నవి. వివాహితకు వివాహ సంబంధము లేదని ప్రతిమహర్షియు కతకః కన్యాశబ్దమును వివాహయోగ్యవాచకముగా ప్రయోగించుటచే తెలియబఱచినాడు. ప్రతిపక్షులకు కన్యాశబ్దము యొక్క యర్థము తెలియనందున ఆయంశము బోధపడినది గాదు. దోషములకే కన్యా

దోషములని పేరు పెట్టియున్నారు. "వివాహితాయాః కన్యాయాః కన్యాత్వం నైవ విద్యతే" యని మహర్షులు స్పష్టపఱచినందున కన్యాదోషము లనగా అవివాహితా దోషములు అనియే యర్థముగదా.

"అవిప్లుత బ్రహ్మచర్యో లక్షణ్యాం స్త్రియ ముద్వహేత్। [లక్ష్యాః]
అనన్యపూర్వికాం కాంతా మసపిండాం యవీయసీమ్॥" యాజ్ఞవ

"గృహస్థ స్సదృశీం భార్యాం విందేతా నన్యపూర్వాం యవీయసీమ్."

గౌతమః.

"అనన్యపూర్వికను వివాహము చేసికొనవలెయును." అనన్యపూర్విక యనగా పూర్వమందు అన్యుడు ఏవతెకు లేడో అది, అనగా పరపూర్వ. సంగమమునుమాత్రమే చెప్పెననుటకు ప్రమాణము లేదుగాన 'దానముచేతగాని ఉపభోగముచేతగాని అప్పటికి అన్యునిది కానిది' అని యర్థము.

"'ఏవం స్నాతక తాం ప్రాప్తో ద్వితీయాశ్రమకాంక్షయా।
ప్రతీక్షేత వివాహార్థ మనింద్యాన్వయసంభవామ్।
అరోగా దుష్టవంశోత్థా మశుల్కా దానదూషితామ్।
అనన్యపూర్విక్షాం లక్ష్మీం శుభలక్షణసంయుతామ్॥" వ్యాసః.

"ఉద్వాహితాపి యా కన్యా న స్యాత్సంప్రాప్తమైథునా।
పున స్సంస్కార మర్హేత యథా కన్యాతథైవ సా॥"

"వివాహిత యైనను అక్షతయోనియైయున్న యెడల అవివాహితవలెనే మరల సంస్కారమును పొందదగినది" అనుటచేత వివాహవిధులెల్ల అవివాహితలకేగాని అన్యలకు చెప్పబడలేదని స్పష్టము. ఈ 'యుద్వాహితా' యను నపవాదమునకుగతి యిదివఱకే చూపబడినది.

ఆపస్తంబులవారు వివాహానర్హలను చెప్పుచు,

"దత్తాం, గుప్తాం, ద్యోతామ్, ఋషభాం, శరభాం, వినతాం, వికటాం, ముండాం, మూషికాం, సాంకారికాం, రాతాం, పాలీం, మిత్రాం, స్వనుజాం, వర్ష కారీం చ వర్జయేత్॥" అని దత్తను నిషేధించినారు.

"వాచాదత్తా, మనోదత్తా, అగ్నింపరిగతా, సప్తమం పదంనీతా, భుక్తా ప్రసూతా గృహీతగర్భాచేతి స ప్తవిధా పునర్భూః, తాం గృహీత్వా న ధర్మం న ప్రజాం విందేత్." అని బోధాయనులవారు, "వాచాదత్త మొదలుకొని గృహీతగర్భవఱకు ఏడుగురు పునర్భువులు, వారిని గ్రహించి ధర్మముచేయ

గూడదు. వారివలన సంతానమును పొందకూడదు.' అని నిషేధించినారు. ప్రతిపక్షులు లేదనినను వివాహితకు మరల వివాహమును నిషేధించునట్టి వచనము లిట్లు అనేకములున్నవి. ఇందు క్షతయోని యగు నన్యూఢకన్న నక్షతయోనియైన యూఢ యధమ యని యిదివఱకే తెలియజేయబడెను. 'భర్త్రా సా సంస్కర్తవ్యా ప్రాయశ్చిత్తాభిః క్రమాత్' అని ఒకపునర్భవమునకే ప్రాయశ్చిత్తము చెప్పబడినది. "సా చేత్పునః ప్రదుష్యేత్తు...కృచ్ఛ్రం చాంద్రాయణం స్మృతమ్" అని రెండువ్యభిచారములకు ప్రాయశ్చిత్తములు కలవు. కనుక వ్యభిచారమునకన్న వివాహము అధికపాపము. కనుక పునస్సంస్కృతాక్షతయోని, సంస్కృతక్షతయోనికన్న నధమ యని సిద్ధాంతము. కనుకనే నారదులవారు, "కన్యైవాక్షతయోని ర్యా...చతుర్థీ ప్రకీర్తితా," అని ముగ్గురు పునర్భువులను నలుగురు స్వైరిణుల లక్షణములతోను చెప్పి, ఆవెంబడి,

"పునర్భువాం విధి స్త్వేష స్వైరిణీనాం ప్రకీర్తితః ।
పూర్వాపూర్వా జఘన్యా సా శ్రేయసీ తూత్తరోత్తరా॥"

"పునర్భువులయందును స్వైరిణులయందును ఇది విధి. పూర్వపూర్వ అధమురాలు, ఉత్తరోత్తర శ్రేష్ఠురాలు"—అనగా అక్షతపునస్సంస్కృత కంటె, క్షతసంస్కృత, దానికంటె నన్యునికీయబడిన వాచాదత్త, శుల్కదత్త, ఈవరుసను, ప్రాశస్త్యప్రాశస్త్యములను చెప్పినారు. కనుక పునర్భువు లందఱిలోను, అక్షత పునసంస్కృతయే అధమురాలు! దానినే పూర్వపక్షులు అందఱిలోను ఉత్తమ యన గోరుచున్నారు.

పూ॥ ఇంతయధర్మ్యములయిన, ఈసంస్కారము లెందునకు చెప్పబడినవి?

ఉ॥ "నాపుత్రస్యలోకో౽స్తి." వసిష్ఠః. "పుత్రహీనునికి పరలోకము లేదు." కనుక పుత్రాభావమందు సుపుత్రులు లభింపనియెడల, పాపిష్ఠపుత్రుడైనను లభించును గాక యని, చెప్పబడినవి. ధర్మమునకై ఈ సంస్కారములు కానందున, కామమునకై వేఱే చెప్పబడి యున్నందున, చెడిపోయిన వారికి ఈపుత్రులు అన్యాభావమున కొంచెము ఉపయోగింతురు గాక యని యీసంస్కారములు చెప్పబడినవి. అట్లే క్షేత్రజజనకమగు నియోగధర్మము ఔరసాభావమందు, పుత్రార్థముగాని మఱియెందునకును గాదని స్పష్టమయియున్నది. పుత్రాభావమను నాపదయందు. తన్నివారణమునకై దత్తపుత్రస్వీకారమని ఎల్లవారికిని విదితమే. ఇదియున్నది. కృత్రిమపుత్రగ్రహణము పుత్రార్థమని తల్లక్షణమందే చెప్పబడినది. భార్యయొక్క వ్యభిచారమువలన గలిగిన గూఢోత్పన్నుడు ఆపదయందు పుత్రార్థ

ముగా దేని మతి యేల? పాఅపేక్షబడినవానిని తెచ్చి పుత్రుని చేసికొనుట అపదయందు పుత్రార్థముగా దేని మతియేల? పుత్రవతీగర్భిణీ వివాహములు, ధర్మమునకు పనికి రానివి 'పుత్రార్థముగాని యెడల మతియేల? ఈసంస్కారములచే అపుత్రుడును, అగర్భమును, సంస్కర్తకు జెందును. లేనియెడల "కానీనః కన్యకాజాతో మాతామహసుత శ్చసః।"(యాజ్ఞవల్క్యః), 'కన్యయందు బుట్టినవాడు కానీనుడు. వాడు మాతామహునికి జెందును.' కనుక 'వోఢుః కన్యాసముద్భవం' 'వోఢుః సగర్భో భవతి' అనుటచే అపుత్రునికొఱకును అగర్భముకొఱకును ఈసంస్కారములని స్పష్టము. క్రీతునిలక్షణమే, 'అపత్యార్థమైకొనబడినవాడు' అనిగదా. క్రయమునకు ఎవడును లభింపని యెడల, పుట్టబోవువాడు తనకు జెందుటకొఱకయి అన్యభార్యా సంస్కారము. ధర్మముకొఱకయిన, భార్యార్థమయిన, ఇందఱకన్నను పౌనర్భవుడు అధముడును, అదాయాదుడును, అపిండదుడును, ఎట్లగును? పుత్రవతీసంస్కారము పుత్రస్వామ్యముకొఱకు, గర్భిణీసంస్కారము గర్భస్వామ్యముకొఱకు అట్లే పునర్భూసంస్కారము పౌనర్భవస్వామ్యముకొఱకు. ఈపుత్రులను గోరుట యెప్పుడనగా,

"అపుత్రేణైవ కర్తవ్యః పుత్రప్రతినిధిః సదా।"

"ఎప్పుడైనను పుత్రహీనుడే య్యాప్రతినిధులను చేసికొనవలయును" ఈ విధి బ్రహ్మచారులకుగాదు. ఎందుచేత ననగా,

"అనేకాని సహస్రాణి కౌమార బ్రహ్మచారిణాం।
దివం గతాని విప్రాణామకృత్వా కులసంతతిమ్॥" మనుః.

"పెక్కువేలమంది కౌమార విప్రబ్రహ్మచారులు కులసంతతి చేయకయే స్వర్గమును పొందిరి" అనిమనువుచెప్పినాడు. కనుక ఈవిధి గృహస్థులకు; కనుకనిది గార్హస్థ్యముకొఱకు గాదని స్పష్టము. అనగా భార్యార్థము గాదనిస్పష్టము. పునర్భువు ప్రథమభార్యగా కూడదు.

"అపుత్రేణ సుతః కార్యో యాదృక్ తాదృక్ ప్రయత్నతః।
పిండోదకక్రియాహేతో ర్నామసంకీర్తనాయ చ॥"

అని మనువునుండి యని వైద్యనాథదీక్షితులవారుదాహరించినారు.

"అపుత్రకుడైనవాడు, ఎట్టివానినో ఒకనిని ప్రయత్నపూర్వకముగా పుత్రుని జేసికొనవలయును. ఎందులకనగా పిండోదకక్రియలకొఱకును, తన పేరు భూమిమీద నుండుటకును." అట్లే మనువును,

‘‘క్షేత్రజాదీ న్సుతా నేతాన్ ఏకాదశ యథోదితాన్।
పుత్రప్రతినిధీ నాహుః క్రియాలోపా న్మనీషిణః॥’’

“ఈ క్షేత్రజాది పుత్రులను పదునొకరిని వరుసగా క్రియాలోపమును నివారించుటకొఱకుగాను పెద్దలు పుత్రప్రతినిధులనుగా చెప్పినారు.” అట్లే బృహస్పతి—

‘‘ఆజ్యం వినా, యథా తైలం సద్భిః ప్రతినిధీకృతం।
త థైకాదశపుత్రా స్తు పుత్రికౌరస యో ర్వినా॥’’

“నేయి లేనియెడల నూనె, యెట్లు ప్రతినిధి చేయబడుచున్నదో, అట్లే కూతురును ఔరసుడును లేనియెడల ఏకాదశపుత్రులును ప్రతినిధులుగా జేసికొనబడుచున్నారు.” కనుక, పుత్రార్థమగు, నధర్మమిదియని స్పష్టము. అట్లయిన మన పూర్వపక్షుల కక్కఱలేదు, భార్యార్థమే వారికి కావలయును.

మనువు (౧౦౨)-వ శ్లోకమందు “అప, ద్యపత్యప్రాప్తి, శ్చ” యని నియోగప్రకరణమును ముగించి, “దాయభాగం, నిబోధత” అని యారంభించిన దాయప్రకరణములో ఈ సంస్కారములనెల్ల, చెప్పి ఈ ప్రకరణమును,

“అయ ముక్తో విభాగో వః పుత్రాణాం చ క్రియావిధిః।
క్రమశః, క్షేత్రజాదీనాం ద్యూతధర్మం నిబోధత॥”

“ఇదిగో దాయభాగమును చెప్పితిని” అనియు, ఇందులో సంకీర్ణమయి యున్న పుత్రప్రతినిధుల గ్రహణమును వరుసగా క్షేత్రజాది పుత్రులను గ్రహించువిధమును చెప్పితిని” అనియు,ముగించెను. అటుపైన ద్యూత ప్రకరణ మారంభించెను. కనుక ఈ సంస్కారములు పుత్రార్థము గాని మఱియెందునకునుగావు. ఇవి ధర్మ్యసంస్కారము లనుట ప్రకరణమునకు విరుద్ధము. పుత్రాభావమున పౌత్రుడు, తదభావమున అధివేదనము, మరల నధివేదనము, తరువాతపుత్రిక, దౌహిత్రుడు, పుత్రికాపుత్రుడు, భాతృపుత్రుడు, వరుసగా వీరెవ్వరును లభింపనియెడల, పరిశుద్ధజన్ములలో తనభార్యకు మాత్రము దేహ సంబంధముగల క్షేత్రజుడు, తదలాభమున ఆసంబంధమును లేక దాన సంబంధముగల దత్తుడు, తదభావమున దానసంబంధమును లేక విచిత్రుడగు కృత్రిమపుత్రుడు; తదభావమున సంకరాగ్రగణ్యుడయిన గూఢోత్పన్నుడు, తదభావమున సాంకర్యముచేతనైనను దేహసంబంధములేనివాడు పాఱవేయబడినవాడు, తరువాత సంకరులలో అసంస్కృతావ్యభిచారమువలన పుట్టిన కానీనుడు, తరువాత అట్టివాడే మఱియొకడు, తరువాత క్రీతుడు, తరువాత ఇరువురయు దోషమువలన గలిగినవాడు పౌనర్భవుడు.

అర్హతిశబ్దార్థము.

ప్రతిపక్షులు స్మృతివచనములయందలి సంస్కృతశబ్దములకు స్మృతిసంప్రదాయ సిద్ధమయిన యర్థమును చెప్పుట లేనే లేదు గదా, సంస్కృతభాషకు సామాన్యముగా అనుకూలించునర్థమునయినను చెప్పుటలేదు. మఱియేమనిన, అసంస్కృతశబ్దములు దేశభాషలలో పామరజనములచేత ఏయర్థమందు ప్రయోగింపబడుచున్నవో ఆయర్థమునే స్మృతులకు చెప్పుచున్నారు. పునర్భూలక్షణమందు "సాచేదక్షతయోనిః స్యాత్పున సంస్కార మర్హతి" అని యున్నది. 'అక్షతయోనియైనదానికి పునసంస్కారము చేయవలయును' అని యర్థము. ఈవచనమునకు—'పునసంస్కారమునకు అక్షతయోనికి అధికారము కలదు' అనగా 'కన్యకట్లో అట్లే ఈయకన్యకును వివాహయోగ్యత కలదు'—అనియర్థము చెప్పుచున్నారు. పునస్సంస్కారాధికారమే దీనికున్నయెడల దీనిపుత్రుడు అదాయాదుడును అపిండదుడును పాపిష్ఠుడును ఏల యగును? దీనికి పునస్సంస్కారాధికారము ఎంతమాత్రమును లేదు. 'అర్హతి' యనునది యోగ్యతావిశేషమును మాత్రమే చెప్పునదికాదు. అది దోషమును నే చెప్పగలదు.

"నోన్మత్తాయా న కుష్ఠిన్యా న చ యా స్పృష్టమైథునా ।
పూర్వం దోషానభిఖ్యాప్య ప్రదాతా దండమర్హతి॥" మనుః.

"పూర్వము దోషములు చెప్పి కన్యనిచ్చువాడు శిక్షకు అర్హుడుగాడు."

"క్షేత్రేష్వన్యేషు తు పశుః సపాదం దండమర్హతి॥" మనుః.

"అన్యక్షేత్రమందు పశువును మేపినవాడు ఒకటిరెయుంపాతిక దండుగకు అర్హుడు."

"పాణిముద్యమ్య దండం వా పాణిచ్ఛేదనమర్హతి ।
పాదేన ప్రహరన్ కోపాత్పాదచ్ఛేదనమర్హతి॥" మనుః.

"చేయెత్తిగాని, గఱ్ఱ యెత్తిగాని, కొట్టినవాడు, పాణిచ్ఛేదనమున కర్హుడు; పాదముతో కోపమున తన్నినవాడు పాదచ్ఛేదనమున కర్హుడు."

"వైశ్యస్సర్వస్వదండస్స్యాత్సంవత్సరనిరోధతః ।
సహస్రం క్షత్రియో దండ్యో మౌండ్యం మూత్రేణ చార్హతి॥" మనుః.

"వైశ్యుడు క్షత్రియాగమనము చేసిన, ఒకసంవత్సరము ఖయిదులోనుంచి వాని సర్వద్రవ్యమును రాజు, హరింపవలయును. క్షత్రియుడు బ్రాహ్మణీగమనము చేసిన వేయిపణములు దండ్యుడు. గాడిదమూత్రముతో మౌండ్యమునకు అనగా బోడిగుండు చేయింపబడుటకు అర్హుడు. ఇచ్చట నెల్లదోషమునే

అర్హతి చెప్పుచున్నది. కనుక 'అర్హతి' యోగ్యతనే చెప్పుననుట తప్పు. 'పునస్సంస్కారమర్హతి' అనగా యోగ్యత చెప్పబడినదని పూర్వపక్షులు భ్రమపడుచున్నారు. పాపముపోవుటకు, నరకము తప్పుటకు, జాతినిలుచుటకును, పాతకములకుప్రాయశ్చిత్తముగా "పునస్సంస్కార మర్హతి" అను వచనము చేత ధర్మశాస్త్రములయందు పునస్సంస్కారము విధింపబడుచున్నది. ఎట్లనిన

"అజ్ఞానాత్ప్రాశ్య విణ్మూత్రం సురాసంస్పృష్టమేవ చ।
పునస్సంస్కార మర్హంతి త్రయో వర్ణా ద్విజాతయః॥" మనుః.

"శకృత్ప్రాశనమును, మూత్రపానమును, సురాసంస్పృష్ట ప్రాశనమును అజ్ఞానముచే జేసిరేని ద్విజాతులు ముగ్గురును పునస్సంస్కారమున కర్హులు." పునస్సంస్కార మనుధర్మమును కోరినవారు, అజ్ఞానముచే శకృత్ప్రాశనము మూత్రపానమును చేయవలయుననియు, అట్లుచేసిన పునస్సంస్కారమునకు యోగ్యులగుదురనియును అర్థముకాదు. మఱియేమనిన, ఈయకార్యముల వలన వారికి ఉపనయన సంస్కారఫలము అనగా ప్రథమసంస్కారఫలము నశించు ననియు, పునరుపనయనము చేసికొననియెడల జాతిభ్రష్టులగుదురనియు, తాత్పర్యము.

"మ్లేచ్ఛైర్గతానాం చోరైర్వా కాంతారే వా ప్రవాసినాం।
భక్ష్యాభక్ష్య విశుద్ధ్యర్థం తేషాం వక్ష్యామి నిష్కృతిమ్॥
పునః ప్రాప్య స్వదేశం చ వర్ణానా మానుపూర్వశః।
కృచ్ఛ్రాంతే బ్రాహ్మణస్తు పునస్సంస్కార మర్హతి॥"

"అజ్ఞానాత్ప్రాశ్య విణ్మూత్రం సురాసంస్పృష్టమేవచ।
పునస్సంస్కార మర్హంతి సర్వే వర్ణా ద్విజాతయః॥" అగ్నిపు.

"మ్లేచ్ఛాదులచే బలాత్కృతులై యభక్ష్యభక్షణము చేసినవారు పునస్సంస్కారము చేసికొనవలయును. ఇందుచేత మహత్తరమయిన దోషము చెప్పబడినదిగాని, అధికారము చెప్పబడలేదు. 'పునస్సంస్కారమర్హతి' అనునది పాతకముచే ప్రథమ సంస్కారము నశించెనని తెలియజేయుచున్నది, నశింపనియెడల మరల సంస్కార మెందుకు ?

పూ॥ అట్లైన, పురుషుడు బహువివాహములయందు పునఃపునః సంస్కారమును పొందుచున్నాడు. పాతకము పోవుటకుగాదు.

ఉ॥ వివాహ సంస్కారము పురుషునికి గాదు; స్త్రీకి. ఆసంస్కారము చేయువాడు భర్త. అదే స్త్రీకి ఉపనయన సంస్కారము. అందువలన స్త్రీకి ద్విజాతిత్వము కలిగినది. పురుషునికి సంస్కారము ఉపనయనము. పాతకము నాశముచేయని యెడల దానికి అవృత్తి లేదు. స్త్రీయొక్క ప్రథమ వివాహ సంస్కారఫలమును అనగా ద్విజాతిత్వాదికమును, ఏపాతకము నాశము చేసినది?

పూ॥ అక్షతయోనిత్వమును వైధవ్యమును.

ఉ॥ అట్లైన, ఈసంస్కారము ఐచ్ఛికమా, విహితమా? పూ॥ ఐచ్ఛికము.

ఉ॥ కనుక ప్రథమసంస్కారము నశింపలేదు. కనుక ఈ సంస్కారము స్త్రీకి ఆవశ్యకముగాదు. పురుషునికొఱకా యనిన,

"దేవదత్తాం పతిర్భార్యాం విందతే నేచ్ఛయాత్మనః।
తాం సాధ్వీం బిభృయా న్నిత్యం దేవానాం ప్రియ మాచరన్॥
ప్రజనార్థం స్త్రియః సృష్టాః సంతానార్థంతు మానవాః॥
తస్మాత్సాధారణో ధర్మః శ్రుతౌ పత్న్యా సహోదితః॥" మనుః.

"దేవత లిచ్చినదానినే భార్యనుగా భర్త వివాహము చేసికొనవలయును. తానొక తెచ్చి యుంచుకొనగూడదు. (అనగా సంస్కారముచేసికొనియే భార్యను గ్రహింపవలయును;) దానిని సదా పోషింపవలయును. కనుటకు స్త్రీలును వంశవృద్ధికొఱకు పురుషులును సృజింపబడినారు. కనుక భార్యతో కూడనే ధర్మమును చేయవలయునని వేదము చెప్పుచున్నది." "ధర్మము చేయవలయు" ననుటచే సంస్కారవిధి ధర్మపత్నికి గాని పునర్భువునకు గాదు.

"ఔరసో ధర్మపత్నీజః...అక్షతాయాం క్షతాయాం వా జాతః పౌనర్భవః సుతః।" ఇత్యాది బహుప్రమాణములచేత పునర్భూ ధర్మపత్ని గాదు. కామార్థమగు సంస్కారమా యనిన;

"కామతస్తు ప్రవృత్తానా మిమాః స్యుః క్రమశో వరాః॥" మనుః.

"కామముకొఱకు ఈక్రిందివర్ణములవారుతగుదురు." అని చెప్పబడియున్నది గాని, అచ్చటగాని మఱియెచ్చటగాని పునర్భువు చెప్పబడలేదు. కనుక నీసంస్కారము కామముకొఱకును ఆవశ్యకముగాదు. పుత్ర ప్రతినిధులయందు చెప్పబడినదిగా పున పుత్రప్రతినిధికొఱకుఅని, విశదము. పుత్రవతీ సంస్కా

రమువలెనే ఇదియును పుత్రప్రతినిధికాఁడు అని సిద్ధాంతము. కనుకనే అది ధర్మాధికారము లేనిదిగాన దానిని ధర్మార్థము గ్రహింపఁగూడదని చెప్పుచు, ఎవఁడైననొకఁడు ఒకవేళ దానిని గ్రహించిన, మరల సంస్కరింపవలయు నని శాస్త్రము చెప్పుచున్నదిగాని, అది సంస్కారాధికారము కలదిగాన దానిని గ్రహింపవచ్చును, అని చెప్పుటలేదు. కనుక ఈమనుశ్లోకములకు,

౧. ''మృతేభర్తరి యా నారీ త్యక్త్వ వ త్యథ తం స్వయం।
సవర్ణా జ్జనయేద్గర్భం భర్తుః పౌనర్భవం సుతమ్॥
౨. యది సా బాలవిధవా బలాత్త్యక్తాఽథవా క్వచిత్।
తదా భూయ స్తు సంస్కార్యా గృహీతా యేన కేనచిత్॥
౩. త్యక్త్వా భర్తృగృహం గచ్ఛే ద్యది దోషం వినాపునః।
భర్త్రాపి సా సంస్కర్తవ్యా ప్రాయశ్చిత్తాదిభిః క్రమాత్॥
౪. స్త్రీణాం పునర్వివాహ శ్చ దేవరా త్పుత్రసంతతిః।
స్వాతంత్ర్యం వా కలియుగే నకర్తవ్యంకదాచన॥'' బ్రహ్మపురాణము.

''ఎవఁడైననొకఁడు, దానిని మరల గ్రహించెనేని సంస్కరింపవలయును; రెండవవానిని వదలి భర్తృగృహమున కేదోషములేకరెండ, మరలపోయిన, భర్త ప్రాయశ్చిత్తాదిచే వరుసగా సంస్కరింపవలయును.'' దీనియందేమియు దోషము లేనియెడల ప్రాయశ్చిత్తమేల? కనుక రెండవవానియొద్దకు పోవుట యను దోషమునకు ప్రాయశ్చిత్తము. 'పత్యా వా పరిత్యక్తా' యను వాళ్బ్దమునకు 'త్యక్త్వ వ త్యథ తం.స్వయమ్' అనియు, 'సజాతీయే ష్వయంప్రోక్తస్తనయేషు మయావిధిః' అను యాజ్ఞవల్క్యవచనమునకు 'సవర్ణాత్,'అనియు, ఒకరిని విడిచి మఱియొకరిని అనగా ఎన్నివందలమంధ్రైనను, వివాహము చేసికొనినను, ఇంక మఱియేమిచేసినను సరియే అక్షతయోనిగా మాత్రముండిన జాలును, అని పూర్వపక్షులు అర్థముచేసిన 'గతప్రత్యాగతా' యనువచనమునకు, 'త్యక్త్వాభర్తృగృహం గచ్ఛేత్త' నియు; (గతా=వెడలిపోయినది ప్రతి=మరలి, ఆగతా=వచ్చినది) 'అక్షతయోనిః' అను పదమునకు 'దోషం. వినా' అనియు; 'పౌనర్భవేన' అనుదానికి 'యదిగృహీతా యేన కేనచిత్' అనియు; 'పునస్సంస్కార మర్హతి' అనుదానికి 'భూయస్తు సంస్కార్యా,' 'సంస్కర్తవ్యా' అనియు; బ్రహ్మపురాణము, వ్యాఖ్యానము చేసియున్నది. ఇందు, ''భర్తృగృహం' 'భర్త్రాపిసంస్కర్తవ్యా' అనుటచే కొమారుడే భర్తగాని అన్యుడు భర్తగాడనియు, అన్యులం దోవ్యవహార మౌపచారికమనియు,

కౌమారునికే భార్యగాని రెండవవానికి భార్యగాదనియు, రెండవవానిని కై కొనుట పాప మనియు, రెండవవానికి స్వీయ గాదనియు స్పష్టము.

"గతప్రత్యాగతా" అను పదమునకు 'లేచిపోయి మరల భర్తయింటికి వచ్చినది' అనునర్థము 'పరిత్యక్తా' అనుదానితో మాత్ర మన్వయించును గాని, 'విధవా' అనుపదముతో అన్వయింపదు; కావున ఈ యర్థమును కల్పించితిమని పూర్వపక్షులు వచించినారు. దేనితో నన్వయించిన, దానికే చెప్ప బడెనని యేల గ్రహింపరాదు. భర్త చచ్చిన యెడల మరల భర్తృగృహమున కేల వచ్చును? భర్తయుండిన రావచ్చును. పరిస్కారము కావచ్చును. బ్రహ్మ పురాణమందును 'విధవా' 'త్యక్తా' అని యిరువురును చెప్పబడిరి. అందు "త్యక్త్వా భర్తృగృహం గచ్ఛే" త్తనునది త్యక్తతో మాత్ర మన్వయించును గాని దానికే ప్రాయశ్చిత్తమును, సంస్కారమును. అట్లే మనుస్మృతి యందును గ్రహింపవలయును.

ఎవడయిన నొకపాపిష్ఠుడు ఔరసాదిపుత్రులను బొందు యోగ్యతను కోల్పోయి, పాపాత్మురాలయిన పునర్భువును గ్రహించిన, దానియందొక పుత్రుడు గల్గిన ఆపాపిష్ఠుడును సర్వాభావమున ఈపాపిష్ఠునికి ఉపయోగించును గాక యని, ధర్మశాస్త్రము ఒకసంస్కారమును చెప్పగా అది ధర్మ్య వివాహ మని వ్యవహరించుటకన్న పొరబాటేమున్నది.

పూ॥ అక్షతను సంస్కరింపగా పుత్రునియందు స్వామ్యము కలిగినది. క్షతకు సంస్కారములేదు. తత్పుత్రునియందు స్వామ్య మెట్లు గలుగును?

ఉ॥ తద్భర్తకు శుల్కమిచ్చినయెడల పుత్రునియందు స్వామ్యము కలుగును. అట్లని నారదులవారు చెప్పియున్నారు.

"పునర్భువాం విధి స్త్వేష స్వైరిణీనాం ప్రకీర్తితః।
పూర్వా పూర్వా జఘన్యా స్యా చ్ఛ్రేయసీ తూత్తరోత్తరా॥
అపత్య ముత్పాదయితు స్తాసాం యా శ్శుల్కతోఽహృతాః।
అశుల్కోపహృతాయాం తు క్షేత్రిక స్యైవ తద్ధనమ్॥"

"వారిలో శుల్కమిచ్చి గ్రహించిన దానియందు పుట్టినవాడు బీజికి జెందును; శుల్కమీయక గ్రహించిన దానియందు పుట్టినవాడు క్షేత్రికి జెందును."

"జాతా యే త్వనియుక్తాయా మేకేన బహుభి స్తథా।
అరిక్థభాజస్సర్వే స్యు ర్బీజినా మేవ తే సుతాః॥
దద్యు స్తే బీజనే పిండం మాతాచే చ్ఛుల్కతో హృతా!
అశు ల్కాపహృ తాయాం తు పిండదా వోఢు రేవతే॥"

"అనియుక్తయందు, ఒకనికిగాని పలువురకుగాని పుట్టినవారు దాయహీనులు, వారు ఉత్పాదకులకే సుతులు. అయినను, 'తల్లిగనుక శుల్కముచే హరింపబడెనా వారు బీజికే పిండము నీయవలయును. శుల్కమీయక గ్రహింపబడిన, వారు క్షేత్రికే పిండము నీయవలయును." కనుక సంస్కార శుల్కములచే పౌనర్భవులయందు ఉత్పాదకునికి స్వామ్యము కలుగును. అనగా వానిచేతి పిండమునకు హక్కుగలుగును. ఆపిండముకై ఇన్నిమార్గములు పూర్వ యుగములయందు చెప్పబడినవి. ఇంతచేసినను, వీనికి ఈపౌనర్భవత్వమయినను జన్మమాత్రముచేత గలుగదు. ఎట్లనిన,

"పౌనర్భవం తు తనయం జాతమాత్రం సమానయేత్।
కృత్వా పౌనర్భవష్టోమం జాతమాత్రస్య తస్య వై॥
సర్వాన్స్య కుర్యా త్సంస్కారా ఞ్జాతకర్మాదికా న్నరః।
కృతే పౌనర్భవష్టోమే సుతః పౌనర్భవ స్తతః॥" కాళికాపురాణము.

"పౌనర్భవుని పుట్టినవెంటనే తెప్పింపవలసినది. తెప్పించి పుట్టినవెంటనే వానికి పౌనర్భవష్టోమము చేయవల్లసినది. చేసి, జాతకర్మాది సంస్కారములనెల్ల చేయవలసినది. పౌనర్భవష్టోమము చేసినతరువాత వాడు పౌనర్భవుడగును." అయినను వీడు క్షత్రియజనితు డయిన వీనికి రాజ్యము లేదు.

"ఔరసః క్షేత్రజ శ్చైవ దత్తః కృత్రిమ ఏవచ।
గూఢోత్పన్నో ఽపవిద్ధ శ్చ భాగార్హా స్తనయా ఇమే॥
కానీన శ్చ సహోఢ శ్చ క్రీతః పౌనర్భవ స్తథా।
స్వయందత్త శ్చ దాస శ్చ ష డిమే పుత్రపాంసవః॥
అభావే పూర్వపూర్వేషాం పరా న్సమభిషేచయేత్।
పౌనర్భవం స్వయందత్తం దాసం రాజ్యే న చాభిషేచయేత్॥"

"పూర్వాపూర్వులు లేనియెడల ఉత్తరోత్తరునికి రాజ్యాభిషేకము చేయవలయును. పౌనర్భవ స్వయందత్త దానులను మాత్రము రాజ్యమున నియోగింప గూడదు."

క్షత్రియునికేగాని అన్యునికి రాజ్యాధికారములేదు. పౌనర్భవునికి జాతి లేదు గనుక క్షత్రియుడు గాడు. 'రాజధర్మాన్ ప్రవక్ష్యామి' అని మనువు సప్తమాధ్యాయ మారంభించి ద్వితీయ శ్లోకమున—

"బ్రాహ్మ్యం ప్రాప్తేన సంస్కారం క్షత్రియేణ యథావిధి।
సర్వ స్యాస్య యథాన్యాయం కర్తవ్యం పరిరక్షణమ్॥"

"యథావిధిగా బ్రాహ్మ్యసంస్కారమును అనగా ఉపనయన సంస్కారమును పొందినక్షత్రియుడు, ఈసమస్తముయొక్కయు రక్షణమును యథాన్యాయముగా చేయవలయును" అని చెప్పెను. కనుక ఉపనయనసంస్కారము పొందిన క్షత్రియునికేగాని రాజ్యాధికారము లేదు.

"సర్వవర్ణేషు తుల్యాసు పత్నీష్వక్షతయోనిషు।
ఆనులోమ్యేన సంభూతా జాత్యా జ్ఞేయా స్తఏవతే॥" మనుః.

"సకలవర్ణములయందును, సవర్ణలును, పత్నులును అనగా ధర్మభార్యలును, అక్షతయోనులును, అగువారియందు పుట్టినవారు తల్లిదండ్రులజాతి గలవారు అగుదురు." పునర్భువుద్వితీయునికి పత్నిగాదు. కనుక పౌనర్భవునికి జాతి లేదు. కనుకనే ఉపనయనాది సంస్కారము లేదు. కనుకనే,

"ద్వితీయేన తు యః పిత్రా సవర్ణాయాం ప్రజాయతే।
అవావట ఇతి ఖ్యాతః శూద్రధర్మా స జాతితః॥" దేవలః.

"రెండవ తండ్రివలన సవర్ణయందు పుట్టినవాడు అవావటు డనబడును, వాడు జాతిచే శూద్రతుల్యుడు."

"వ్రతహీనా న సంస్కార్యాః స్వతంత్రా స్వేవ యే సుతాః।
ఉత్పాదితాః సవర్ణేన వ్రాత్యాఇవ బహిష్కృతాః॥" దేవలః.

"సవర్ణునిచేత స్వతంత్రలయందు పుట్టింపబడినవారు వ్రతహీనులు, వారికి సంస్కారము చేయకూడదు. వారు వ్రాత్యులవలె బహిష్కృతులు." వ్రాత్యులవలెననుటచే ఉపనయనసంస్కారము లేదని యర్థము. ఎట్లనిన,

"ద్విజాతయః సవర్ణాసు జనయంత్యవ్రతాం స్తు యాన్।
తాన్ సావిత్రీపరిభ్రష్టాన్ వ్రాత్యానితి వినిర్దిశేత్॥" మనుః.

"సవర్ణలయందు ద్విజాతులకు పుట్టినవారు ఉపనయన సంస్కారరహితులైనయెడల వ్రాత్యులనబడుదురు." పురుషునికి సంస్కారమనగా ఉపనయనము. అదియే ప్రధాన సంస్కారము గావున, ఆశబ్దము నిరుపపదముగా ప్రయోగింపబడినయెడల ఉపనయనమునే తెలియజేయును. ఎట్లనిన,

"అజ్ఞానాత్ప్రాశ్య విణ్మూత్రం సురాసంస్పృష్టమేవ చ।
పునస్సంస్కార మర్హంతి త్రయోవర్ణా ద్విజాతయః।
వపనం మేఖలాదండో భైక్షచర్యా వ్రతాని చ।
నివర్తంతే ద్విజాతీనాం పునస్సంస్కార కర్మణి॥" మనుః.

క్షౌరము, మౌంజి, దండము, భిక్ష, వ్రతములును పునస్సంస్కారమందు కూడవు అనుటచే, పునస్సంస్కారము పునరుపనయనమని స్పష్టము. కనుక వ్రాత్య సంస్కారముగాక తక్కిన జాతకర్మాది సంస్కారములు కల్గవు. కనుకనే కాళికాపురాణమున 'సర్వాం స్తు కుర్యాత్సంస్కారాన్ జాతకర్మాదికాన్ నరః' అని యున్నది. బ్రాహ్మసంస్కారమును క్షత్రియత్వమును లేవుగాన వీనికి రాజ్యము లేదు. ఈ పౌనర్భవుడుమాత్రమేకాక వీని తల్లిదండ్రులును బహిష్కృతులని తెలియగవలయును. ఎట్లనిన,

"పునర్భూశ్చాపి తద్భర్తా తౌ పుభౌ స్మృతినిందితౌ।
సద్భిర్విగర్హితౌ స్యాతాం సర్వకర్మ బహిష్కృతౌ॥" గౌతమః.

"పునర్భువును దానిమగడును, ఇద్దఱును స్మృతినిందితులు, పెద్దలచేత గర్హింపబడినవారు. సర్వకర్మబహిష్కృతులు."

పూ॥ ఏదియేమయినను సరియేగాని, అక్షతయోని సుతుఁడగు పౌనర్భవునికి మాత్రము నింద్యతలేదు.

ఉ॥ కనుకనే లోహితమహర్షి —

"అక్షతాయాం క్షతాయాం వా జాతౌ పౌనర్భవౌ సుతౌ।
తౌ చాతినిందితౌ పాపౌ పుత్రాభాసౌ ప్రకీర్తితౌ।
అకీర్తికారకౌ బంధుజనానాం దూషితౌ ఖలౌ।
అతినైచ్యం గతౌ హేయౌ ధర్మశాస్త్రవిదూషితౌ।
పితృదోషైకజనకౌ న యోగ్యౌ యస్య కస్యచిత్॥"

"అక్షత పునర్భువునందును క్షతపునర్భువునందును పుట్టిన పౌనర్భవులిద్దఱును అతినిందితులు, పాపులు, పుత్రాభాసులు, అని చెప్పబడినారు. వా

రుభయులు బంధుజనులకు అకీర్తికారకులు, దూషితులు, ఖలులు, అతినీచులు, వదలి వేయవలసినవారు. ధర్మశాస్త్రములయందు దూషింపబడినవారు, తండ్రికి దోషమునే కలుగజేయువారు. ఎవ్వనికైనను యోగ్యులుగారు.'' అని యత్తతారోని పుత్రుని కోనియాడెను.

పూ॥ అట్లయిన బోధాయనులవారు మనోదత్తను కూడ పునర్భువు అన్నారు. వాచాదత్తను కూడ పునర్భువన్నారు. ఇప్పటివివాహము లెల్ల నట్టివే. కనుక మనతల్లులందఱు పునర్భువులు, మనమెల్ల పౌనర్భవులము.

ఉ॥ నియత ప్రథమసంబంధము గలదియే, పునస్సంబంధముచేత పునర్భువని బోధాయనులవారి యభిప్రాయము. కానియెడల వరణభంజక వచనములు విరోధించును.

"స్త్రీపుంసయో స్తు సంబంధే వరణం ప్రాగ్విధీయతే।
వర్ణానా గ్రహణం పాణేః సంస్కారోఽయం విలక్షణః
తయో రనియతం ప్రోక్తం వరణం దోష దర్శనే॥" నారదః.

"దోషము గపడిన, వరణము అనియతము."

"ప్రతిశ్రుత్యా న్యధర్మసంయుక్తాయ న దద్యాత్॥ గౌతమః.

"వాగ్దానము చేసినను అధర్మయుక్తుని కీయగూడదు."

మఱియు మనువు వాగ్దత్తకును పతిమృతియందు నియోగమునే చెప్పెను. దానిని మూడు యుగములకే చెప్పెను. ఈయుగమున కేమిధర్మమో చెప్పలేదు. కనుక, నియోగమునకు ప్రతికూలముగా, ఇతరమహర్షులు విధించిన పునర్దానము కలియుగమున కని వ్యవస్థాపింపవలెయును.

"అద్భి ర్వాచా చ దత్తాయాః మ్రియే తాథ వరో యది।
నచ మంత్రోపనీతా స్యా త్కుమారీ పితు రేవ సా॥" వశిష్ఠః।

"ఉదక దానమును వాగ్దానమును అయినవెనుక వరుడు మృతిబొందిన, మంత్రసంస్కారముగాకయుండిన అకన్య తండ్రికే చెందును." "నచ తౌ దంపతీ స్యాతాం" అను పాఠమందు "ఆ వధూవరులు భార్యాభర్తలు కారు." అని యర్థము. కొందఱు బుద్ధిమంతులు పునర్భువునుగానే, ఇచ్చుటకొఱకు ఈ స్వామ్యము మరలతండ్రి కీయబడినదని వచించినారు. ఈకన్య తండ్రీదేయన్నటచే మృతునిదిగాదని స్పష్టము. స్వామి యిచ్చుటచే రెండవ వానికి స్వక్షేత్రమగును. పూర్వునికి, కామించే పరక్షేత్రముగాదు, పునర్భవయిన స్వక్షేత్రముగాదు, పరక్షేత్రమగును, కనుక నిది పునర్భువుగాదని స్ప

ష్టము. పునర్భువునుగా ఇచ్చుటకు స్వామ్యమేల? జనకునికి స్వామ్యము లేకయే కదా ఊఢలు పునర్భువు లగుచున్నారు. పునర్భూత్వము ఈ స్వామ్యము చేత తప్పనిరియెడల దీనివలన పురుషాన్వృత పాతకముమాత్రము తప్పునా? కనుక పురుషాన్వృత పాతకము జనకునికి రాకయే పునర్భువు కాగలదానిని 'పురుషాన్వృతపాతకము చేసియే పునర్భువునుగా చేయవలసినదియని యేక విధియుండునా? కనుకనిది యథావిధిగా నిచ్చి ధర్మపత్నిని చేయవలయునని విధియని సిద్ధాంతము. ఇట్లే వ్యాసులవారును చెప్పియున్నారు.

"కన్యాశ్చస్యస్యైత్ర ప్రదాతవ్యా వాగ్దానేతు కృతే వరే।
మృతే స్యస్యైత్ర ప్రదాతవ్యా మృతే సప్తపదాత్పురా॥" వ్యాసః.

"వాగ్దానమాత్రమునకు పిమ్మట వరుడు మృతిబొందిన ఆకన్య నన్యునికీయవలసినది. సప్తపదమునకు ముందు మృతిబొందిన నన్యునికీయవలసినది." ఇందువలన సప్తపదమునకు పిమ్మట ప్రదానముకూడదు. కావునను, ధర్మ్య వివాహమునకుగాను, 'అద్భిర్వాచా చ దత్తాయాః' అని వసిష్ఠులవారే వేఱే శ్లోకముచేత పునర్దానమును విధించిరిగనుకను,

"పాణిగ్రాహే మృతే బాలా కేవలం మంత్రసంస్కృతా।
సా చే దక్షతయోనిః స్యాత్పున స్సంస్కార మర్హతి॥"

"మంత్రసంస్కార మాత్రమయిన యక్షతయోనికి మరల సంస్కారము చేయవలయును" అను వసిష్ఠవచనము సప్తపదమునకు పూర్వసంస్కారమునే చెప్పుచున్నది. శాస్త్రప్రదీపమందు పేరుచెప్పక యొకప్రమాణము వ్యాప్తమైయున్నది.

దానిని ప్రతిపక్షులు—

"పంచత్వంచే ద్వరో గచ్ఛే ద్వాగ్దానే తు కృతే సతి।
కన్యా స్యస్యైత్ర ప్రదాతవ్యా తథా సప్తపదాత్పరమ్॥"

అని యుదహరించినారు. ఈశ్లోకము పైనుదాహరించిన వ్యాసవచనముతో 'పరమ్మ' నుచోట తప్ప కడమయెల్ల యంశములను సమగ్రముగా నుండుటచేతను, సప్తపదమునకు తర్వాత అని గ్రహించితిమేని, ఇది పూర్వము విమర్శించిన సకల స్మృతులకును విరుద్ధమగుటయేకాక, సప్తపదమునకు తర్వాత ఏయవధివఱకో ఆయవధి లేక యనవస్థ యగును గనుకను, 'పరమ్మ' ను పదము 'పురా' యను పదమునకు మాఱుగా పొరబాటువలన పడిన దనియే చెప్పవలయును. లేదా, పరం=తరువాత అనగా వాగ్దానమునకు తర్వాత, ఆసప్తపదాత్ = సప్తపదమువఱకును, పునర్దానము చేయవచ్చును, అనియైనను వివరింపవలయును. కాశ్యపులవారును వానాదత్తాకుల నేడుగురను చెప్పి మంత్రసంస్కారమునకు ముందు దోషము గనపడిన అన్యునికీయవలసిన దని విధించియున్నారు.

"సప్త పౌనర్భవాః కన్యాః వర్జనీయాః కులాధమాః।
వాచాదత్తా మనోదత్తా కృతకౌతుకమంగళా।
ఉదకస్పర్శితా యాచ, యాచ పాణిగృహీతికా।
అగ్నిం పరిగతా యాచ పునర్భూప్రసవా చ యా॥"

"వాచాదత్తాదు లేడుగురును పౌనర్భవకన్యలు కులాధములు వీరిని గ్రహింపగూడదు."

"కులశీలవిహీనస్య షండాది పతితస్యచ।
అపస్మారి వికర్మస్థ రోగిణాం వేషధారిణామ్॥
దత్తామపి హరేత్కన్యాం సగోత్రోఢాం తథైవచ।
మంత్రసంస్కార రహితా దేయాఽన్యస్మైవరాయతు॥
అన్యథాతు హరన్ దండ్యో వ్యయందద్యాచ్చ సోదయమ్॥"

"మంత్రసంస్కారమీనకుముందు దోషముగపడిన, అన్యుని కీయవలయును." కనుక ననియతప్రథమ సంబంధముగల వాగ్దత్తాదులు పునర్భువులు కారనియు, మనమెల్ల పౌనర్భవులము కామనియును, సిద్ధాంతము.

మంత్రసంస్కారమునకు ముందు ఈయవచ్చుననుటచే తతఃపర మీయగూడదనియు, ఇచ్చిన పాతకమనియు, పునర్భువు పాపిష్ఠ యనియు, స్పష్టము. కనుక నే పునర్భూ పౌనర్భవాదులయన్నమును భుజింపగూడదని మహర్షులు విధించినారు. బృహత్పరాశరులవారు నిజస్మృతి పంచమాధ్యాయము-శ్రాద్ధగర్హితులు కాణః, పౌనర్భవో, రోగీ, పిశునో, వృద్ధిజీవకః; మఱియు వీని తల్లియొక్క యోగ్యతను వీనియోగ్యతను మరల చెప్పుచున్నారు—

"అన్యదత్తా తు యాకన్యా పున రన్యస్యదీయతే।
అస్యా అన్నం న భోక్తవ్యం పునర్భూ సాప్రకీర్తితా॥".

"ఒకని కీయబడి మరలనింకొకనికీయబడిన కన్య పునర్భువు, దానియన్నము భుజింపగూడదు."

"కౌమారం పతి ముత్సృజ్య యా త్వన్యం పురుషంశ్రితా।
పునః పత్యుర్గృహం యాయా త్సా పునర్భూ ద్వితీయకా॥
అసత్సు దేవరేషు స్త్రీ బాంధవై ర్యా ప్రదీయతే।
సవర్ణాయ సపిండాయ పునర్భూ స్సాతృతీయకా।
అను పుత్రాస్తు యే జాతా స్తే వర్జ్యాః హవ్యకవ్యయోః॥" అని

నారదులవారు చెప్పినట్టే ముగ్గురు పునర్భువులను నలుగురు స్వైరిణులను చెప్పి వారియందు కలిగిన పుత్రులను హవ్యకవ్యములయందు వర్జింపవలయునని చెప్పినారు. ఆదిలోనే పునర్భువుచేతియన్నమును భుజింపగూడ దని చెప్పినారు. ఇందు ప్రథమ పునర్భువుయొక్క లక్షణశ్లోకముగాక తక్కిన శ్లోకములు ఆఱును నారదస్మృతి యందలివే, ప్రథమపునర్భూ లక్షణమును మాత్రము శబ్దభేదముచే అభోజ్యాన్నతనుగూడ చెప్పుటకై, మార్చినారు. సంఖ్య రెండుస్మృతులయందును సమముగానున్నది. కనుక నారదోక్త ప్రథమపునర్భవే, అనగా పునస్సంస్కారాత్‌క్షతయోనియే బృహత్పరాశరులవారిచేతను ప్రథమగా చెప్పబడినది, అనగా అక్షతయోనియే అభోజ్యాన్నగా చెప్పబడిన దని సిద్ధాంతము. అది యభోజ్యాన్నయగుటకు సంశయ మేమి? దాని పుత్రుని యోగ్యతను ఇప్పుడే లోహితమహర్షి వెల్లడిచేసెనుగదా. కనుక పునర్భువులెల్ల అక్షతలైనను క్షతలైనను అభోజ్యాన్నలనియు, వారియందు దయోగ్యతాభేదములేగాని యోగ్యతాభేదములు లేవనియు (పౌనర్భవు లెల్లరును, అభోజ్యాన్నలనియు, అధము లనియు, పాపు లనియు) నిశ్చయము.

వీరుమాత్రమేకాక వీరిపతులుకూడ ప్రయత్నపూర్వకముగా శ్రాద్ధసమయమున వర్జింపబడవలసినవా రని, బృహత్పరాశరులవారు చెప్పినారు.

"తథైవపతయస్తాసాం వర్జనీయాః ప్రయత్నతః॥"

"పుత్రులేకుండా వారి పతులనుగూడ ప్రయత్నపూర్వకముగా వర్జింపవలయును." అంగిరస స్మృతియు బృహత్పరాశరులవారి శ్లోకమునే "అన్యదత్తాతు యాకన్యా" అను దానిని ధరించియున్నది. అందువలన నదియును అక్షతాది పునర్భవులు వారిపతులు, పుత్రులు, అభోజ్యాన్నులు హవ్యకవ్యముల కనర్హులు అని చెప్పుచున్నది.

కనుక పునర్భవము పరభార్యను గ్రహించిన పతితునికి పిండము దొరకుటకొఱకు చెప్పబడిన సంస్కారముగాని గృహస్థాశ్రమమునకొఱకు గాదనియు, కామముకొఱకు గా దనియును, స్పష్టము. కనుక నీ సంస్కారము బ్రాహ్మాది వివాహములలో చేరినది గాదు. ఎట్లనిన ప్రథమదానమువలన,

"గౌరీం దదన్నాకపృష్ఠం వైకుంఠం రోహిణీం దదత్
కన్యాం దదద్బ్రహ్మలోకం రౌరవం తు రజస్వలామ్॥" పరాశరః.

అని బ్రహ్మలోకమును, రెండవప్రదానమువలన,

"సకృత్ప్రదత్వా కస్యచిత్ కన్యాం పునర్దద్యా ద్విచక్షణః।
దత్వా పునః ప్రయచ్ఛన్ హి ప్రాప్నోతి పురుషానృతమ్॥" మనుః.

‘శతమశ్వానృతే హంతి సహస్రం పురుషానృతే’ అను పురుషానృతపాతకము పొందును. మఱియు,

"దశ పూర్వాన్ పరాన్ వంశ్యా నాత్మానం చైకవింశతిం।
బ్రాహ్మీపుత్రః సుకృతకృ న్మోచయే దేనసః పితౄన్॥" మనుః.

బ్రాహ్మాది వివాహమువలన గలిగిన సుతుడు పూర్వులను పదితరములవారిని పరులను పదితరములవారిని, తనతో ఇరువదియొక్కరిని, సుకృతము చేయువాడయిన నరకమును తరింపజేయును. పౌనర్భవుడు చెడు తెప్ప ఏటిలో ముంచునట్లు నరకమున ముంచు నని మీకు తెలియనేతెలియును. కనుక నిది బ్రాహ్మాది వివాహము గాదు. నారదులవారును ఈ యర్థమునే తెలియజేసినారు.

జాతరజస్కావివాహము లేదు.

౧. "అతో ఽ ప్రవృత్తే రజసి కన్యాం దద్యాత్పితా సకృత్ ।
మహ దేనః స్పృశే దేన మన్యథైవం విధి స్సతామ్॥
౨. సకృదంశో నిపతతి సకృత్కన్యా ప్రదీయతే ।
సకృ దాహ దదా నీతి త్రీ ణ్యేతాని సతాం సకృత్ ॥
౩. బ్రాహ్మాదిషు వివాహేషు పంచ స్వేష విధిః స్మృతః ।
గుణాపేక్షం భవే ద్దాన మాసురాదిషు చ త్రిషు ॥
౪. కన్యాయాం దత్తశుల్కాయాం శ్రేయాన్ శ్చేద్వర ఆవ్రజేత్ ।
ధర్మార్థకామసంయుక్తో వాక్యం తత్రానృతం భవేత్ ॥
౫. అష్టౌ వివాహా వర్ణానాం సంస్కారార్థం ప్రకీర్తితాః ।
బ్రాహ్మస్తు ప్రథమ స్తేషాం ప్రాజాపత్య స్తథాపరః ॥
౬. ఆర్షశ్చైవ హి దైవశ్చ గాంధర్వ శ్చాసుర స్తథా ।
రాక్షసో నపరస్తస్మా త్పైశాచ శ్చాష్టమో ఽ ధమః ॥
౭. ఏషాం తు ధర్మ్యా శ్చత్వారో బ్రాహ్మాద్యా స్సముదాహృతాః ।
సాధారణః స్యా ద్గాంధర్వ స్త్రయో ఽ ధర్మ్యా స్తతః పరమ్ ॥
౮. పరపూర్వా స్త్రియ స్త్వన్యా స్సప్త ప్రోక్తా యథాక్రమమ్॥" నారదః.

౧. "రజోదర్శనమునకు ముందు తండ్రి ఏకవారము కన్య నీయవలసినది. అన్యథా జరిగించిన వానికి మహాపాతకము గలుగును. ఇది సజ్జనులయొక్క విధి. అనగా సజ్జనులిట్లు చేయుదురు." మహాపాతకము రజస్సు అతిక్రమించుటచేత మాత్రమే యనీ చెప్పబడదు. అసకృద్దానమునకును మహాపాతకము గలుగును.

ఈ సంశయము తీఱుటకే ౨. సకృదంశో నిపతతి మొదలయిన శ్లోకమును వెంటనే చెప్పినారు. ౩. 'ఈసకృద్దానము అనగా, ఒక్కమాఱే ఇచ్చుట బ్రాహ్మాది పంచవివాహములయందును విధి, ఇందువలన రెండుదానములుగల పునర్భువు బ్రాహ్మాద్యర్థ గామి స్పష్టము. ఆసుర రాక్షస పైశాచముల యందు గుణమును బట్టి జరుగును, ఇదియును సంస్కారమునకు పూర్వమే యని యెఱుగవలయును. ఎట్లనిన వసిష్ఠులవారు—

"బలాచ్చేత్ ప్రహృతా కన్యా మంత్రైర్యది న సంస్కృతా।
అన్యస్మై విధివ ద్దేయా యథా కన్యా తథైవ సా॥" అని.

"మంత్రైర్యది న సంస్కృతా" 'మంత్రసంస్కారము కాకయుండెనా' అని చెప్పినారు. నారదులవారును ఆవిషయమునే పైశ్లోకములో తెలియజేయుచున్నారు. ర. 'కన్యకొఱకు శుల్కమిచ్చినవెనుక యోగ్యుడు వచ్చినయెడల అనగాధర్మార్థకామసంపన్నుడు వచ్చినయెడల మొదటిప్రతిజ్ఞ అబద్ధమగును.' 'వర్ణములకు సంస్కారముకొఱకు ఎనిమిదివివాహములు చెప్పబడినవి. బ్రాహ్మ, ప్రాజాపత్య, ఆర్ష, దైవ, గాంధర్వ, ఆసుర, రాక్షస, పైశాచములు. వీనియందు నాలుగు ధర్మ్యములు. గాంధర్వము సాధారణము, మూడు అధర్మ్యములు. అటుపైన పరపూర్వలు అన్యస్త్రీలువే ఏడుగురున్నారు. వారు ఏడుగురు, ఇచ్చుట 'అన్యాః' అనుటచే పరపూర్వలు అనగా అక్షతపునర్భువు మొదలగువారు పైని చెప్పబడిన బ్రాహ్మాది వివాహములలో చేరిన వారు కారు, అని స్పష్టము గదా? కనుకనే పౌనర్భవవిధిచే సంస్కరింపవలయునని బోధాయనులవారు చెప్పినారు.

"నిసృష్టా, యా, హృతా, వాపి యస్యై భర్తా మ్రియేత వా।
సా చే దక్షతయోనిః స్యాత్. గతప్రత్యాగతాపివా।
పౌనర్భవేన విధినా, పునస్సంస్కార మర్హతి॥"

వివాహమంత్రములు ఆవృత్తి సహములు కావు.

ప్రథమః ప్రశ్నః తృతీయః ఖండః.

మం॥ సోమః ప్రథమోవివిదే, గంధర్వో వివిద ఉత్తరః, తృతీయోఽగ్నిష్టేపతి స్తురీయ స్తే మనుష్యజాః.

హరదత్తభాష్యము.

సోమః ప్రథమః త్వాం వివిదే లబ్ధవాన్, తత ఉత్తరో గంధర్వః విశ్వావసుః వివిదే, తృతీ యోఽగ్ని స్తే పతిః, తురీయ స్తే మనుష్యజాః అహం

తే చతుర్థః పతిః, "సోముడు నీకు మొదటిపతి, విశ్వావసువు రెండవపతి, అగ్ని మూడవపతి, మనుష్యజాతుడనైన నేను నీకు నాలవపతిని."

'మనుష్యజాః' అనుదానిని ప్రతిపతులు అదంతమునుగా గ్రహించినారు. అదంతము బహువచనమును ఐనయెడల తురీయః అను ఏకవచనము బాధించును, అది సకారాంతమును ఏకవచనమును. అశ్లే హరదత్త భాష్యము ఏకవచనమునుగా వివరించినది.

ఇచ్చట ద్వితీయభర్త 'పంచముడను నేను' అని చెప్ప నొప్పునుగాని 'నాలవభర్తను నేను;' అని యెట్లు చెప్పవచ్చును?

పంచమః ఖండః.

మం॥ "ప్ర త్వా ముంచామివరుణస్యపాశాద్యేన త్వాబధ్నా త్సవితాసుకేతః।
ధాతుశ్చ యోనౌ సుకృతస్య లోకే స్యోనం మే సహ పత్యాకరోమి॥"

హ॥ భా॥ "ఉత్తరాభ్యాం యోక్త్రం విముంచతి. ప్రత్వాముంచామి త్వాంవరుణస్య పాశాత్ప్రముంచామి. యదిదం యోక్త్రవిమోచనం తదేవ నిరూప్యతే యేనపాశేనత్వా మబధ్నాత్ సవితాసర్వస్య ప్రేరయితా వరుణస్సుకేతః సుచిత్తః ధాతుర్యోనౌ బ్రహ్మణశ్చలోకే కీదృశే సుకృతస్యలోకే పుణ్యకర్మణోలోకే, స్యోనం తే తవ మయా పత్యా సహావస్థితిం కరోమి."

"మం॥ ఇమం విష్యామి వరుణస్య పాశం యమబధ్నీత సవితా సుశేవః।
ధాతుశ్చ యోనౌ సుకృతస్య లోకే రిష్టాం త్వాసహ పత్యాకృణోమి॥"

హ॥ భా॥ "యోక్త్రవిమోచనేన ఇమం వరుణస్య పాశం విస్రంసయామియం పాశ మబధ్నీతబద్ధవాన్ సుశేవః సుసుఖః భక్తానాంసుఖకర్తా ఇత్యర్థః ధాతుశ్చయోనౌ ఇత్యాది సమానం. అరిష్టాం అవినాశినీమ్."

వధువునకు చుట్టిన పలుపును విప్పుచు వరుడు చెప్పుమంత్రము లివి. "నిన్ను వరుణపాశమునుండి విడిపించుచున్నాను. ఏపాశముచేత నిన్ను వరుణుడు కట్టివేసెనో ఆపాశమునుండి విడిపించుచున్నాను. పుణ్యకర్మలయొక్క లోకమయిన బ్రహ్మలోకమున, నీకు, పతినైన నాతోగూడ వివాహమును గలుగజేయుచున్నాను."

ఒక స్త్రీ బ్రహ్మలోకమున ఎందఱితో నివసించును?

"ఏపాశముచే వరుణుడు నిన్ను గట్టెనో ఆయాపాశమును విప్పివేయుచున్నాను. బ్రహ్మలోకమున శాశ్వతమయిన ఉనికిని పతినైన నాతోగూడ నీకు గలుగ జేయుచున్నాను."

వరుణపాశమును ప్రథమభర్త విప్పివేసెనుగావున, ద్వితీయభర్త వరుణపాశమును విప్పువింతకు శశములకు శృంగములు మొలవవా!

దశమః ఖండః.

మం॥ "ఉదీర్ష్వాతో విశ్వావసో నమ సేడామహే త్వా।
అన్యా మిచ్ఛప్రఫవ్యగ్ం సం జాయాం పత్యా సృజ।
ఉదీర్ష్వాతః పతివతీ హ్యేషా విశ్వావసుం నమసా గీర్భిరీట్టే।
అన్యామిచ్ఛపితృషదగ్ం వ్యక్తాగ్ం స తే భాగో జనుషా తస్య విద్ధిమ హా॥

భా॥ "ఉదీర్ష్వ ఉత్తిష్ఠ అత శ్శయనాత్ హేవిశ్వావసో గంధర్వనా॥" తద్బుద్ధ్వా దండః స్థాపితః తత్సంబుద్ధిః, నమసా నమస్కారేణత్వాం ఇడానుహేయాచామహే. అన్యా మిచ్ఛ ప్రఫవ్యగ్ం ప్రథమవయసం స్త్రియమ్ ఇమాం తు మమ జాయాంపత్యా మయా సహసంసృజ యోజయ. ఉదీర్ష్వాతః శయనాదుత్తిష్ఠ, పతివతీ హ్యేషా ఛాందసా ధ్రిస్వత్వం ఏషాహిపతివతీమ యాపత్యాతద్ధితంవిశ్వావసుంనమసానమస్కారేణ గిర్భిః స్తుతిభిః ఈట్టేయాచే అతశ్చఅన్యామిచ్ఛపితృషదం పితృగేహేస్థితాం వ్యక్తాం అర్థదత్తాం అసమాప్తవివాహాం స హి తే భాగః సర్వస్వభూతో వివాహః జనుషా జన్మనా తదర్థః త్వం జాతఇత్యర్థః తస్య విద్ధి తం లభస్వ".

"ఓయి విశ్వావసుడా ఇక్కడనుండి లెమ్ము, నిన్ను నమస్కారముతో యాచించుచున్నాను. ప్రథమవయస్సులోనున్న మఱియొక స్త్రీని గోరుము. ఈనాభార్యను నాతోఁజేర్పుము. ఇక్కడనుండి లెమ్ము, ఈమె భర్తగలదిగదా. విశ్వావసుడా నిన్ను నమస్కారములతోను స్తుతులతోను యాచించుచున్నాను. కనుక తండ్రియింట నున్న వివాహముగాని యన్యస్త్రీని నీవు గోరుము. అట్టి స్త్రీలకొఱకేగదా నీవు పుట్టినవాడవు. అట్టివారినే ఆశ్రయింపుము." ఇందువలన వివాహముకాని స్త్రీలనే అనగా కన్యలనే విశ్వావసువు ఆశ్రయించునుగాన, అనగా వివాహితలను ఆశ్రయింపడుగాన, ద్వితీయవరుడు విశ్వావసువును దిధిషువును వదలిపొమ్మనుట యసంగత ప్రలాప, మఱియు 'ప్రథమవయస్సుగలదానిని' 'తండ్రియింటనున్నదానిని' అనువిశేషణములు అవివాహితా వాచకములుకానియెడల స్వభార్యావ్యావర్తకములు కావు.

"రోమకాలే తు సంప్రాప్తే సోమో భుఙ్క్తేథ కన్యకాం।
రజో దృష్ట్వా తు గంధర్వః వహ్ని స్తు కుచదర్శనే।
తస్మాదుద్వాహయేత్కన్యాం యావన్నర్తుమతీ భవేత్.॥"

అను ప్రమాణముచేత నుద్వాహితను విశ్వావసుడు ఆశ్రయింపఁడు. ద్వితీయవరుడు ఈమంత్రముల నెట్లుచ్చరించును?

ప్రథమసంస్కారఫలము నశింపదు గాన, పునస్సంస్కారమున నీ మంత్రములు అన్వయింప వని సిద్ధాంతము.

మఱియు, "పాణిగ్రహణికా మంత్రాః పితృగోత్రాపహారకాః." అని బృహస్పతియు, 'స్వగోత్రా ద్భ్రశ్యతే నారీ ఉద్వాహా త్సప్తమే పదే, అని లిఖితుడును, 'స్వగోత్రా ద్భ్రశ్యతే నారీవివాహా త్సప్తమేపదే' అనియముడును, పాణిగ్రహణమంత్రములచేత పితృగోత్రము తొలగును అని చెప్పుచున్నారు. కనుక పితృగోత్రము గలిగియున్నకన్యకు పాణిగ్రహణమంత్రములు చెప్పవచ్చును కాని పితృగోత్రము లేనియూఢకు ఆమంత్రము లెట్లు చెప్పవచ్చును? కనుక ఊఢకు పాణిగ్రహణమంత్రములు చెప్పగూడదు. ఆమంత్రములు లేక వివాహనిష్పత్తి కానేరదు.

"పాణిగ్రహణమంత్రాస్తు నియతం దారలక్షణమ్॥" మనుః.
నోదకేన న వాచా వా కన్యాయాః పతి రుచ్యతే।
పాణిగ్రహణసంస్కారా న్నియతం పతిలక్షణమ్॥" పరాశరః.

కనుక ఆమంత్రములు లేక యెవడును వివాహముచేసికొనగూడదు. ఆమంత్రములు వివాహితయందు ప్రవర్తింపవు. కనుక అవివాహితకే వివాహము కలుగును గాని వివాహితకు పునర్వివాహము సంభవింపదు.

పౌనర్భవునియధమత.

కనుక పుత్రార్థమగు సంస్కారముగాని యిది భార్యార్థము కాదు. కనుకనే భార్యలనుగూర్చిన యీవచనములును పునర్భువునకు జెందవు. ఎట్లనిన,

"సదృశస్త్రీషు జాతానాం పుత్రాణా మవిశేషతః।
న మాతృతో జ్యైష్ఠ్య మస్తి జన్మతో జ్యైష్ఠ్య ముచ్యతే॥
సమవర్ణాసు యే జాతా స్సర్వే పుత్రా ద్విజన్మనామ్।
ఉద్ధారం జ్యాయసే దత్త్వా భజేర న్నితరే సమమ్॥" మనుః.

'సజాతిస్త్రీలయందు (ఇచట భార్యలే చెప్పబడినారు) పుట్టినవారికి తల్లినిబట్టి జ్యైష్ఠ్యము లేదు. జన్మమువలననే జ్యైష్ఠ్యము. అందు జ్యేష్ఠునికి ఉద్ధార మిచ్చి యితరులు సమముగా పంచుకొనవలయును, పౌనర్భవునికి ఏమియును లేదు. కధా? కనుక పునర్భువు భార్యలలో చెప్పబడలేదు. ఉత్కృష్టులనుగ్రహించుటచేత క్షత్రియా వైశ్యాశూద్రలు ఉత్కృష్టలగుదురు. కనుక వారు ఈ యుంచుకొన్నదానికంటె ఉత్కృష్టలనియు, తత్పుత్రులు ఈ యుంచుకొనబడినదాని కుమారునికన్న శ్రేష్ఠులనియు చెప్పవలసినది లేదు.

"బ్రాహ్మణ స్యానులోమ్యేన చతస్రస్తు యది స్త్రియః।
తాసాం పుత్రేషు జాతేషు విభాగేఽయం విధిః స్మృతః॥
చతురోఽంశాన్ హరే ద్విప్ర స్త్రీనంశాన్ క్షత్త్రియాసుతః।
వైశ్యాపుత్రో హరే ద్ద్వ్యంశ మంశం శూద్రాసుతో హరేత్॥" మనుః.

"బ్రాహ్మణునికి నాలుగు జాతులయందును భార్యలుండిన, వారియందు పుత్రులుపుట్టిన, అందు విప్రునికి నాలుగుపాళ్లును, క్షత్త్రియా పుత్రునికి మూడును, వైశ్యాసుతునికి రెండును, శూద్రాపుత్రునికి ఒకటియు దాయము." పౌనర్భవునికిలేదు. కనుక నిది వివాహముగాదు. పునర్భువు భార్యగాదు. బ్రాహ్మణుడుగ్రహించిన క్షత్త్రియావైశ్యాశూద్రల కన్న నధమురాలు. ఉంచుకొన్న చెడిపోయినది. దీనికొడుకు ఉంచుకొన్న దానికొడుకు. అది యింతకన్న నెట్లుబుజువు చేయవచ్చును. వీరలచేత భుజింప గూడమి అట్లుండగా వీరిని పంక్తినిపెట్టుకొనియు భోజనము చేయగూడ దని మనువు విధించియున్నాడు.

"పౌనర్భవశ్చ కాణశ్చ యస్య చోపపతిర్గృహే।
జౌరభ్రికో మాహిషికః పరపూర్వా పతి స్తథా।
ప్రేతనిర్యా తక శ్చైవ వర్జనీయాః ప్రయత్నతః।
ఏతాన్ విగర్హి తాచారా నపాఙ్క్తేయా ద్విజాధమాన్।
ద్విజాతిప్రవరో విద్వా నుభయత్ర వివర్జయేత్॥" మనుః.

"పౌనర్భవుడును, పరపూర్వాపతియు, అనగా పౌనర్భవునినాయనయు, ప్రయత్న పూర్వకముగా వర్జనీయులు, అపాంక్తేయులు, ద్విజాధములు, విగర్హితులు, వీరిని ద్విజవరులు హవ్యకవ్యములయందు జేరనీయగూడదు." ఇట్లు మనువు చెప్పుచుండగా మనువే పునర్వివాహమును ధర్మ్యమును గా విధించె నని పూర్వపక్షులు చెప్పుదురు. యాజ్ఞ్యవల్క్యులవారును,

"క్లీబో పతితో హీనాతిరక్తాఙ్గః కాణః పౌనర్భవ స్తథా।
పరపూర్వాపతిః స్తేనః కర్మదుష్టాశ్చ నిందితాః॥"

అని మనువు చెప్పి నట్టుగానే చెప్పినారు. మార్కండేయులవారును

"పౌనర్భవస్తథా కాణః కుండో గోళో ధృతవ్రతికః।
భృతకాధ్యాపకో మైత్రః పరపూర్వా పతి స్తథా॥

అథాన్యే చ వికర్మస్థా వర్జ్యాః పిత్ర్యేషు వై ద్విజాః॥" మార్కండేయ.

వీర అను అనగా పౌనర్భవ పరపూర్వాపతులను ఎక్కడను బ్రాహ్మణులలో చేరనీయక పోద్రులయేగాక వీరు కర్మ బాహ్యులని 'వికర్మస్థాః' అను విశేషణముచేత తెలియజేసినారు. ఈవర్జనీయు లెల్లను సమపాపు లనియు, కనుక పునర్భూపుత్రునిదోషము అంధునిదానికన్న నధికముగాదనియు, ప్రతిపక్షుల కుయుక్తి. మఱియు వసిష్ఠులవారు,

"స్వయముత్పాదితః స్వక్షేత్రే సంస్కృతాయాం ప్రథమః। తదలాభే నియుక్తాయాం క్షేత్రజోద్వితీయః। తృతీయఃపుత్రికా విజ్ఞాయతే పౌనర్భవశ్చతుర్థః। పునర్భూః కౌమారంభర్తారముత్సృజ్యాన్యైస్సహ చరిత్వా తస్యైవ కుటుంబమాశ్రయతి సా పునర్భూర్భవతి। యా చ క్లీబం పతితం మున్మత్తంవా భర్తార ముత్సృజ్యాన్యం పతిం విందతే మృతే వా సా పునర్భూర్భవతి। కానీనః పంచమో। యాపితృగృహే అసంస్కృతా కామా దుత్పా దయేన్మాతామహస్యపుత్రో భవతీ త్యాహుః। గూఢే చ గూఢోత్పన్నః షష్ఠః। ఇత్యేతే దాయాదాః బాంధ వా స్త్రాతారో మహతోభయాదిత్యాహుః॥"

అని పౌనర్భవుడు దాయాదుడు బాంధవుడు భయమునుండి రక్షించువాడు అని చెప్పుటచే పౌనర్భవుడు ఔరసాదితుల్యుడును నిర్దోషుడును అని ప్రతిపక్షులు వాదించుచున్నారు. ఇందుల కుత్తరము, దాయాదులును బాంధవులును నరకభయమునుండి రక్షించువారును అని వసిష్ఠులవారు పౌనర్భవునితో కానీన గూఢోత్పన్నులనుం గూడ చెప్పినారు. నీచులతో చేర్చి గౌరవించుటకన్న ఉత్తములలో చేర్చి తిరస్కరించుట మేలు గాన పౌనర్భవుని కిచ్చిన యోగ్యతను కానీన గూఢోత్పన్నులకును ఇచ్చిరిగాన పౌనర్భవుని ఏపాటి వసిష్ఠులవారు అంగీకరించిరో బుద్ధిమంతులకు తెలియకపోదు. వీనియొక్క అయోగ్యతను ప్రత్యేకించి మహర్షులు చెప్పియున్నారు. అందఱిదోషము సమముగాదు. అందఱిలోను పునర్భూకుటుంబమే మహాపాపిష్ఠము. కూర్మపురాణమున వేదవ్యాసులవారు—

"పౌనర్భవః కుసీదీ చ తథా నక్షత్రదర్శకః।
ద్విజనిందారతశ్చైతే వర్జ్యాః స్యుః శ్రాద్ధసంసది।
సర్వే పున రభోజ్యాన్నా అదానార్హాశ్చ కర్మసు॥"

"పౌనర్భవుడును, వడ్డికిచ్చువాడును, నక్షత్రసూచకుడును, ద్విజనిందకులును శ్రాద్ధసంఘములయందు చేరబడకూడదనియు, అందఱును అభోజ్యాన్నులు, కర్మలయందు దానార్హులుగారు," అనియు సామాన్యముగా చెప్పి, వీనినిమాత్రము చెప్పియూరకుండక

"గాంధర్వలోహకారాన్నం సూతికాన్నం చ వర్జయేత్ ।
పునర్భువ శ్చిత్రకస్య హ్యభిశస్తస్య చైవహి॥"

అని వీనితల్లిచేత భుజింపగూడదని చెప్పి, ఈనిందితులకెల్ల పాపము సమమని పూర్వపక్షులు భ్రమింతురనియే మరల,

"విద్ధప్రజనన స్యాన్నం పరివిత్త్యాన్న మేవ చ ।
పునర్భువో విశేషేణ తథైవ దిధిషూపతేః॥"

అందఱియన్నముకంటె పునర్భువుయొక్క యన్నము అభోజ్యమని చెప్పినారు. కనుక అందఱిలోను పాపిష్ఠులు ఈపౌనర్భవ పునర్భూపిధవాపతులేగదా. ఇంత మరలమరల పునర్భువువిషయము చెప్ప నేల యనగా-

"దుష్కృతం హి మనుష్యస్య సర్వ మన్నే వ్యవస్థితం ।
యో య స్యాన్నం సమశ్నాతి స త స్యాశ్నాతి కిల్బిషమ్॥"

"ప్రతిమనుజునియొక్క సకలపాపమును వానియన్నమం దుండును. ఎవ డేవనియన్నమును తినునో వాడు వానిపాపమునుభక్షించును" అనుటచే పునర్భువుయొక్క పాతకము, కడమయందఱిపాతకముకన్న నధికము గనుక దానియన్నము భుజించువారు, మహత్తరమైన పాతకమును భుజింతురని వేదవ్యాసులవారు చెప్పినారు. వారియన్నమును భుజింతుముగాని కిల్బిషమును భుజింపమని ప్రతిపక్షులు చెప్పుచున్నారు. వారిపంక్తిని భుజించినవారికి ప్రాయశ్చిత్తమును మార్కండేయులవారు చెప్పుచున్నారు.

"అపాంక్త్యో యస్య యః కశ్చి త్పంక్త్యాం భుఙ్క్తే ద్విజోత్తమః ।
అహోరాత్రోషితో భూత్వా పంచగవ్యేన శుద్ధ్యతి॥"

"అహోరాత్ర ముపవాసముండి పంచగవ్యము ద్రాగినపలయును." వారిచేతనే అన్నము తిన్నందునకు ప్రాయశ్చిత్తమును పైఠీనసి చెప్పియున్నాడు.

"పునర్భూ పుత్ర శ్చోరః కాండపృష్ఠ స్సేవక శ్చైత్యభోజ్యాన్నాః ।
అపాంక్త్యాశ్చ అశ్రాద్ధాః ఏతేషాం భుక్త్వాదత్త్వా౽విజ్ఞానాత్ .
త్రిరాత్రమ్॥"

"పునర్భూసుతుడు మొదలుగా పైజెప్పిన వారు అభోజ్యాన్నులు, అశ్రాద్ధార్హులు, అపాంక్త్యులు; వీరిచేత అన్నముతిన్నను వీరికిపెట్టినను, అజ్ఞానపూర్వకముగానైన త్రిరాత్రము త్రపణప్రాయశ్చిత్తము." కనుక,

"చరితవ్య మతో నిత్యం ప్రాయశ్చిత్తం విశుద్ధయే
నిందైర్హి లక్షణై ర్యుక్తా జాయన్తే ఽ నిష్కృతైనసః॥" మనుః.

"తప్పకుండ ప్రాయశ్చిత్తము చేసికొనవలయును, లేనియెడల పాపము పోదు. ప్రాయశ్చిత్తములు చేసికొనక పాపములను పోగొట్టుకొననివారు, నింద్యలక్షణములతో గూడుకొనినవారై పుట్టుదురు."

"బ్రహ్మహా క్షయరోగీ స్యాచ్ఛ్యావదన్తస్తు మద్యపః॥" గారుడము.

"బ్రాహ్మణుని జంపినవాడు క్షయరోగియై పుట్టును. మద్యపానముచేయువాడు నల్లనిపండ్లుగలవాడగును." (ఈవిషయము నెఱుఁగక పూర్వపక్షులు 'నిర్దోషు లయినక్షయ్యాదులుగూడ శ్రాద్ధాదులయందు గర్హింపబడి నా' రని చెప్పుచున్నారు.) కనుక,

పునర్వివాహప్రాయశ్చిత్తము

"అజ్ఞాతం తు ద్విజో యస్తు విధవా ముద్వహేద్యది।
పరిత్యజ్య చ తాం కన్యాం ప్రాయశ్చిత్తం సమాచరేత్॥" ఆశ్వ.

"విధవను ఎఱుఁగక పెండ్లిచేసికొనినవాడు దానిని త్యజించి ప్రాయశ్చిత్తము చేసికొనవలయును." ఆద్వితీయ భర్త మొదలగు వారియొక్క ప్రాయశ్చిత్తములు ఆంగిరస స్మృతిలో చెప్పబడియున్నవి. ఎట్లనిన,

"పునర్వివాహితా మూఢైః పితృభ్రాతృముఖైః ఖలైః।
యది స్యాత్తే ఖలా స్సర్వే స్సర్వే నిరయగామినః।
పునర్వివాహితా సా తు మహారౌరవభాగినీ।
తత్పతిః పితృభి స్సాకం కాలసూత్రగతో భవేత్।
ధాతా చాంగారశయన నామకం ప్రతిపద్యతే।
తద్దోషశమనా యాథ ప్రాయశ్చిత్త మిదం పరమ్।
దాతా సేతు గత స్సద్యః ధనుష్కోట్యాం సమాహితః।
నిత్యం త్రిషవణస్నాయీ యావకాహార ఏవ వై।
సంవత్సరం ప్రయత్నేన వసే దే వాన్వహం తరామ్।
స్వకృతం యచ్చ తత్పాపం వద న్నిత్య మట న్నతః।
సర్వే ష్వపి చ తీర్థేషు తప్తకృచ్ఛ్రశతం చరేత్।
తత శ్శుద్ధో భ వే దేవం వోఢా చాపి తథా పునః।
తద్దోషశమనా యైవ పుణ్యం చాంద్రాయణత్రయమ్।
యత్నా త్కుర్వీత స్సేత్యత ఋతుత్రయ మతంద్రితః।
ప్రతినిత్యం పంచగవ్యం పిబ న్నద్విధినా రుదన్।

నిర్లజ్జయా లోకపురః కూష్మాండాదీన్ పఠ న్త్వథా।
ద్రుపదాం నామ గాయత్రీం గాయత్రీం వేదమాతరమ్।
సంధ్యాత్రయే సహస్రాణి జప న్నష్టాక్షరం శివమ్।
కృచ్ఛ్రం విధానతః కృత్వా పున స్సంస్కారతః పునః।
ఘటగర్భ విధానేన శుద్ధో భవతి తత్ర చేత్।
న చేత్త ప్తశతం కుర్యాత్పునరుపనయనాత్పరం।
సా చేద్భర్తృద్వయం త్యక్త్వా సేతుస్నాన సహస్రకం।

కృత్వా చ యావకాహారా వర్షమాత్రేణ శుధ్యతి।
యద్యపుత్రా పుత్రిణీ వే త్పతే దే వాశుతై స్సహ।
సా వై పుత్రైస్తదుద్భూతై శ్చండాలత్వం భజేత వై।
వివాహితాం చ విధవాం మహామో హేనవంచకైః।

దత్తాం వివాహ్య తద్జ్ఞాత్వా సద్య శ్చండాలతాం వ్రజేత్।
తద్దోషశమనా యైవం పూర్వవత్తు సమాచరేత్।
ద్విగుణం నిఖిలం కృత్యం సముస్నేయం విచక్షణైః।
ప్రథమోద్వాహక స్యైనవ పరంత్వేషా పరో న తు।

కదాచిద్ధర్మకృత్యానాం నతస్యాపి పరస్య వా।
సంయోగ మాత్రయోగ్యాపి వేశ్యా తస్యా విశిష్యతే।
తయా చ తేషు కృత్యేషు సపఙ్క్తి భోజనం తథా।
సహవాభోజనం దుష్టం యదిపాతిత్యకారకం।

తచ్ఛుద్ధ్యర్థం చ సాయాంతం శ్వభ్రే సంఛాద్య ధర్మతః।
ఖనిత్వా యామమాత్రం వా ఘటికాద్వయ మేవ వా।
తస్మాదుద్ధృత్య పశ్చాత్తు జాతకాదిసమాచరేత్।
తప్త కృచ్ఛ్రి సహస్రాణి ధర్మత శ్చ సమాచరేత్।

నియతాత్మా యావకాశీ చాపాగ్రే తద్భవే చ్ఛుచిః।
తత్ర స్నాన సహస్రాణి స్వయం విప్రముఖేన వా।
సమాచరే త్తత స్స్వస్య శుద్ధో భవతి కేవలం।
న పరేషా మయం యోగ్యః ఏవ మాహ పురా భృగుః॥

(పునర్భూ పత్యాదుల నరకాదులు.)

ప్రాయశ్చిత్తము మానిన ఏమగునో, నరకమందు విదేహరాజుతో;

"పునర్భూతయో యే చ యావజ్జీవన్తి యే నరాః।
ఇమే క్రిమిత్వ మాపన్నా భక్ష్యన్తే త్ర పిపీలికైః॥" మార్కండేయః.

అని యమపురుషుడు చెప్పుచున్నాడు. ''వీరుగో పునర్భూపతులును సర్వభక్షకులును, పురుగులై చీమలచే భక్షింపబడుచున్నారు.'' కన్యను రెండుమారులిచ్చినవారికి మనువు మహాపాతకమును చెప్పినాడు. వారికి నరకమున జరుగు వృత్తాంతమును వినవచ్చును.

''దత్త్వా కన్యాం తు ఏకస్మై ద్వితీయాయ ప్రయచ్ఛతి।
స త్వేవం నైకధా ఛిన్నః క్షారనద్యాం ప్రవాహ్యతే॥'' మార్కండేయః.

''కన్య నొకని కిచ్చి మరల నింకొకనికిచ్చినవాడు నరకములో పెక్కు చీలికలుగా చీల్చబడి, క్షారపునదిలో వేయబడుచున్నాడు.'' వీరు అయాజ్యులని వేఱ చెప్పవలయునా. ఉంచుకొనుటకై, పుత్రసామ్యముకొఱకు, చెప్పబడిన పౌనర్భవవిధిని ఎఱుగక గార్హస్థ్యముకొఱకు ప్రథమసంస్కారముగా చేయించినవారు పాపిష్ఠులని వేఱ చెప్పవలసినది లేదు. నరకమందు,

''పతితప్రగ్రహా ద్దానా దయాజ్యానాం చ యాజనాత్।
పాషాణమధ్యే కీటత్వం నర స్సతత మశ్నుతే॥'' మార్కండేయః.

''అయాజ్యయాజకుడు ఱాతికడుపులో పురుగై చిరకాలముండును.'' పిమ్మట భూలోకమునందు పందియై పుట్టును.

''అయాజ్యయాజకో విప్ర స్సూకర స్సోఽభిజాయతే॥'' గారుడము.

''న భోజయేత్ స్తేన, పతిత, నాస్తిక, తద్వృత్తి, వీరహాగ్రేదిధిషు దిధిషూపతి, స్త్రీ, పౌనర్భవ, కితవ, ...పిత్రా చాకామేన విభక్తాన్॥'' గౌతమః.

''అగ్రేదిధిషు పౌనర్భవులను శ్రాద్ధకాలములయందు చేరనీయగూడదు.'' అగ్రేదిధిషు వనగా,

''పునర్భూ ర్దిధిషూ రూఢా ద్వి స్తస్యా దిధిషుః పతిః।
స తు ద్విజోఽగ్రేదిధిషు స్సైవ యస్య కుటుంబినీ॥'' అమరః.

''పునర్భవే భార్యగాగలవాడు అగ్రేదిధిషువు'' వాడు మహాపాపి యని వేదము చెప్పుచున్నది.

శ్రుతి॥ సూర్యాభ్యుదితః సూర్యాభినిర్ముక్తే, సూర్యాభినిర్ముక్తః కునఖినీ, కునఖీ శ్యావదతి, శ్యావద న్నగ్రేదిధిషౌ, అగ్రేదిధిషుః పరివిత్తే, పరివిత్తో వీరహణి, వీరహా బ్రహ్మహణి, తం బ్రహ్మహణం నాత్యచ్యవత.'' ఈ చెప్పినవరుసను వీర్ఒకరికంటె నొకరు తరవు పాపిష్ఠులు. వసిష్ఠులవారును ఇట్లే చెప్పియున్నారు. కూర్మపురాణమున,

''ఏవ ముక్త్వా తు మునయః శ్శౌనకాద్యా మహేశ్వరం।
ప్రణేము శ్శాశ్వతం స్థాణుం కృష్ణద్వైపాయనం ప్రభుమ్।
అబ్రువన్ హృష్టమనసో వ్యాసం సత్యవతీసుతం।
కథయస్వ మునిశ్రేష్ఠ కర్మయోగ మనుత్తమమ్॥''

శ్రీవ్యాసః॥ ''శృణుధ్వం ఋషయ స్సర్వే వక్ష్యమాణం సనాతనమ్।
ఆమ్నాయసిద్ధ మఖిలం బ్రహ్మణా తు ప్రదర్శితమ్।
ఋషీణాం శృణ్వతాం పూర్వం మను రాహ ప్రజాపతిః।
సర్వపాపహరం పుణ్యమృషిసంఘై ర్నిషేవితమ్॥''

అని మనువు ఋషులకు జెప్పి ఋషిసంఘములాచరించిన ధర్మములను శౌనకాదులకు జెప్పుచు, వేదవ్యాసులవారు,

''జిత్వా తు వేదాన్ వృత్త్యర్థం పతితా స్మను రబ్రవీత్।
వేదవిక్రయిణో హ్యేతే శ్రాద్ధాదిషు విగర్హితాః॥
శ్రుతివిక్రయిణోయత్ర పరపూర్వా సముద్భవాః।
అష్టమానా న్యాయజాతి పతితా స్తే ప్రకీర్తితాః॥
అసంస్కృతాధ్యాపకా యే భృతే నాధ్యాపయన్తి యే।
అధీయతే తథా వేదాన్ పతితా స్తే ప్రకీర్తితాః॥''

''జీవనముకొఱకు వేదపాఠములు చెప్పువారు, పతితులని మనువు చెప్పినాడు, ఈ కేవల కర్తకులును శ్రాద్ధాదులయందు విగర్హితులు. వేదవిక్రయులును, పరపూర్వాసుతులు అనగా పౌనర్భవులును, సజాతివారుకారు. అనగా తల్లిదండ్రులజాతివారుకారు. న్యాయ జాతినుండి వీరు పడిపోయినవారని చెప్పబడినారు.'' వీరికి జాతిలేదని మనువు స్మృతియందే చెప్పెనుగదా. ఇక్కడ వీరు జాతిపతితులని చెప్పెనని వ్యాసులవారు చెప్పినారు. వీరికి ఉపనయన సంస్కారములేదని దేవలాదులు అందుచేతనే గదా చెప్పిరి. కనుక వీరికి అధ్యాపనము చేయువారు పతితులగుదురని వేఱచెప్ప నేల? అయినను స్పష్టార్థము ''అసంస్కృతాధ్యాపకా''ఇత్యాది.

''సంస్కార రహితులకు వేదము చెప్పువారును, జీతము పుచ్చుకొని వేదము చెప్పువారును, అట్లు జీతమిచ్చి అధ్యయనము చేయువారును, పతితులని చెప్పబడినారు.'' అని మనూక్త ధర్మమును వేదవ్యాసులవారు చెప్పినారు. వీరికి ద్విజాధికారము లేవియును లేవు, వేదాధికారములేదు; కనుకనే 'శూద్ర ధర్మా సజాతితః' అని దేవల మహర్షి చెప్పెను, కనుకనే వీనికి మనుస్మృతి

యందు క్షేత్రుని సన్నిధిని నిర్దేశముగాని ఔరసుని సన్నిధిని లేదు. కనుక నే కాశ్యపులవారు,

"శ్రద్దధానః శుభాం విద్యా మాదదీ తావరా దపి।
అంత్యా దపి పరం ధర్మం స్త్రీరత్నం దుష్కులా దపి॥"

అని మనువు చెప్పుటచే పునర్భువుయొక్క కూతును ఎవరైనను గ్రహింతురో యను సందేహముచేత, దానికి అపవాదమును చెప్పినారు.

"సప్త పౌనర్భవాః కన్యాః వర్జనీయాః కులాధమాః।
ఇత్యేతాః కాశ్యపే నోక్తా దహన్తి కుల మగ్నివత్॥
ప్రరోహ త్యగ్నినా దగ్ధః పాదప స్సుచిరా దపి।
న చ పౌనర్భవా దగ్ధం కులం క్వాపి ప్రరోహతి॥" కాశ్యపః.

"కులాధమలయిన పౌనర్భవకన్యలను ఏడుగురను వర్జింపవలయును,' అని కాశ్యపులవారు చెప్పిన వీరును పునర్భూసుతయు, కులమును అగ్నివలె దహింతురు. అగ్నిచే కాల్పబడిన వృక్షము చిరకాలమునకైనను చిగుర్చును. పౌనర్భవకన్యచే దహింపబడిన కులముమాత్రము మరల నెన్నటికి సంకురింపదు."

మార్కండేయ పురాణము

ప్రసూత్యాం చ తథా దక్ష శ్చతస్రో వింశతీ స్తథా।
ససర్జ కన్యా స్తా సాంచ సమ్య జ్నామాని మే శృణు।
శ్రద్ధా లక్ష్మీ ర్ధృతి స్తుష్టిః పుష్టి ర్మేధా తథా క్రియా।
బుద్ధి ర్లజ్జా వపు శ్శాన్తి స్సిద్ధిః కీర్తి స్త్రయోదశీ।
పత్న్యర్థం ప్రతిజగ్రాహ ధర్మో దాక్షాయణీః ప్రభుః।
తాభ్య శ్శిష్టా యవీయస్యః ఏకాదశ సులోచనాః।
ఖ్యాతి స్స త్యథ సంభూతిః స్మృతిః ప్రీతి స్తథా క్షమా।
సంతతి శ్చానసూయాచ ఊర్జా స్వాహా స్వధా తథా।
భృగు ర్భవో మరీచి స్తు తథైవాంగిరసో మునిః।
పులస్త్యః పులహ శ్చైవ క్రతు శ్చర్షి వర స్తథా।
అత్రి ర్వసిష్ఠో వహ్ని శ్చ పితర శ్చ యథాక్రమం।
ఖ్యాత్యాద్యా జగృహుః కన్యా మునయో మునిసత్తమ।
హింసా భార్యా త్వధర్మస్య తస్యాం జజ్ఞే తథా నృతం।
కన్యా చ నిర్వృతి స్తస్యాం సుతౌ ద్వౌ నరకం భయం।

నిర్ఋతి శ్చ తథా చాన్యా మృత్యో ర్భార్యా భవ న్మునే।
అలక్ష్మీ ర్నామ తస్యాం చ మృత్యోః పుత్రా శ్చతుర్దశ।
అలక్ష్మీపుత్రకా హ్యేతే మృత్యో రాదేశ కారిణః।
వినాశకాలేషు నరాన్ భజ న్త్యేతే శృణుష్వ తాన్।
వినాశాయ నృణాం స్త్రీణాం యత స్తే మోహసంశ్రితాః।
తత్రైవా న్యో గృహే పుంసాం దుస్సహో నామ సంస్థితః।
క్షుత్క్షామో ఽధోముఖో నగ్న శ్చీరీ కాకసమస్వనః।
స సర్వాన్ ఖాదితుం సృష్టో బ్రహ్మణా తమసాం నిధిః।
దంష్ట్రాకరాళ మత్యర్థం వివృతాస్యం సుభైరవం।
త మత్తు కామ మాహేదం బ్రహ్మా లోకపితామహః।
నా త్తవ్యం తే జగదిదం జహి కోపం శమం వ్రజ।
త్యజైతాం తామసీం వృత్తి మపాస్య రజసః కలాం।
క్షుత్క్షామో ఽస్మి జగన్నాథ పిపాసు శ్చాపి దుర్బలః।
కథం తృప్తి మియాం నాథ భవేయం బలవాన్ కథం।
కశ్చాశ్రయో మ మాఖ్యాహి వసేయం కుత్ర నిర్వృతః॥"

బ్రహ్మ॥ "తవాశ్రయో గృహం పుంసాం జన శ్చాధార్మికో బలం।
పుష్టిం నిత్యక్రియాహానా ద్భవా న్వత్స గమిష్యతి।
లూతాపట శ్చ తే వస్త్ర మాహారాం శ్చ దదామి తే।
క్షుతం కీటావపన్నం చ తథా శ్వభి రవేక్షితం।
ఉదక్యోపహతం భుక్త ముదక్యా స్పృష్ట మేవ చ।
ఏతాని తవ పుష్ట్యర్థ మన్న మన్య ద్దదామి తే।
అశ్రద్ధయా హుతం భుక్త మస్నాతై ర్య దవజ్ఞయా।
దుష్టం క్రుద్ధా ర్దత్తం చ యత్తు త్వద్భాగి తత్ఫలం।
య చ్చ పౌనర్భవః కించి త్కరో త్యాముష్మికం క్రమం।
య చ్చ పౌనర్భవా యోషి త్త ద్యత్తు తవ తృప్తయే।
అసచ్ఛాస్త్రక్రియాలాప దూషితేషు చ దుస్సహ।
త వాభిభవసామర్థ్యం భవిష్యతి సదా నృషు।
నిత్యం సకలహే గేహే భవితా వసతి స్తవ।
త్యక్తానృతకథా గేహే యత్ర త త్పరివర్జయ।
భర్తృశుశ్రూషణే యుక్తా మసతీ సంగవర్జితాం।
కుటుంబభర్తృశేషాన్న పుష్టాం వై త్యజ యోషితం।
యజనాధ్యయనాభ్యాస ధ్యానాసక్తమతిం సదా।

యాజనాధ్యాపనాదానైః కృతవృత్తిం ద్విజం త్యజ।
శ్రుతిస్మృత్యవిరోధేన కృతవృత్తిర్గృహే గృహీ।
యత్ర తత్ర చ తత్పత్నీ తస్యైవానుగతాత్మికా।
యాత్రతిష్ఠతో గృహేః పూజా దేవతానాం తథా నరః।
పత్నీ చ కురుతే భర్తుః త త్రాలక్ష్మి భయం కుతః।
సదానులిప్తం సంధ్యాసు గృహం మంబు సముక్షితం।
కృతపుష్ప బలిం యత్ర న త్వం శక్నోషి వీక్షితుమ్॥
భాస్కరాదృష్టశయ్యాని నిత్యాగ్ని సలిలాని చ।
సూర్యావలోకదీపాని లక్ష్మ్యై గేహాని భాజనం।
యత్ర కంటకినో వృక్షా యత్ర నిష్పావవల్లరీ।
భార్యా పునర్భూర్వల్మీక స్తద్యత్ర తవ మన్దిరం।
దేశాచారాన్ సమయాన్ జాతిధర్మాన్
జపంహోమం మంగళం దేవతేజ్యాః।
సమ్యక్శౌచం వివిధాన్ లోకవాదాన్
ఘంస స్త్వయా కుర్వతో నాస్తు సంగః॥"

మార్కండేయః॥ "దుస్సహ స్యాభవ ద్భార్యా నిర్మాష్టి ర్నామ నామతః।
జాతా కలే స్తు భార్యాయాం బుతో చండాలదర్శనాత్॥"

"దక్షునికి ప్రసూతియందు ఎనుబదినుంది కన్యలు గలిగిరి. అందు శ్రద్ధాలక్ష్మ్యాదులను ధర్ముడు గ్రహించెను. ఖ్యాతిసత్యాదులను భృగుమరీచాదులు గ్రహించిరి. హింస యధర్మునిభార్య. దానికొడుకు అనృతము. అలక్ష్మియనునది మృత్యుదేవునిభార్య, (ఆమెయే జ్యేష్ఠాదేవి, ఆమెయే పెద్దమ్మవారు, ఆమె పేరే ఇనుపగజ్జెలతల్లి). ఆయిరువురపుత్రులు పదునలుగురు, వారు మృత్యుదేవుని యాజ్ఞనే చరించుచుందురు. వినాశకాలము సంప్రాప్తించినవరులను ఆశ్రయింతురు. స్త్రీపురుషులయొక్క వినాశముకొఱకు ప్రయత్నము చేయుచుందురు. అందుదుస్సహుడనువాడు గృహములయందు చేరియుండును. వాడు ఆకటిచే కృశించినవాడు, అధోముఖుడు, దిగంబరుడు. కాకిస్వరముకలవాడు, శోకములకు పుట్టువు. వాడు సకలమయినవారిని భక్షించుటకు బ్రహ్మచేసృజింపబడినవాడు కోరలు వెడలబెట్టుకొని నోరు తెఱచి, భయంకరముగా మ్రింగవచ్చినవానితో బ్రహ్మ యిట్లనియె. 'ఓహోయి ఈలోకమును భక్షింపకుము. కోపమును మానుము, శాంతి పొందుము. ఈతామసవృత్తిని వదలుము.' దుస్సహుడు- 'జగన్నాథుడా లేకటిచేత ఎండియున్నాను. దప్పికొనియున్నాను. సత్తువలేదు. నాకు బలమెట్లుకలుగును? తృప్తియెట్లుకలుగును? నేనెక్కడనుందును.' బ్రహ్మ 'నీవు మనుష్యులయిండ్లలోనుండుము. అధార్మికజనులు నీబలము

నిత్యక్రియాలోపముచే నీకు పుష్టికలుగునురా అబ్బాయి. సాలెపట్టు నీకు వస్త్రము. శ్రద్ధారహితములైన దానహోమములును, క్రోధముతోను వినుగుతోను చేసినదానమును, పీనిఫలము, ఓరియత్నుడా నీకు చెందునురా. పౌనర్భవుడుగాని, వానితల్లిగాని, పరలోకసాధకమగు కార్యము నేమైన జేసిన దానిఫలమునీది. దానివలన తృప్తి నీకుగలుగును. శాస్త్రమున కపార్థములుచేసినవారిని ఓయత్నుడా నీవు నాశము చేయుదువు. నిత్యమును కలహము జరుగునట్టియింట నీవు నివసింతువు. అసత్యమెఱుగనియింట నీవు ప్రవేశింపకు. భర్తృశుశ్రూషాసక్తయయినయు త్తమురాలిని నీవు విడిచిపెట్టుము. శ్రుతిస్మృత్యవిరోధమగునాచారమును పితృగురుపూజయు భర్తృపూజయు కలయింట అలక్ష్మిభయమెక్కడిది? (ఇందువలన దుస్సహుడు వానిబలగముతో నివసించునని తెలియజేయబడినది.) సూర్యుడు ఏగృహమున శయ్యలను చూడడో, దీపములను చూచునో, ఆగృహములు లక్ష్మికి నివాసములు.— వీగృహమందు ముండ్లచెట్లు, అనుపతీగయు, పునర్భువును, వల్మీకమును ఉండునో, ఓయత్నుడా అది నీమందిరము. దేశాచారములను జపహోమాదులను సరిగాచేయువారితో నీకు సంగముకూడదు.' దుస్సహునిభార్య పేరునిర్మాష్టి (తుడుచుకొనిపోవునది.) ఆమె కలిపురుషుని భార్యయందు ఋతుకాలమున చండాలసంగముచేతబుట్టినది." అని మార్కండేయులవారు చెప్పినారు. ఇందువలన పునర్భూతత్పుత్రాదులకు ఏసత్కర్మకును అధికారము లేదనియు, ఉపనయనాధ్యయనాదులు లేవనియు, పునర్భవము శ్రుతిస్మృతివిరుద్ధమనియు అది వినాశకాలమున సంప్రాప్తించు ననియు, శాస్త్రమున కపార్థములు కల్పించి అది ధర్మమనుటయు క్షేమకరము గాదనియు, స్పష్టము.

కొన్ని కలివర్జ్యావర్జ్యములు.

మహర్షులు అధర్మమునుండి ధర్మమును గ్రహింపు సమర్థులుగాన ఈపునర్భవసంకరమునుండి సర్వాభావమున పౌనర్భవదత్తపిండోదకములను గ్రహించినారు. ప్రతిపక్షులు ఈపునర్భవసంకరమును, ఈపశుధర్మమును, ధర్మ్యవివాహమునుగా గ్రహించినారు. వీరిట్టి యధర్మమును కల్పింతురని అనగా పిండార్థమగు పౌనర్భవవిధిని, ధర్మార్థ వివాహమునుగా మార్తురని యెఱుగుదురు కనుకనే మన్వాదులు ఈయుగమునకు దీన్నిని నిషేధించిరి. మనువే నిషేధించెనని బృహస్పతిమహర్షి చెప్పియున్నాడు.

"ఉక్తో నియోగో మనునా, నిషిద్ధః స్వయమేవ తు।
యుగహ్రాసా దశక్యోఽయం కర్తు మన్యైర్విధానతః॥
తపోజ్ఞానసమాయుక్తాః కృతే త్రేతాయుగే నరాః।

ద్వాపరే చ కలౌ నృణాం శక్తిహాని ర్హి నిర్మితా।
అనేకధా కృతాః పుత్రాః ఋషిభి శ్చ పురాతనైః।
న శక్యంతే ధునా కర్తుం శక్తిహీనై రిదంతనైః॥"

మనువు నియోగమును స్వయముగానే విధించి నిషేధించెను. యుగములయందు క్రమక్రమముగా ధర్మము తగ్గుటచే నియోగము అన్యులచే విధిప్రకార మాచరింపబడ నేరదు. కృతత్రేతా ద్వాపరములయందు జనులుతపోజ్ఞాన సంపన్నులు. కలియుగమున శక్తి యల్పము. పూర్వమహర్షులచేత అనేకవిధములుగా పుత్రులు చేయబడినారు. ఇప్పటి జనులు శక్తిహీనులుగాన వీరిచే అనేకవిధములుగా పుత్రులు చేయబడజాలరు." ఇందువలనధర్మమును మాని కామముచే ప్రవర్తింతురని నియోగమును కలియుగమునకు నిషేధించినారు. దీని నొకోద్దానినిమాత్రమేకాక, 'అనేకధా' యను శబ్దముచే, ఇంక ననేకపుత్రులను నిషేధించినారని బృహస్పతిమహర్షి తెలియజేసినాడు.

అందు ప్రత్యేకముగా పౌనర్భవుని నిషేధించినదైనమును 'యాపత్యావా' శ్లోకవ్యాఖ్యానావసరమందు, బ్రహ్మ తనపురాణములో తెలియజేసినాడు.

"స్త్రీణాం పునర్వివాహ శ్చ దేవరా త్పుత్రసంతతిః।
స్వాతంత్ర్యం వా కలియుగే న కర్తవ్యం కదాచన॥"

"స్త్రీపునర్వివాహమును, నియోగమును, కలియుగమున కూడదు." ఈపునర్వివాహనిషేధము మనుశ్లోకముల యభిప్రాయమును వెల్లడిచేయు శ్లోకముల వెంబడినే యుండుటచే కలియుగమునకు ఈధర్మమును మనువు నిషేధించె నని, సిద్ధాంతము. అనేకధాయనుటచే బహుపుత్రులను నిషేధించె నని తెలియుచున్నదిగదా. "వార్లిసివ్వరో" యనిన ఆవిషయోమును కలియుగైకప్రధానమునకు స్మృతిపురాణములు విశదపఱుచుచున్నవి. పరాశరులవారు

"ఔరస క్షేత్రజ శ్చైవ దత్తః కృత్రిమక స్సుతః॥"

అని పౌనర్భవుని, కడమ ఏడుగురను, ఈయుగమునకు నిషేధించినారు.

పూ॥ అట్లైన క్షేత్రజు నేల చెప్పినారు?

ఉ॥ ద్వాపరపర్యవసానమున, కొలదికాలమువఱకు, తపోజ్ఞానము లుండునుగాన, జరుగవచ్చు నను తాత్పర్యముచే చెప్పినారు.

"క్షేమధన్వాతు తత్పుత్రః క్షేత్రజః క్షత్త్రిధర్మజః।"

"క్షేమధన్వుడు వానిసుతుడు, క్షేత్రజుడు, క్షత్త్రిధర్మమున బుట్టినవాడు." అని కలియుగాది రాజవర్ణనములో భాగవతమున చెప్పబడియున్నది. ఉత్తమమయిన యీధర్మముకూడ, పూర్వయుగములయందుగూడ, కాదాచిత్కముగా నాచరింపబడినది.

దేవీభాగవతము,—

"గంగాతీరే స్థితః పాండు ర్మునీనా మాశ్రమేషు చ।
శృణ్వానో ధర్మశాస్త్రాణి చచార దుశ్చరం తపః।
కథాయాం వర్తమానాయాం కదాచి ద్ధర్మసంశ్రితమ్।
అశృణోద్వచనం రాజా సుపుష్టం మునిభాషితమ్।
అపుత్రస్య గతి ర్నాస్తి స్వర్గే గంతుం పరంతప।
యేనకే నాప్యుపాయేన పుత్రస్యజననం చరేత్।
అంశజః పుత్రికాపుత్రః క్షేత్రజో గోళక స్తథా।
కుండి స్సహోఢః కానీనః క్రీతః ప్రాప్త స్తథావనే।
దత్తః కేనాపిచోశక్తా ధనగ్రాహీసుతాః స్మృతాః।
ఉత్తరోత్తరతః పుత్రా నికృష్టా ఇతి నిశ్చయః।
ఇత్యాకర్ణ్యతదాప్రాహ కుంతీం కమలలోచనాం।
సుతముత్పాదయాశు త్వం మునిం గత్వా తపోన్వితం।
మమాజ్ఞయా న దోష స్తే పురారాజ్ఞా మహాత్మనా।
వసిష్ఠా జ్జనితః పుత్రః సౌదాసే నేతి మే శ్రుతమ్।"

ఇందువలన, అపుత్రునికి స్వర్గమునకు బోవుయోగ్యత లేదుగాన ఏపాపిసైనను, కుండగోళకులసైనను, ("అమృతేజారజఃకుండః, మృతేభర్తరిగోళకః" భర్తబ్రతికియుండగా జారునివలన గలిగినవాడు కుండుడు. భర్తగతించిన పిమ్మట జారునివలనగలిగినవాడు గోళకుడు.) అట్టిపాపిష్ఠులసైనను, సహోఢకానీనాద్యధములసైనను ఎట్టిపాపిసైనను ఒకపుత్రుని పడయవలయును అనుట స్పష్టము. అందులో ఉత్తమమయిన నియోగమే, పూర్వకాలమునజరిగిన నియోగముల యుదాహరణములును, ఇది ధర్మమో అధర్మమాయని సంశయములును తద్విచ్ఛేదములును నియోగప్రసక్తియందు పురాణముల్లయందు తెలుపుచుగనుండుటచే కాదాచిత్కమని తెలియుచుండగా, ఋతుకాలమందు చండాలుడు సంగమించినందున కలిపురుషునిభార్యయందుపుట్టిన నిర్వాష్టి (తుడుచుకొనిపోవునది) అను.దాని భర్తయు అలక్ష్మీపుత్రుడును, తనస్వజనము

తోఁకూడ నివసించువాఁడును, అయినదుస్స్వభావునియొక్క నివాసమును, వాని వలని నాశమును ఎవతెవ్వలనగలుగునో అట్టిపునర్భువును గైకొనుటయను పాతకము ఎన్నఁడును ఉత్తములయందు జరిగియుండ దనివేఱ చెప్పవలయునా? శాస్త్రమున నియోగవిధాన మున్నను, ఆచారమున అరుదైయుండెను. పునర్భవమునకు సకలశాస్త్రములయందునిషేధము లేగాని ఒకదానియందైనను విధియగపడదు, ఇట్టియధర్మము ఎన్నఁడైనను జరిగెనని యెట్లు చెప్పవచ్చును? సకల మహర్షులును మనువు చెప్పినదానినే చెప్పిరిగావున, ఆదిత్యపురాణమునను,

"ఊఢాయాః పునరుద్వాహం జ్యేష్ఠాంశం గోవధం తథా।
కలౌ పంచ న కుర్వీత భ్రాతృజాయాం కమండలుమ్॥"

కలియుగమున నియోగపునర్భవములు కూడవని చెప్పబడినది. దేవలస్మృతి యందును,

"దత్తాక్షతాయాః కన్యాయాః పునర్దానం వరస్య చ।
దీర్ఘకాలం బ్రహ్మచర్యం వర్జితవ్యాః కలౌ యుగే।
ఏతాన్ ధర్మాన్ పరిత్యజ్య యో విప్రో దోషభాగ్భవేత్।
తస్యైవ నిష్కృతి ర్నాస్తి తప్తకృచ్ఛ్రశతాదపి॥"

అని యావిషయమే చెప్పబడినది. క్రతుస్మృతియందును అట్లే చెప్పబడినది.

"దేవరేణ సుతోత్పత్తి ర్దత్తా కన్యా న దీయతే।
న యజ్ఞే గోవధః కార్యః కలౌ న చ కమండలుః॥".

ఇట్లు సకలశ్రుతిస్మృతిపురాణములును, కఠినతరముగా నిషేధించుచుండగా పురాణములయందు ఈయధర్మముయొక్క యాచార మగపడుచున్న దని పూర్వపక్షులు చెప్పెదరు. అర్జునుడు ఉలూపియను విధవను వివాహము చేసికొనెనని చెప్పుచున్నారు. అది నాగకన్యక, కామరూపిణి, మనుష్యులకు పుట్టిన విధినిషేధములు దానికిచెల్లవు. కనుక వివాహమయినను, ఉలూపియొక్క యుదాహరణము విధవావివాహ సాధకము గాదు.

ఉలూపికథ.

"అనుష్ఠితం తు య ద్దైవై ర్మునిభి ర్య దనుష్ఠితం।
నానుష్ఠేయం మనుష్యై స్తదుక్తం కర్మ సమాచరేత్॥"

"దేవతలును మునులును చెప్పినదే మనుష్యులు చేయవలయునుగాని, వారు చేసినట్లెల్లవీరు చేయఁగూడదు." అట్లే ఆపస్తంబమహర్షియు చెప్పియున్నాడు.

"దృష్టో ధర్మవ్యతిక్రమః। సాహసం చ పూర్వేషాం। తేషాం తేజోవిశేషాత్ ప్రత్యవాయో న విద్యతే।తదన్వీక్ష్య ప్రయుంజానః సీదత్యవరః॥"

"పూర్వులు ధర్మము నతిక్రమించి నట్లగపడుచున్నది. అది వారిసాహసము." వారికి ప్రత్యవాయము లేదా యనిన, 'వారికి తేజోవిశేషము కలిగి నందున ప్రత్యవాయము లేదు. 'ఇతరు లట్లు చేసిన నేమి?' యనిన 'అది చూచి ఆప్రకారము ఇతరులు చేసిన నశింతురు.' కనుక అర్జునోదాహరణము వివాహమయినను విధవావివాహసాధకము గాదు. మనకు ఆచరణీయము గాదు అర్జునుని తేజోవిశేషమున సంశయమయినను, తనకు తత్సమ తేజము కల దని యహంకారమయినను ఒకపట్యాయము ఒక నాగకన్యకను ముద్దాడిన నది తీఱును. మఱియు అది వివాహము కాదు.

ఇరావంతునికథ-ఔరసత్వబాధ విచారము.

"అర్జునస్యాత్మజః శ్రీమా నిరావా న్నామ వీర్యవాన్
సుతాయాం నాగరాజస్య జాతః పార్థేన ధీమతా।
ఐరావతేన సాదత్తా హ్యనపత్యామహాత్మనా।
పత్యౌ హతే సుపర్ణేన కృపణా దీనచేతనా।
భార్యార్థం తాం చ జగ్రాహ పార్థః కామవశానుగామ్।
ఏవ మేష సముత్పన్నః పరక్షేత్రే ర్జునాత్మజః।
స నాగలోకే సంవృద్ధో మాత్రా చ పరిరక్షితః।
పితృవ్యేణ పరిత్యక్తః పార్థద్వేషాద్దురాత్మనా।" భీష్మపర్వము.

"ఇరావంతు డర్జునుని కుమారుడు. అర్జునునివలన నాగరాజుకుమార్తెయందు బుట్టినవాడు. ఆమెయొక్క భర్తను సుపర్ణుడు చంపగా ఆమెకు సంతానము లేకపోగా, ఆమె తండ్రిచేత • అర్జునునియొద్దకు పంపబడెను. కామాతుడైన దానిని అర్జునుడు సంగమమునకు అను గ్రహించెను. ఈప్రకారము వీడుపరక్షేత్రమందు పుట్టిన యర్జునపుత్రుడు. వానిని నాగలోకమందే తల్లి పెంచెను. వానిపినతండ్రి అర్జునునికి ద్వేషి యగుటచే వానిని వదలెను. పౌనర్భవపుత్రుని చేసికొనవలసిన గ్రహచారము అర్జునునికి లేదు. వీడు ఔరసపుత్రుడే అయిన,—

'పరక్షేత్రే' యనునది బాధించును. ఔరసలక్షణము 'స్వేక్షేత్రే' యని యారంభింపబడియున్నది. పూర్వదశానువాద మయిన, "పత్యౌహతే" మ్మందు చెప్పియుండుటచే వృథాపునరుక్తి. నాగుడు వీనికి పితృవ్యుడు అనుటయు బాధించును. ఔరసుడైన, భీమాదులు • పితృవ్యులు గాని, నాగుడుగాడు 'అనపత్యా' అను విశేషణముచే అపత్యార్థము అనగా సంతా

నముకో అతు డానిని తండ్రి యర్జునుని యొద్దకు పంపె నని నిశ్చయము. దత్తా యనుపదము 'పంపబడెను' అనునర్థమున ప్రయోగింపబడుచున్నదని ఇంతకు ముందేచూపబడినది. ఆత్మజశబ్దము నియోగజులయందు వ్యవహరింపబడు చున్నది. 'ఏవం తే పాండవాః పంచ క్షేత్రేఽత్ర నాన్యస్య రాత్మజాః', అని దేవీభాగవతము. నియోగమును—

"అజాన న్నర్జున శ్చాపి నిహతం పుత్ర మౌరసం।
జఘాన సమరేశూరాన్ రాజ్ఞస్తాన్ భీష్మరక్షిణః॥" భీష్మపర్వము.

"యుద్ధమున తనయౌరసపుత్రుడు చచ్చెననియెఱుగక అర్జునుడు భీష్ముని పార్శ్వరక్షకులను గొట్టెను." అని ఇరావంతునికిగా ప్రయోగింపబడిన ఔరసశబ్దము బాధించు నని పూర్వపక్షులు వాదించినారు. తనభార్య యందు తనవలన బుట్టినకుమారుడు ఔరసుడు అనువిశేషణము లేకయే పుత్రశబ్దమాత్రముచేతనే వ్యవహరింప బడుచున్నాడు. భాషాశైలి యట్లుండగా నిచ్చట ఔరసశబ్దమును ప్రయోగించుటయే, వీడు ధర్మశాస్త్రమందు నిర్వచింపబడిన యౌరసుడు గాడనియు, ఇట ఔరస శబ్దమున్నకు అర్థము వేఱనియు తెలుపుచున్నది. పరక్షేత్రజుడు క్షేత్రికి క్షేత్రజుడనియు బీజి కౌరసుడనియు, వ్యవహరింపబడును. రామాయణమునందు హనుమంతునిగూర్చి జాంబవాదులు ఔరసశబ్దమునే ప్రయోగించినారు.

"స త్వం కేసరిణః పుత్రః క్షేత్రజో భీమవిక్రమః।
మారుత స్యౌరసః పుత్ర స్తేజసా చాపి తత్సమః॥"
"మారుత స్యౌరసః పుత్ర స్తథా సంప్రతి జృంభతే॥"
"మారుత స్యౌరసః పుత్రః ప్లవనే నాస్తి మత్సమః॥"

కనుక ఔరసశబ్దము నియోగ్యమును బాధింపదు. కనుక ఇరావంతుడు ధర్మశాస్త్రములలో చెప్పబడినద్వాదశపుత్రులలోనియౌరసుడు కాడు. భారతము ఆదిపర్వమును పరిశీలించిన, ఉలూపి కామాధీనమానసయై యర్జునుని ప్రార్థింపగా, అర్జునుడు అంగీకరింపకపోగా, ఆమె ప్రాణత్యాగము చేసెద నని చెప్పగా, ఆమెయొక్క ప్రాణసంరక్షణకొఱకు, అధర్మమునకు భయపడి, అర్జునుడు ఆమెతో సంగమించె ననియు, ఆమెతో ఒకరాత్రిమాత్రము నివసించి మరునాడు ఉదయమున గంగయొద్దనున్న తనశిబిరము ప్రవేశించె ననియును, తెలియును. అంతయే గాని వివాహప్రసంగ మచ్చట నేమియును లేదు.

"స నాగభవనే రాత్రిం తా ముషిత్వా ప్రతాపవాన్।
ఉదితేఽభ్యుత్థిత స్సూర్యే కౌరవ్యస్య నివేశనాత్॥" ఆదిపర్వము.

సంతానముకొఱకు ఐరావతుడును, కామాతురతచేత ఉలూపియు, తన నిమిత్తమై యులూపి ప్రాణత్యాగము చేయునను భీతిచేత అర్జునుడును, ఈ కార్యమున బ్రవర్తించి ఇరావంతునింబుట్టించి రని యిందువలన స్పష్టము.

పూ॥ నాగకన్యక కేమి నియోగమేమి ?

ఉ॥ నాగకన్యక కేమి వివాహమేమి ?

కృత్స్న పాండవవంశ జననము.

వీడు శాస్త్రమున చెప్పబడిన ఔరసు డయినను, పౌనర్భవు డయినను, ఎవడైనను ఉత్పాదకునికి అనగా అర్జునునికి చెందును. ఇరావంతుడు అర్జునునికి చెందలేదు. ఎట్లనిన,—

"శృణు రాజ న్మయా సమ్య క్పురా ద్వైపాయనా చ్ఛ్రితం।
ప్రోచ్యమాన మిదం కృత్స్నం స్వవంశజననం శుభమ్॥"

అని జనమేజయునితో 'మీయొక్క వంశజననమును సమస్తముగా చెప్పెదను' అనిప్రతిజ్ఞ చేసి వైశంపాయనులవారు,

"తత్ర ద్రౌపదీం భార్యా మవిన్దన్। స్వవిషయం చాభిజగ్ముః। కుశలినః పుత్రాం శ్చోత్పాదయామాసుః। ప్రతివింధ్యం యుధిష్ఠిరః। సుతసోమం వృకోదరః। శ్రుతకీర్తి మర్జునః। శతానీకం నకులః। శ్రుతకర్మాణం సహదేవ ఇతి। యుధిష్ఠిర స్తు గోవాసనస్య శైబ్యస్య దేవికాం నామ కన్యాం స్వయంవరాం లేభే। తస్యాం పుత్రం జనయామాస యౌధేయం నామ। భీమసేన స్తు కాశ్యాం బలం ధరాం నా మోపయేమే వీర్యశుల్కాం తస్యాం పుత్రం సర్వగం నామోత్పాదయామాస। అర్జునః ఖలు ద్వారావతీం గత్వా భగినీం వాసుదేవస్య సుభద్రాం నామ భద్రభాషిణీం భార్యాముదావహత్ స్వవిషయం చాభ్యాజగామ। కుశలీ తస్యా మభిమన్యు మతీవగుణ సంపన్నం దయితం వాసుదేవస్య అజనయత్। సహదేవస్తు మాద్రీ మేవస్వయంవరే విజయాం నా మోపయేమే మద్రరాజస్య ద్యుతిమతో దుహితరం। తస్యాం పుత్ర మజనయత్ సుహోత్రం నామ। నకులస్తుచైద్యాం కరేణుమతీం నామ కన్యా ముదావహత్ తస్యాం పుత్రం నిరమిత్రం నా మాజనయత్। భీమసేనస్తు పూర్వమేవ రాక్షసం ఘటోత్కచం నామ హిడింబాయాం పుత్ర ముత్పాదయామాస। ఇ త్యేతే ఏకాదశ పాండవానాం పుత్రాః। తేషాం వంశకరో౽భిమన్యుః॥"

"అయిదుగురును ద్రౌపదియందు ప్రతివింధ్య సుతసోమ సుతకీర్తి శతానీక శ్రుతకర్మలను బడసిరి. దేవికయందు ధర్మరాజు యౌధేయుని, బలంధరయందు భీముడు సర్వగుని, సుభద్రయందు అర్జునుడు అభిమన్యుని, కరేణుమతియందు నకులుడు నిరమిత్రుని, విజయయందు సహదేవుడు సుహోత్రుని

భీముడు హిడింబయందు ఘటోత్కచుని పుట్టించిరి. ఈపదునొకండ్రు పాండవుల పుత్రులు వారికి వంశకరు డభిమన్యుడు." అని సమస్తమయిన మీ వంశజననమును చెప్పెద నని ఘటోత్కచుని గూడ చెప్పి ఇరావంతుని చెప్ప లేదు. కృత్స్న మనుటచే 'ఏకాదశ' యనునది పరిసంఖ్య. కనుక ఇరావంతుడు అర్జునునికి చెందడు, కనుక ఔరసుడుగాడు, పౌనర్భవుడును గాడు. బభ్రువాహనుడు పుత్రికాపుత్రుడుగాన నిచట చెప్పబడలేదు. చిత్రాంగద తండ్రి యర్జునునితో చెప్పుచున్నాడు.

"ఏకైకః ప్రసవ స్తస్మి న్వంశే ఽస్మి న్కులే సదా।
తస్మా దేక స్సుతో మేఽస్యాం జాయతే భరత ర్షభ।
ఏత చ్ఛుల్కం భవ త్వస్యాః కులకృ జ్జాయతా మిహ।
ఏతేన సమయే నేమాం ప్రతిగృహ్ణీష్వ పాండవ।
స తథేతి ప్రతిజ్ఞాయ తాం కన్యాం ప్రతిగృహ్య చ।
ఉవాస నగరే తస్మి న్త్రిస్సమాః కుంతీసుతః సమాః।
తస్యాం సుతే సముత్పన్నే పరిష్వజ్య వరాంగనామ్।
ఆమంత్ర్య నృపతిం తం తు జగామ పరివర్తితుమ్॥" ఆదిపర్వము.

"మావంశమున మహేశ్వరునివరముచే ఒక్కొకనికి ఒక్కొకడే సంతానము కలుగును. కనుక ఈకన్యయందు నీకు కలుగునట్టి పుత్రుని మాకు వంశకరునిగా ఇచ్చెదవేని ఈకన్యను నీకిచ్చెదను. అని ఆరాజు చెప్పగా అందుల కర్జునుడు ఒప్పుకొని, ఆమెను గ్రహించి, పుత్రుడు పుట్టగానే ఆరాజునొద్ద వీడుకోలు వడసి, వెడలిపోయెను." ఇందువలన అర్జునునికి బభ్రువాహనుడు చెందడని విశదము గదా.

పూ॥ సంస్కారమును శుల్కమును లేవు గాన అర్జునునికి ఇరావంతుడు చెందలేదు.

ఉ॥ అట్టి పౌనర్భవపుత్రత్వము లేదు.

సంస్కారమును, శుల్కమును, స్వగృహానయనమును, పుత్రస్వామ్యమును, లేనిదానిని నియోగమని యేల యనరాదు. పునర్భవసంకరమనియే యేల చెప్పవలయును.

కనుక ఉలూప్యుపాఖ్యానమందు పూర్వపక్షుల యుపయోగమునకు అకు దెబ్బెత్తు స్వత్తు వయినను లేదు.

దమయంత్యుపాఖ్యానమువలన నీయాచారి మనపడుచున్న దని పూర్వపక్షులు వాదను చేయుచున్నారు.

పూ॥ ఇది ధర్మ్యము గానియెడల దమయంతీ ద్వితీయస్వయంవరమున కని ఋతుపర్ణు డేలవచ్చును?

ఉ॥ "ఆస్థాస్యతి పున ర్భైమీ దమయంతీ స్వయంవరం।
తత్ర గచ్ఛంతి రాజానో రాజపుత్రా శ్చ సర్వశః॥"

సకలరాజులును రాజపుత్రులును పోవుచున్నారు అని నమ్మదగిన దూత చెప్పుటచే అందఱును పోవుచున్నా రని నమ్మి తానును వచ్చెనని చెప్పవచ్చును.

మఱియు,

"దూతా శ్చరంతి పృథివీం కృత్స్నాం నృపతిశాసనాత్।
భైమీ కిలస్మ భర్తారం ద్వితీయం వరయిష్యతి॥"

భీమరాజుయొక్క యాజ్ఞ చే వచ్చితిమని దూతలు చెప్పుటచే భీముడు ఋతుపర్ణునికి పూజ్యుడుగాన ఋతుపర్ణుడు వచ్చెనని గలవచ్చును. భీముడు రావించె నని తలచియే వచ్చెనని గ్రంథమందే చెప్పబడియున్నది.

ఏల వచ్చితి వని భీమ రాజడుగగా "ఆగతోఽస్మి త్వ్వామాచైనం భవంత మభివాదకః" "మీకునమస్కారముచేసి పోవుటకు వచ్చితి నని చెప్పెను."

"అకస్మాత్సహసా ప్రాప్తం స్త్రీమంత్రం నస్మ విందతి,"

"హఠాత్తుగా సాహసముచే స్త్రీలు పంపిన సమాచార మని యెఱుగకపోయెను." అని ఆయనరాకకు. హేతువు గ్రంథమందే చెప్పబడియున్నది. ఇందువలన భీమరాజు రావించె నని తలచినందున వచ్చె నని స్పష్టముగదా. తాము పంపిన సమాచార మనిన రాడనియేగదా దమయంతియు, ఆమెతల్లియును, భీమునియాజ్ఞచేత నని, పునః స్వయంవరమును ప్రకటించిరి. తల్లి ప్రియము గోరునుగనుక ఈయుపాయమున కొప్పుకొనునుగాని, తండ్రి హితముగోరునుగాన, అయశస్సున కోర్వడుగాన, ఇందున కిష్టతింపడనియేకదా, దమయంతి, యీవృత్తాంతమును తండ్రికి తెలియజేయవల దని, తల్లిని ప్రార్థించెను. తల్లికి తెలియదా భీమునితో చెప్పగూడ దని యనిన, దమయంతి ఆతురగాన "ప్రేమపశ్యతిథః నూ న్యపదేషు" అనున్యాయముచేత వేడుకొనె నని సమాధానము.

"దమయంతీరహో౽భ్యేత్య మాతరం ప్రత్యభాషత।
ఆయమర్థో న సంవేద్యో భీమే మాతః కథంచన।
త్వత్సన్నిధౌ నియోక్ష్యేఽహం సుదేవం ద్విజసత్తమం।
యథా న నృపతి ర్భీమః ప్రతిపద్యేత మే మతిం।
తథా త్వయా ప్రకర్తవ్యం మమ చేదిచ్ఛసి ప్రియమ్॥"

"అమ్మా, యీవృత్తాంతమును ఎంతమాత్రము భీమునికి తెలియనీకుము. నీయెదుట బ్రాహ్మణోత్తముడైన సుదేవుని నియమించెదను, నీవు నామేలు గోరుదువేని ఈవిషయము భీమునికైన తెలియకుండునో అట్లుచేయుము."

ఇందువలననే దురాచార మని విశదముగదా. సదాచారమయిన తండ్రికేల తెలియచేయరు. మఱియు నలమహారాజు దమయంతిని నిందించుచున్నాడు. ఏమనిన,

"కథం ను నారీ భర్తార మనురక్త మనువ్రతమ్।
ఉత్సృజ్య వరయే దన్యం యథా త్వం భీరు కర్హిచిత్॥"

"ఓభయస్థులారా, నీవలె నెప్పుడయినను స్త్రీయయినది అనురక్తుడు అనువ్రతుడును అగు, భర్తను విడిచిపెట్టి ఏవిధముగా నన్యుని వరించును."

ఈనిందకు ఉత్తరమందు, నేను పాపము చేయలేదని దమయంతియు, ఈమె పాపముచేయలేదని వాయుదేవుడును చెప్పినారు. ఆపాపమేది ?

పూ॥ పునర్భవము పాపముగాదని యభిప్రాయము.

ఉ॥ అనిర్ణయము, వేదశాస్త్రములుచేయును. వాయువు ఉపన్యసింపనేల, కనుక పునర్భవము పాపము కాదని యభిప్రాయముగాదు.

పూ॥ అనురక్తత్యాగము పాప మని యభిప్రాయము.

ఉ॥ అప్పుడును వాయుభాషణము అయుక్తమే. మఱియు అననురక్తత్యాగమును పాపమే. అట్టిదియును పునర్భవుగాన.

పూ॥ అనురక్తిత్యాగము పాపమని యభిప్రాయము.

ఉ॥ అట్లయిన తోంటియజమానుని త్యాగము ఎంతపాపమో చెప్పవలయునా. అట్లయినను వాయువు అధికభాషణమే చేసెను. కనుక పునర్భవనప్రయత్న పాపమును చేయలేదని యభిప్రాయము. అనువ్రతుడుగాని భర్త లేనేలేడు ఎందుచేతననగా భార్యకు వేఱుగా వ్రతములేదు.

"నాస్తి స్త్రీణాం పృథ గ్యజ్ఞో న వ్రతం నా ప్యుపోషణం।
పతిం శుశ్రూషతే యత్తు తేన స్వర్గే మహీయతే॥" విష్ణుః.

కనుక భార్యాభర్తలు పరస్పరము అనువ్రతులు గానివారలేరు. కనుక అనువ్రతమ్మనునది యెట్లుఅనువాదమో అట్లేఅను రక్తమ్మనునదియు అనువా

దమే. కావున పునర్భవ ప్రయత్న పాతకమే యచ్చట చెప్పబడినది. దమయంతి యొక్క యుత్తరమును వాయుదేవుని సంభాషణమును వినవచ్చును.

"ప్రాంజలి ర్వేపమానా సా ఇదం వచన మబ్రవీత్।
న మా మర్హసి కల్యాణ దోషేణ పరిశంకితుం।
మయా హి దేవా నుత్సృజ్య వృత స్త్వం నిషధాధిప।
తవాభిగమనార్థం తు సర్వతో బ్రాహ్మణా గతాః।
వాక్యాని మమ గాథాభి ర్గాయమానా దిశోదశ।
తత స్త్వాం బ్రాహ్మణో విద్వాన్ పర్ణాదో నామ పార్థివ।
అభ్యగచ్ఛ త్కోసలాయాం ఋతుపర్ణ నివేశనే।
తేన వాక్యే కృతే సమ్య క్ప్రతివాక్యే తథా హృతే।
ఉపాయోఽయం మయా దృష్టో నైష ధానయనే తవ।
త్వాం మృతే న హి లోకేఽన్య ఏకాహ్నా పృథివీపతే।
సమర్థో యోజనశతం గంతు మశ్వై ర్నరాధిప।
స్పృశేయం తేన సత్యేన పాదా వేతౌ మహీపతే।
యథా నాసత్కృతం కించి న్మనసాపి చరామ్యహం।
అయం చరతి లోకేఽస్మిన్ భూతసాక్షీ సదాగతిః।
ఏష మే ముంచతు ప్రాణాన్ యది పాపం చరా మ్యహం।
చంద్రమా స్సర్వభూతానా మంత శ్చరతి సాక్షివత్।
స ముంచతు మమ ప్రాణాన్ యది పాపం చరా మ్యహం।
తథా చరతి తిగ్మాంశుః పరేణ భువనం సదా।
స ముంచతు మమ ప్రాణాన్ యది పాపం చరా మ్యహం।
ఏతే దేవా స్త్రయః కృత్స్నం త్రైలోక్యం ధారయంతి వై।
విబ్రువంతు యథా సత్యం ఏతేవాద్య త్యజంతు మాం।
ఏవ ముక్త స్తయా వాయు రంతరిక్షా దభాషత।
నైషా కృతవతీ పాపం నల సత్యం బ్రవీమి తే।
రాజన్ శీలనిధిః స్ఫీతో దమయంత్యా స్సురక్షితః।
సాక్షిణో రక్షిణ శ్చాస్యాః వయం త్రీ న్పరివత్సరాన్।
ఉపాయో విహిత శ్చాయం త్వదర్థ మతులోఽనయా।
న హ్యేకాహ్నా శతం గంతుం త్వా మృతేఽన్యః పుమా నిహ।
ఉపపన్నా త్వయా భైమీ త్వం చ భైమ్యా మహీపతే।
నాత్ర శంకా త్వయా కార్యా సంగచ్ఛ సహ భార్యయా।
తథా బ్రువతి వాయౌ తు పుష్పవృష్టిః పపాత హ।
దేవదుందుభయో నేదు ర్వవౌ వాయు ర్మనోహరః।

తదద్భుతతమం దృష్ట్వా నలో రాజాథ భారత।
దమయంత్యాం విశంకాం తా మపాకర్ష దరిందమః॥"

"ఓకల్యాణుడా, నాయందు దోషము లేదు. దేవతలను మాని నిన్ను వరించితిని గదా. నిన్నురప్పించుటకయి చేసినయుపాయ మిది. నీవు తప్ప మఱియెవరు 'ఒకదినములో నూఱుయోజనములు రథముతోలగలరు. మనస్సుచేతనైనను లేశమయినను పాపము చేయలేదని నీపాదములు స్పృశించిప్రమాణము చేయుచున్నాను. నేను పాపము చేసినయెడల ఈవాయుదేవుడు నాప్రాణములను హరించునుగాక, ఈసూర్యుడు నాప్రాణములను హరించునుగాక, ఈ చంద్రుడు నాప్రాణములు హరించునుగాక, ఈత్రైలోక్యమును నిలిపియున్న యీముగ్గురు దేవతలును యథార్థమును పలుకుదురుగాక, లేక నన్ను హరింతురుగాక." ఇందువలన దమయంతి రచించిన యుపాయమును సూచ్చేయే అనగా పునస్స్వయంవరమును గూర్చియే నలుడు ప్రశ్న చేసె ననియు, ఆ పునస్స్వయంవరము ఉపాయముగాని యథార్థముగాదనియు, పునస్స్వయంవర పాతకము తాను చేయలేదని ఆమె మొఱయిడుచున్నదనియు, పునస్స్వయంవరము పాతక మనియును, స్పష్టము. అది యుపాయమో యథార్థమో మనుష్య వేద్యము కాదు గాన వాయువు త్తరము చెప్పెను. "నలమహారాజా ఈమె పాపము చేయలేదు. సత్యము చెప్పుచున్నాను. ఈవిధమున నిన్ను రప్పించుట నీకొఱకు చేసినయుపాయముగాని, ఈమెశీలమును మూడుసంవత్సరములు మేము కాపాడితిమి. మీరు మరల కలసికొంటిరి. ఈమెయందు నీవు సంశయింపవలదు. ఈమెను గ్రహింపుము. ఇట్లువాయువు చెప్పుచుండగా పువ్వులవానగురిసెను. దేవదుందుభులు మ్రోగెను. మనోహరమయిన గాలి వీచెను. అయ్యద్భుతమును చూచి నలుడు దమయంతియందలి సంశయమును మానెను." ఇందువలన యథార్థమైన పునస్స్వయంవరము అనగా పునర్భూత్వము పాపమనియు, ఉపాయమాత్ర మయినందున పాపముగాక పోయెనని వాయువు చెప్పె ననియు స్పష్టము. ఇంతకన్న పునర్వివాహమును నిషేధించుట యెట్లు.

ఇంతస్పష్టమయిన నిషేధమును దాచి దమయంత్యుపాఖ్యానమున ఆయాచార మగుపడుచున్నదనుట మిక్కిలి యాశ్చర్య కరముగానున్నది.

పునర్వివాహ బాధక మయినదెల్ల పునర్వివాహ సాధకముగా పూర్వపక్షులచే నుదాహరింపబడుచున్న దని యిప్పటికే చెప్పితిని. మరల నొక నిదర్శనము చూపుచున్నాను: పూర్వపక్షులు శాయనభాష్యమునుండి యీ క్రిందియితిహాసము నుదాహరించి యిది పునర్వివాహోపయోగి యని చెప్పుచున్నారు.

జుహుపు కథ.

"అత్రేతిహాస మాచక్షతే। జుహూ రితి వాగ్నామ సా బ్రహ్మణో జాయాచ। బృహస్పతే రపి వాచస్పతిత్వాత్ బృహస్పతే ర్జుహూ ర్నామ భార్యాబభూవ। కదాచి దస్యాః కిల్బిష మస్యాః దౌర్భాగ్య రూపే ణాసాం చక్రే। అత ఏవ స ఏ నాంపర్యత్యాక్షీత్। అనంతర మాది త్యాదయో దేవాః మిథో విచా ర్యైనా మకిల్బిషాం కృత్వా పునర్బృహస్పతయే ప్రాదు రితి॥"

"ఈవిషయమున నొకయితిహాసము కలదు, జుహు వనగా వాక్కు. ఆమె బ్రహ్మయొక్కభార్య. బృహస్పతియు వాక్పతి గావున, ఆమె అతనికిని భార్య యయినది. ఒకానొకప్పుడు ఆమెయొక్క పాపము ఆమెయొక్క దౌర్భాగ్యరూపమున ఆవిర్భవించినది. అందుచేత నే ఆమెను బృహస్పతి పరిత్యజించెను. తరువాత ఆదిత్యుడు మొదలయిన దేవతలు ఒకరితోనొకరు ఆలోచించి ఆమెను కిల్బిషరహితనుగా చేసి-అనగా ఆమెయందలి పాపమును పోగొట్టి, మరల బృహస్పతికే యిచ్చినారు, అని." ఇచ్చట పూర్వప[illegible]మ యను పదమునకు అర్థము వ్రాయక, 'బ్రహ్మణః' అనుదానికి ఒక బ్రాహ్మణునికి అనియర్థమును వ్రాసినారు. అందువలన వాగ్దేవతయని ఎవరో ఒక స్త్రీ యని వ్రాయుట్లయైనది. ఆమె యిట్లని వాదను చేసిన దట.

"పూర్వం యథా సోమే నానీతాం 'సోమః ప్రథమో వివిదే గంధర్వో వివిద ఉత్తరః' ఇత్యాది క్రమేణానీతాం జుహూం యథాలబ్ధవాన్ తద్వదిదానీమపి."

"నన్ను పూర్వము సోముడు గ్రహించినాడు. తరువాత గంధర్వుడు గ్రహించినాడు. ఆవరుసను ఇప్పటికి ఇతని దగ్గఱకు వచ్చితిని. ఇత డొకడుమాత్రమా? ఓ ఇతనియట్టివారి దివఱకు నా కెందరో!" అని వాదించినదట. కనుక పునర్వివాహము యోగ్యమట. అయినను ఆమెయొక్క మొండివాదము గెలువ లేదని 'దేవతలు ఆమెయొక్క పాపమును పోగొట్టి' రనుటచేత నే తెలియుచున్నది. మొండివాదమే గెలిచినయెడల పాప మెక్కడిది? పాపము లేనియెడల దానిని పోగొట్టుట యెక్కడిది? కుంతిని సూర్యుడు గూడి ఆమెకు మరల కన్యాత్వము నిచ్చెను. అంజనను వాయువు గూడి ఆమెకు అదోషము లేకుండ చేసెను. ద్రౌపదికి ద్వితీయాది వివాహములయందు అవివాహితాత్వమును సాంబమూర్తి యొసంగెను. అట్లే వాక్కునకు దేవతలు పరపూర్వాత్వపాతకమును పోగొట్టినారు. ఈయితిహాసమువలన ఒకడు గ్రహించినది రెండవవానికి పనికిరాదనియు, అనగా స్త్రీపునర్వివాహము కూడదనియు, నిశ్చయముగదా. ఇట్టిబాధక ప్రమాణముల నెల్లసాధకములనుగా పూర్వపక్షులు వ్రాసికొనుటయు ఆశ్చర్యముగదా. భారతము.

ద్రౌపదీవివాహము, ద్రౌపది భగవంతునిగూర్చి,—

ద్రౌపది వృత్తాంతము

"సహధర్మచరీ భర్తురేకా వైకస్య చైవహి।
ధర్మస్య ఏకః పతిః స్త్రీణాం కౌమార ఇతి కౌశికః।
ఏవం గతే ధర్మపథే న వృణే బహుపుంస్కతామ్।
అలోకాచరితా దస్మాత్కథం ముచ్యే హ సంకరాత్॥"

"ఒక్కతె యే ఒకభర్తకేధర్మపత్ని. స్త్రీలకు ప్రథమపతి యొక్కడే ధర్మ్యుడు. అని కౌశికులవారు చెప్పినారు. ధర్మమార్గ మిట్లుండగా బహుపురుషులను కోరను. లోకవిరుద్ధమయిన ఈసంకరము నాకెట్లు తప్పును?'' అని వేడుకొనెను. అందునకు సాంబమూర్తి నీకు ఐదుగురు భర్తలు తప్పరని చెప్పెను. అంతట ద్రౌపది అవివాహితకు వివాహము కూడును గాని వివాహితకు కూడదుగాన,

''యది మే పతయః పంచ వర మిచ్ఛామి త్రైమ్యథః।
కౌమారం చ భవే త్సర్వే స్సంగమే సంగమేచ మే॥''

''నాకు ఐదుగురుభర్తలు తప్పకేని వారిలో ప్రతివానితోను వివాహమున అవివాహితాత్వమును గలుగజేయ వలయును.'' అని వేడుకొనెను. ఇచ్చట సంగమశబ్దము 'సంగచ్ఛస్వ సహ భార్యయా' అన్నచోటనెట్లో అట్లే కూటమిని చెప్పునదిగా ప్రయోగింపబడినది. మైథునపర్యాయము గాదు. 'అట్లయిన కౌమారప్రార్థనవ్యర్థము. పూర్వశ్లోకములయందును వివాహములేని షేధింపబడినవి. కనుక అవివాహితాత్వము కొఱకు ప్రార్థన, కౌమారమనగా అవివాహితాత్వము. కౌమారపతి యనుపదముచే స్పష్టము. 'న మే త్వయా కౌమార బంధక్యా కిమప్ప్రయోజనం,' 'అవివాహిత దశయందే రంకులాడివైన నీతో నా కేమియుప్రయోజనము లేదు,' అని మాయామాలతిని నందనుడు దూషించుచున్నాడు. దేవీభాగవతమందు మందోదరి చెప్పుచున్నది,—

''నాహం పతింకరిష్యామి నేచ్ఛా మేస్తి పరిగ్రహే।
కౌమారం వ్రత మాస్థాయ కాలం నేష్యామి సర్వదా॥''

"నేను భర్తను గ్రహింపను, నాకు వివాహమం దిచ్ఛ లేదు, కౌమార వ్రతమును ధరించి కాలమును సదా గడిపెదను.'' ఇందువలన కౌమారమనగా అవివాహితాత్వమని స్పష్టము. కనుక నే కౌమారపతి యనగా ప్రథమపతి. అట్లే నారదాదిప్రయోగములు. ''ధర్మస్య ఏకపతిః స్త్రీణాం కౌమార ఇతి కౌశికః'' ''కౌమారంపతి ముత్సృజ్య యా త్వన్యం పురుషం శ్రితా। పునః పత్యుర్గృహం యాయా త్సాద్వితీయా ప్రకీర్తితా'. వసిష్ఠస్మృతియందు "కౌమారంభర్తార ముత్సృజ్య అన్యైస్సహ చరిత్వా అస్యైవ కుటుంబ మాశ్రయతి సా పునర్భూర్భవతి'' కనుక అవివాహితాత్వమును ప్రార్థించెను. భగవంతుడును,

''సత్కృ దుక్తం త్వయా నైత స్నా ధర్మ స్తే భవిష్యతి।
పంచభిః ప్రాప్య కౌమారం మహాభాగా భవిష్యసి॥''

"నీవు పలుమాఱు వేడుకొంటివి గాన నీకు అధర్మము కలుగదు. అయిదుగురతోను కౌమారమును పొంది యదృష్టవంతురాల వగుదువు." అని వరమిచ్చెను. కనుకనే ద్రౌపది వివాహములయందు దినదినము మరల కన్యయే యగుచుండెను. ఇచ్చట బ్రహ్మచర్య క్షారలవణవర్జనాది వ్రతము లుండుటచే కన్యాత్వము అసంస్పృష్టమైథునాత్వ మని చెప్పగూడదు.

''ఇదం చ తత్రాద్భుతరూప ముత్తమం జగాద దేవర్షి రతీతమానుషం।
మహానుభావా కిల సా సుమధ్యమా బభూవ కన్యైవ గతే గతేఽహని॥''

ఇందువలన వివాహితావివాహము పాతక మని స్పష్టము.

దివ్యా దేవి కథ.

దివోదాసుడు తనకూతును రెండవ భర్తకిచ్చె ననియు, అదికలియుగమున ననియు, పూర్వపక్షులు వ్రాసినారు. ఆ కథాభాగమును పద్మపురాణము నుండి యెత్తి వ్రాసినారు. ఇచ్చటను ముఖ్యమయినమాటలకు అపార్థములు చెప్పినారు.

''స తాం దృష్ట్వా దివోదాసో దివ్యాదేవీం సుతాం తదా।
కస్మై చ దీయతాం కన్యా సువరాయ మహాత్మనే।
చిత్రసేనం మహాత్మానం సమాహూయ తతో నృపః।
కన్యాం దదౌ దివోదాస శ్చిత్రసేనాయ ధీమతే।
తస్యా వివాహ కాలస్య సంప్రాప్తే సమయే నృప।
మృతోఽసౌ చిత్రసేన స్తు కాలధర్మేణ వై కిల।
దివోదాస స్తు ధర్మాత్మా బ్రాహ్మణై స్సంప్రణోదితః।
వివాహార్థం మహారాజో మానసం కృతవా న్నృపః।
పున ర్దత్తా తదా తేన దివ్యాదేవీ ద్విజో త్తమ।
పుణ్యసేనాయ పుణ్యాయ తస్మై రాజ్ఞే మహాత్మనే॥''

"తస్యా వివాహకాలస్య సంప్రాప్తే సమయే" అనగా 'ఆమెయొక్క వివాహకాలముయొక్క సమయము సంప్రాప్తించగా,' అనగా 'వివాహకాలము సన్నము కాగా,' అని యర్థము. కనుక, వివాహమునకు ముందే చిత్రసేనుడు మృతుడాయెను. పూర్వపక్షులు ఈకథను సవిస్తరముగా వ్రాసి ఆమెకు ఇరువదియొక వివాహము లాయె నని తెలియజేసినారు. యీపక్షు కథయుం

దును ఈపతులెల్ల వివాహము గాకముందే, మృతిబొందిరి. వివాహ మయిన తరువాత మృతిబొందిన వాడెవడును లేడు. ఈయర్థము సంస్కృతభాష యెఱిగినవారికి ఆకథను చదివిన స్పష్టమగును. మాలతీ మాధవమున,

"ప్రేమ్ణాతుర్ద్రీథి తేతి యా ప్రియసఖీహస్తోపనీతానయా।
విస్తారి స్తనకుంభకుట్మలభరోత్సంగేన సంభావితా।
సంప్రాప్తేత్వథపాణి పీడనవిధౌ మాం ప్రత్యపేతాశయా।
యా మయ్యేవ లవంగికే త్యవగతే సర్వస్వ దాయీకృతా॥"

"సంప్రాప్తే పాణిపీడనవిధౌ" అనగా పాణిగ్రహణము అనగా వివాహము సంప్రాప్తింపగా, అనగా సమీపింపగా అనియర్థము. ఈరూపకమున సంప్రాప్తమని చెప్పబడిన వివాహము జరుగనే లేదు. కనుక వివాహమునకు ముందు చిత్రసేనుడు అనగా వరుడు మృతిబొందె నని స్పష్టము. ఇట్లే ఈకథ పొడుగునను, వివాహమునకుముందే వరులు మృతిబొందుచుండిరనియే చెప్పబడియున్నది.-దివ్యాదేవిని, మంత్రసంస్కృత కానందున, కలియుగ మయినందున, సంస్కారమునకుముందే వరులు చచ్చినందున, మరల మరల దివోదానుడు ఇచ్చుచుండె నని సిద్ధాంతము. పూర్వపక్షు లుదాహరించిన దేవతాచరిత్రములయందును పునర్వివాహము నిషిద్ధ మనియే సిద్ధాంతింపబడినది. మఱియొక్క యుదాహరణము.

దేవీభాగవతమున నహుషుని యుత్క్రమము.

"తే గత్వాంగిరసః పుత్రం ప్రోచుః ప్రాంజలయ స్సురాః।
జానీమః శరణం ప్రాప్తా మింద్రాణీం త వేశ్మని।
స్వాధేయా నహుషాయాద్య వాసవో సౌకృతోయతః।
వృణోత్వియం వరారోహా పతిత్వేవర వర్ణినీ।
బృహస్పతి స్సురా నాహ తచ్ఛ్రుత్వా దారుణం వచః।
నాహంత్యక్ష్యేతు పౌలోమీంసతీంచ శరణాగతామ్॥"

"దేవతలు బృహస్పతి యింటికిపోయి అతనితో నిట్లనిరి. శచీదేవి నీయింట శరణు జొచ్చియున్నది; ఇప్పుడు నహుషుడే యింద్రుడుగాన అతనికి ఈమెను ఈయవలసినది. అతనిని ఈమె పతినిగా వరింప వలయును. ఈమాటవిని బృహస్పతి దారుణమైన యుత్తరము చెప్పెను. శరణుజొచ్చిన పతివ్రతయైన శచిని నేను విడిచిపెట్టను!" అంతట శచి దేవినిగూర్చి తపస్సుచేసి దేవియొక్క వరముచేత ఇంద్రునిజూచి అతనితో తన ఆపదను చెప్పుకొనెను.

''నహుషో నామ రాజర్షి స్థ్సాపితో భవదాసనే।
త్రిదశై ర్మునిభి శ్చైవ స మాం బాధేత నిత్యశః।
పతిం మాం కురు చార్వంగి తురాసాహం సురాధిపమ్।
ఏవం వదతి మాం పాప్మా కిం కరోమి బలార్దన॥'' అని.

"అతడు కోరినప్రకారము చేయుము, ఇప్పుడు నే నేమియు చేయజాలను'' అని యింద్రుడు పలికెను. (ఈకాలమందు ఇంద్రుడు స్వారాజ్యచ్యుతుడై దాగి యుండెను.) అందునకు శచీదేవి,

''నార్యస్మ్యహం న కులటా త్వచ్చి త్తాతిపతివ్రతా।
నాస్తి మే శరణం తత్ర యో మాం రక్షతి దుఃఖితామ్॥''

''నేను స్త్రీనిగాని, రంకులాడినిగాను, నన్నక్కడ రక్షింపగల దిక్కెవ్వరును లేరు.'' అని యుత్తరము చెప్పెను. అందులకు దేవేంద్రుడు,

''శీల మేవ హి నారీణాం సదా రక్షతి పాప్మతః।
తస్మా త్త్వం శీల మాస్థాయ స్థిరాభవ శుచిస్మితే॥'' అని,

శీలమును కాపాడుకొమ్మని చెప్పెను. పిమ్మట మునిరథ మెక్కి రమ్మని నహుషునితో శచి యొక్క పన్నాగము పన్నెను. అట్లు వచ్చునప్పుడు అగస్తి శాపముచే వాడు సర్పమై భూలోకమున బడెను. ఈయితిహాసమువలన, ద్వితీయపతిని వరించుట రంకుతనమనియు, శీలభంగ మనియు, సిద్ధాంతము గదా.

స్త్రీలకై ధర్మోపదేశము.

"కలావస్మిన్యుగే పాపే నరకం యాంతి మానవాః।
తావ త్తిష్ఠంతి తే తత్ర, యావ త్స్యా ద్యుగ పర్యయః।
పునశ్చ మానుషే లోకే భవంతి భువి మానవాః।
యదా సత్య యుగ స్యాదిః కలే ర న్తశ్చ స్యాదిహ।
తదా స్వర్గా త్పుణ్యకృతో జాయన్తే కిల మానవాః।
యదా కలియుగ స్యాది ర్ద్వాపరస్య క్షయ స్తదా।
నరకా త్పాపిన స్సర్వే భవన్తి భువి మానవాః।
ఏవం కాల సమాచారో నాన్యథా భూ త్కదాచన।
కదాచి ద్దైవయోగా త్తు ప్రాణినాం వ్యత్యయో భవేత్।

కలౌ యే సాధవః కేచి ద్ద్వాపరే సంభవంతి తే।
తథా త్రేతా యుగే కేచి త్కేచి త్సత్యయుగే తథా।
దుష్టా స్సత్యయుగే యే తు తే భవ న్తి కలావపి॥'' దేవీభాగవతము.

పుణ్యపాపులు అనేకయుగములు స్వర్గ నరకముల యందుందు రనిశాస్త్రములు చెప్పుచున్నవి. యజ్ఞాదికమెల్ల నెట్లు స్వర్గముకొఱకో అట్లే పురుషునికి ఉపనయనమును, స్త్రీకి వివాహరూపమగు నుపనయనమును ఏర్పడినవి. అట్టి యనేకయుగ భర్తతోడి స్వర్గమును కోల్పోయి, అనేకయుగములు నరకమున గూల్చునట్టిరంకును ధర్మమని పేర్కొని యాచరించుట కెట్లు మనసొప్పును. నాలుగురోజుల రంకులోని సౌఖ్యమె యగపడినదిగాని అనేకయుగముల నరకమును, రంకుమానిన అనేకయుగములు భర్తతోడి స్వర్గమును అగపడినవి కావు. ఓపుణ్యవతులారా,

"ఋతుస్నాతా తు యా నారీ భర్తారం నోపసర్పతి।
సా మృతా నరకం యాతి వైధవ్యం చ పునఃపునః॥" పరాశరః.

ఋతుస్నాతవై భర్తనుపసర్పింపక యుండుట మొదలగు పాతకములచే నరకమును గలిగినది. ఆనరకము ముగిసి మరల జన్మము కలిగినది. ఆపాతకముచేతనే ఈజన్మమందు వైధవ్యము కలిగినది. మరల నరకమునకు ప్రయత్నము చేయక ఓర్పుగల్గి భర్తతోడి స్వర్గమును ఈమారైనను పొందుడు. మీదుశ్శీలతచేతను అనర్థా పునర్వివాహాదిపాతకములచేతను అతనిని నరకమున గూల్పకుడు. మీకు వివాహమనెడి యుపనయన సంస్కారముచేసి అనశ్వరమైన ద్విజాతిత్వమును కలుగజేసిన మహోపకారియయినభర్తను శీలభంగముచేత నరకమున గూల్చుటకు మీకు మనస్సు ఒప్పునా! అట్లు చేసిన మీకుమాత్రము నరకము తప్పునా!

"అనుయాతి న భర్తారం యది దైవాత్కథంచన।
తత్రాపి శీలం సంరక్షేత్ శీలభంగాత్ప తత్యధః।
తద్వ్యోగుణ్యా దపిస్వర్గాత్ పతిః పతతి నాన్యథా।
తస్యాః పితా చ మాతా చ భ్రాతృవర్గ స్తథైవ చ॥" స్కాందపు.

"దైవికముగా సహగమనము చేయక నిలిచిపోయినయెడల, శీలమును కాపాడుకొనవలయును. కాపాడుకొననియెడల భర్త స్వర్గమునుండి నరకమున గూలును. ఇది తప్పదు. దానితండ్రియు, తల్లియు, భ్రాతలును, నరకమున గూలుదురు." శీలరక్షణమనగా అన్యపతిని వరింపకుండుటయని సహమౌని కథయందోళచినిగూర్చిన యింద్రవచనమువలన ఈగ్రంథమందే నిశ్చయింపబడినది.

"మృతే భర్తరి సాధ్వీ స్త్రీ బ్రహ్మచర్యే వ్యవస్థితా।
స్వర్గం గచ్ఛ త్యపుత్రాపి యథా తే బ్రహ్మచారిణః॥" మనుః.

పతివ్రతయగు విధవ, బిడ్డలు లేనిదియైనను స్వర్గముఁబొందును.

‘‘మృతేభర్తరి యా నారీ భర్తారం కరణై స్త్రిభిః।
ధ్యాయంతీ దేవతాబుద్ధ్యా కాషాయాంబర ధారిణీ।
హతస్పృహేంద్రియార్థేషు దేవోపాసనతత్పరా।
తిష్ఠే త్సా ప్రాప్నుయా దేవ తం భర్తారం పతివ్రతా॥’’ స్కాందము.

పతివ్రతయైన విధవ తప్పకుండ ఆభర్తనే మరల పొందును.

‘‘పత్యౌ మృతేపి యా యోషి ద్వైధవ్యం పాలయే త్క్వచిత్ ।
సా పునః ప్రాప్య భర్తారం స్వర్గ లోకం సమశ్నుతే॥’’ స్కాందము.

వైధవ్యమును పాలించినస్త్రీ మరల ఆభర్తను పొంది స్వర్గము ననుభవించును.

‘‘పున శ్చిరాయుః సా భూత్వా జాయతే విమలే కులే।
పతివ్రతా తు యా నారీ తమేవ లభతే పతిమ్॥’’ గారుడము.

‘‘ఆపతివ్రత మరల చిరాయువై పవిత్రమయినకులమందు జన్మించును. మరల వానినే పతినిగాపొందును.’’ ఇట్లు సకలశాస్త్రములును పునర్వివాహము నరకమున గూల్చుననియు బ్రహ్మచర్యము స్వర్గముఁ బొందించుననియుఁ చెప్పుచుండగా జ్ఞానవంతురాలగు స్త్రీ యీపునర్వివాహ పాతకమున కొడిగట్టునా! ధర్మపరులు ఈపాతకమును ధర్మమని లోకమున కెట్లుపదేశింపుదురు?

ఇతి శ్రీ కౌశికగోత్రాపస్తంబసూత్ర శ్రీయజుశ్శాఖాధ్యాయి వేదాన్వవాయోద్భూత శ్రీమద్వేంకటరాయశాస్త్రిపౌత్ర బ్రహ్మవాది శ్రీమద్వేంకటరమణశాస్త్రిపుత్ర వేంకటరాయశాస్త్రివిరచితం బయిన

స్త్రీపునర్వివాహ దుర్వాద నిర్వాపణము.

సమాప్తము.

ధర్మప్రమాణ నిర్ణయము.

ఈ వాదమున ప్రథమధర్మమైన యాచారముయొక్క ప్రామాణ్యమును ప్రతిపక్షులు పాటింపనందునను వారు చెప్పుచున్నట్లు శ్రుతిస్మృత్యాదులు ఈ పునర్వివాహమును విధించుచెడల ఆచారము తద్విరుద్ధమయినను వారి సిద్ధాంతము కొంత యాదరణీయ మగును గనుకను వారు గ్రహించిన శ్రుత్యాది ప్రమాణములనుమాత్రమే గ్రహించి యీగ్రంథము వ్రాయబడినది.

"శ్రుతి స్తు వేదో విజ్ఞేయో ధర్మశాస్త్రం తు వై స్మృతిః।
తే సర్వార్థే ష్వమీమాంస్యే తాభ్యాం ధర్మో హి నిర్బభౌ॥"
"యోఽవమన్యేత తే మూలే హేతుశాస్త్రాశ్రయా ద్విజః।
స సాధుభి ర్బహిష్కార్యో నాస్తికో వేదనిందకః॥" మనుః.

"శ్రుతిస్మృతులే ధర్మమునకు మూలము. వానిని కుయుక్తులచే నిరసించువారు నాస్తికులు, వారిని బహిష్కరింపవలయును."

"శ్రుతిస్మృతి పురాణేషు విరుద్ధేషు పరస్పరం।
పూర్వం పూర్వం బలీయ స్స్యా దితి న్యాయవిదో విదుః॥
శ్రుతిస్మృతి పురాణానాం విరోధో యత్ర దృశ్యతే।
తత్ర శ్రౌతం ప్రమాణం తు తయో ర్ద్వైధే స్మృతి ర్వరా॥" వ్యాసః.

"శ్రుతిస్మృతిపురాణములలో విరోధ మగపడినప్పుడు పూర్వపూర్వము బలీయము." ఇందువలన శ్రుతిస్మృతి పురాణములు ప్రమాణమని తెలియుచున్నది. అయినను పూర్వపక్షులు సకలస్మృతులను తాము యథేచ్ఛముగా ప్రమాణీకరించుచు పూర్వోత్తర వచనముల నడుగద్రొక్కి అందువలన తమ వాదమున కుపయోగించునట్లగపడు వచనములనుమాత్ర ముదాహరించుకొనుచు, తమ ప్రమాణవచనములకు తాము వచించిన యపార్థములను ఖండించుటకుగాను నిషేధకోటివారు ఆయాస్మృతులనుండియే వచనాంతరముల నుదాహరించినచో, ఆ స్మృతి యీ యుగమునకు పనికిరాదు, ఈ స్మృతి ఆ యుగమునకు పనికిరాదు అని బెదరగొట్టుచున్నారు. మను నారదగౌతమాది స్మృతులనుండి కొన్ని వచనములు వ్రాసికొని నిషేధపక్షమువారు ఆ స్మృతులనుండియే అన్యవచనముల నుదాహరించునప్పుడు,

నారదసంహితా.

పూ॥ "భగవాన్ మనుః ప్రజాపతిః సర్వభూతానుగ్రహార్థ మాచారస్థితి హేతుభూతం శాస్త్రం చకార-తదేత చ్ఛ్లోకశత సహస్ర మాసీత్-తేన అధ్యాయసహస్రేణ మనుః ప్రజాపతి రుపనిబధ్య దేవర్షయే నారదాయ ప్రాయచ్ఛత్-స చ తస్మా దధీత్య మహత్త్వా న్నాయం గ్రంథః సుకరో మనుష్యాణాం ధారయితు మితి ద్వాదశభి స్సహస్రైః సంచిక్షేప-తచ్చ సుమతయే భార్గవాయ ప్రాయచ్ఛత్-సచత స్మాదధీత్య తథైవ ఆయుర్హ్రాసా దల్పీయసీ మనుష్యాణాం శక్తి రితిజ్ఞాత్వా చతుర్భి స్సహస్రైః సంచిక్షేప-తదేతత్సుమతికృతం మనుష్యా అధీయతే-విస్తరేణ శతసహస్రం దేవగంధర్వాదయః।"

"భగవంతు డయిన మనువు ధర్మశాస్త్రమును చేసి నారదులవారి కిచ్చెను. నారదులవారు దానిని సంగ్రహించి సుమతి కిచ్చిరి. దానిని సంగ్రహించి సుమతి యీ గ్రంథమును చేసెను." అని నారదసంహితయందు గలదు. కనుక నారదోక్తములెల్ల మనుధర్మములే-కావున,

"కృతే తు మానవా ధర్మాః త్రేతాయాం గౌతమాః స్మృతాః।
ద్వాపరే శాంఖలిఖితాః కలౌ పారాశరాః స్మృతాః॥" బృహస్పతిః.

కృతయుగమున మనుధర్మములు, త్రేతయందు గౌతమములు, స్మరింపబడెను. ద్వాపరమందు శాంఖలిఖితములు. కలియుగమున పారాశరములు స్మరింపబడెను." అను ప్రమాణమువలన కలియుగమున మానవగౌతమ శాంఖలిఖిత ధర్మములను గ్రహింపదగదు. కనుక "శేషం ముని విభాషి" తమ్మను వచనమువలన తదితరధర్మములను గ్రహింపవలయును. మను నారదాది ధర్మములను ఈ యుగమున గ్రహింపరాదు అనియు, పారాశరములనుమాత్రమే గ్రహింపవలయుననియు ఆక్షేపింతురు. ఇందునకు సమాధానము ఇచ్చట "స్మృతాః" (స్మరింపబడెను) అనుపదము స్మరణమే యొక్క కాలమును చెప్పును. ఇతరయుగముల నగ్రాహ్యము లని యీవచనము చెప్పదు. యుగమున కొక స్మృతిగా క్రమముగా వచించినందున, ఆయాస్మృతి ఆయాయుగమున ప్రధానమను నభిప్రాయముగపడుచున్నది. మను విరోధమున త్రేతయందు గౌతమములును, తద్విరోధమున ద్వాపరమున శాంఖలిఖితములును, తద్విరోధమున కలియుగమున పారాశరములును, గ్రాహ్యము లని భావము. సాధారణ ధర్మములనుంగూడ పరాశరులవారు స్మరించిరని విశదమేకదా. కనుక విరోధము నన్య ఇతరయుగముల నగ్రాహ్యము లని భావము గాదు.

పరాశరులవారు.—

౧. "మార్జారమక్షికాకీట పతంగ క్రిమి దర్దురా।
మేధ్యామేధ్యం స్పృశంతోపి నోచ్ఛిష్టం మను రబ్రవీత్॥"
౨. మహీం స్పృష్ట్వాగతం తోయం యాశ్చాన్యోన్యస్య విప్రుషః।
భుక్తోచ్ఛిష్టం తథాస్నేహం నోచ్ఛిష్టం మను రబ్రవీత్॥
౩. ప్రపాపణే ప్రాణభృతాం దద్యాత్త త్ప్రతిరూపకం।
తస్యానురూపం మూల్యం వా దద్యా దిత్యబ్రవీన్మనుః॥
౪. శుష్కాన్నం గోరసం స్నేహం శూద్రవేశ్మన ఆగతం।
పక్వం విప్రగృహే భుక్తం భోజ్యం త న్మను రబ్రవీత్॥"

అని వచించిరి. ఇందువలన్ అసాధారణ ధర్మముల నే చెప్పి రనగూడదు.

మఱియు,

"మృతసూతక పుష్టాంగం ద్విజం శూద్రాన్న భోజినం।
అహం త న్న విజానామి కాం. వా యోనిం గమిష్యతి॥
గృధ్రో ద్వాదశ జన్మాని దశ జన్మాని సూకరః।
శ్వయోనా సప్త జన్మాని ఇత్యేవం మను రబ్రవీత్॥"

"మృతసూతక శూద్రాన్నములను భుజించుద్విజుడు ఏపాడుయోనియం దుద్భవించునో నే నెఱుంగను. పండ్రెండు జన్మములు గద్దయనియు, పది జన్మములు పందియనియు, ఏడు జన్మములు కుక్కయనియు మనువు వచించెను." అన్నియు మనుధర్మములను స్మరించియున్నారు.

మఱియు,

"మనునా చైవ మేకేన సర్వశాస్త్రాణి జానతా।
ప్రాయశ్చిత్తం హి తే నోక్తం గోఘ్న శ్చాంద్రాయణం చరేత్॥

"సకలశాస్త్రవేత్తయు నద్వితీయుండు నగు మనువును ఇట్లే అనగా నా వలె అనగా పరాశరులవలె గోఘ్ననికి చాంద్రాయణము ప్రాయశ్చిత్తము విధించెను." అనిరి.

మఱియు,

"అతః పరం ప్రవక్ష్యామి ప్రాణిహత్యాసు నిష్కృతిం।
పరాశరేణ పూర్వోక్తాం మన్వర్థేఽపి చ విస్తృతామ్॥"

"ఇకను, వృద్ధపరాశరులవారు పూర్వము చెప్పినదియు మనువు గ్రంథమున విస్తరించినదియు నగు ప్రాణిహింసా ప్రాయశ్చిత్తమును చెప్పబోవుచున్నాను." అనిరి.

పరాశరులవారు ప్రాయశ్చిత్తములనుమాత్రమే 'పరాశరేణ చాప్యుక్తం ప్రాయశ్చిత్తం విధీయతే ।' అని ప్రాయికముగా స్మరించిరి. అందు పలుమారు నామగ్రహణము లేక మనుధర్మములను చెప్పిరి. 'మనురబ్రవీ' త్తని పలుమారు వచించిరి. సర్వజ్ఞుఁడయిన మనువు చెప్పినదే చెప్పితినని సంవాదము చెప్పుకొనిరి. మనువు చెప్పినదానిని చెప్పబోవుచున్నానని ప్రతిజ్ఞచేసిరి. ఇట్లుండగా మనుధర్మములకు యుగనియమమెట్లు సంభవించును ?

మఱియు "కృతేతు మానవాధర్మా" అనిన బృహస్పతియే,

"ఉక్తో నియోగో మనునా నిషిద్ధ స్స్వయ మేవ తు।
యుగక్రమా న్న శక్యోఽయం కర్తు మన్యై ర్విధానతః॥
తపోజ్ఞాన సమాయుక్తాః కృతత్రేతా యుగే నరాః।
ద్వాపరేచ కలౌ నృణాం శక్తిహాని ర్హి నిర్మితా॥
అనేకధా కృతాః పుత్రా ఋషిభి శ్చ పురాతనైః॥
న శక్యంతే ధునాకర్తుం శక్తిహీనై రిదంతనైః॥" అని

కలియుగమునకు నియోగమును మనువు నిషేధించెనని వచించెను.

మఱియు బృహస్పతి,

"తావ చ్ఛాస్త్రాణి శోభన్తే తర్కవ్యాకరణానిచ।
ధర్మార్థమోక్షోపదేష్టా మను ర్యావ న్న దృశ్యతే॥"

"ధర్మార్థమోక్షముల నుపదేశించు మనువు ఎంతకాలము చూడబడడో అంతకాలము తర్కవ్యాకరణాది శాస్త్రములు శోభించును." అని మనుమతమును విధించెను. ఈపతనవిధి కృతమునకుమాత్ర మనుటకు ప్రమాణము లేదు. ఇతరయుగములకు "త్రేతాయాంగౌతమాః స్మృతాః" ఇత్యాది వచనముల వలన గౌతమాదిపతనమును విధించె ననిన కృతమునకుమాత్రము "కృతేతు మానవా ధర్మాః" అనువచనమును చెప్పలేదా? మఱియు పరాశరులవారు ప్రాయశ్చిత్తమునే చెప్పిరిగాని మోక్షమును చెప్పలేదు. కనుక యుగనియమేమియు శ్లోకభావము గాదు.

మఱియు భారతమున,

"ఉత్తమార్ద్దే వరాత్పుంసః కాంక్షంతే పుత్ర మాపది।
అపత్యం ధర్మఫలదం శ్రేష్ఠం విందంతి మానవాః॥
ఆత్మశుక్రాద పిపృథే మనుస్స్వాయంభువోऽబ్రవీత్ ।" అని పాండురాజు తనభార్యను ద్వాపరమున మనుధర్మము ప్రకారము నియోగించెను.

మఱియు భారతము,

"పురాణం మానవో ధర్మః సాంగో వేద శ్చికిత్సితమ్।
ఆజ్ఞాసిద్ధాని చత్వారి న హంతవ్యాని హేతుభిః॥"

"పురాణమును,మనుధర్మములును,సాంగమగు వేదమును,ఆయుర్వేదమును ఈ నాలుగును ఆజ్ఞాసిద్ధములు తర్కముచే ఖండింపదగవు." అని మనుధర్మముల నుత్కర్షించెను. భారతము కలియుగమున బుట్టినది. కనుక కలియుగముకొఱకు ధర్మములను చెప్పునది. మనుధర్మములను చెప్పినది. ఇచ్చట శ్రుతి స్మృతి పురాణములు చెప్పబడినవి. అందఱు చెప్పినవి మనువుచెప్పిన ధర్మములే అని స్మృతిశబ్దమునకు బదులుగా మనుధర్మ శబ్దప్రయోగము సూచించుచున్నది. కనుకనే కలియుగముకొఱకైన యీవచనమందు "పారాశరో ధర్మః" అని ప్రయోగము లేదు. సకల ఋషులును మనూక్తధర్మములనే చెప్పిరని పరాశరులవారు,

"న కశ్చి ద్వేదకర్తా చ వేదం స్మృత్వా చతుర్ముఖః।
తథైవధర్మాన్ స్మరతి మనుః కల్పాంతరేంతరే॥"

"వేదమునకు కర్త లేడు. వేదమును వినువాడు బ్రహ్మదేవుడు. అట్లె మనువు ప్రతికల్పాంతరమునను ధర్మములను స్మరించును." అనువచనమువలన విశదపఱచియున్నారు. కనుక మనుహృదయము నే యితరులు ప్రపంచించిరనియు, అవిరోధమున సకలస్మృతులను గ్రహింపవచ్చుననియు శ్రుతిస్మృతి పురాణములు ప్రమాణమనియు సిద్ధాంతము. ఇది వేదము వేంకటరాయశాస్త్రి విరచిత ధర్మప్రమాణ నిర్ణయము.

సమాప్తము.

Printed at the India Printing Works, 1 to 64 pages.
Printed at the K. V. Krishna Press, 65 to 122 pages.

తప్పొప్పుల పట్టిక.

పుట.	తప్పు.	ఒప్పు.
10	భేధములు	భేదములు
13	ధర్మ్రమని	ధర్మ్ర్యమని
16	జీవతీ	జీవతి
19	తాశ్రసూతా	తాప్రసూతా
20	వక్తము	వ్యక్తము
25	తాగినాం	త్యాగినాం
,,	నివర్తతో	నివర్త్యతో
26	మావస్మే	మానాస్మే
29	విప్రోవేద	విప్రోఽవేద
32	హీత్వా.	హిత్వా
34	12 గురు	12 ఋ
50	మయిల	మయిన
52	దాపతీ	ద్వాపతీ
53	ఒనికిద్దఱు	ఒకనికిద్దఱు
,,	ఉభయకాల మును	ఉభయకాల ములను
,,	ఏకకాలయే	ఏకకాలమే
54	ముగ్గురితోను	ముగ్గురతోను
58	స్వైరిణీశబ్దమే	స్వైరిణీశబ్దమే గాని
61	బాంధతాః	బాంధవాః
62	ప్వాలి	పాలి
63	సదృశ్యుని	సదృశుని
,,	అసదృశ్యుని	అసదృశుని
69	శ్చిత్రాభి	శ్చిత్రాదిభిః
70	వోడుః	వోఢుః
71	భాతృ	భ్రాతృ
73	మ్మానుపూర్వశః	మానుపూర్వ్యశః
76	స్త్రాస్రిసాం	స్త్రాసాం
77	సర్వాస్తు	సర్వాంస్తు
79	పుత్రాభాషా	పుత్రాభాసా
83	బ్రహ్మలోకం	బ్రహ్మలోకం
,,	ప్రయచ్ఛే	ప్రయచ్ఛే
87	విద్ధిమ	విద్ధి॥
,,	గంధర్వనా	గంధర్వనామ
,,	పతివతీ	పతివతి
,,	తద్ధితం	తద్వతీం
,,	వివాహాః	భాగ్యః
88	కనుధ	కనుక
,,	ఊకకు	ఊఢకు
,,	కన్యయాః	కన్యాయాః
98	దర్శనాత్	ధర్షణాత్
100	నమునకు	నములగు
101	కుండి	కుండ
,,	క్రితః	క్రీతః
104	త్వనాన్ను	త్వన్నాస్ను
110	నిన్న	నిన్న
,,	గాని	గానియథార్థముగాదు.
112	గడిపెదనే	గడపెదను
114	తపేశ్మని	తవపేశ్మని
116	స్వర్గమును	స్వర్గమును
,,	ఋతుస్నాతవై	ఋతుస్నాతవై
118	శౌతం	శ్రౌతం
119	చోభ్రక	చోభ్రక
122	మానవాః	మానవాః